అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

ఆదివారం 18-2-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 49 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

ఎనిమిది రోజులు.. 45 గంటలు..

రెండు తీర్మానాలు, మూడు బిల్లులకు ఆమోదం

- చర్చల్లో పాల్గొన్న 59 మంది సభ్యులు
- ముగిసిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు
- శాసనసభ నిరవధిక వాయిదా
- సెషన్ మొత్తానికీ గైర్హాజరైన ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అద్యంతం ఆసక్తికరంగా, అంతకుమించి హాట్‌హాట్‌గా కొనసాగిన రాష్ట్ర అసెంబ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. శనివారం సాగునీటి రంగంపై శ్వేతపత్రం విడుదల, దానిపై రోజు మొత్తం సుదీర్ఘంగా చర్చ కొనసాగిన అనంతరం రాత్రి 8.20 గంటల సమయంలో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. ఈనెల 8న ప్రారంభమైన సమావేశాలు... మొత్తం ఎనిమిది రోజులపాటు కొనసాగాయి. ఎనిమిదిన ఉభయ సభలనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర్ రాజన్ ప్రసంగించారు. ఆమె ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై 9న చర్చను చేపట్టారు. ఈనెల 10న రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రతిపాదించింది. మరుసటి రోజైన ఆదివారం అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. సోమవారం పున:ప్రారంభమైన సమావేశాలు శనివారం వరకూ కొనసాగాయి. గవర్నర్ ప్రసంగంపై చర్చ, ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదన, కేఆర్ఎమ్‌బీకి ప్రాజెక్టులను అప్పగించబోమంటూ తీర్మానం, కుల గణనపై తీర్మానం, సాగునీటి రంగంపై శ్వేతపత్రం తదితరాంశాలు ఈ సెషన్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఆయా సందర్భాల్లో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు కొనసాగాయి. బీఆర్ఎస్ సభ్యులు కడియం శ్రీహరి, తన్నీరు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వరరెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు అధికారపక్షంపై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ నుంచి కొత్తగా ఎన్నికైన పాడి కౌశిక్‌రెడ్డి సభలో వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. మరోవైపు సభ కొనసాగినన్ని రోజులు ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు తదితరులు ప్రధాన ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగారు. సీఎం రేవంత్ తనదైన శైలిలో బీఆర్ఎస్ సభ్యులపై సెటైర్లు వేశారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌నుద్దేశించి, ఆయన నల్లగొండ సభలో చేసిన వ్యాఖ్యలపైనా ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మొత్తం మీద 8 రోజులు కొనసాగిన (గవర్నర్ ప్రసంగం చేసిన రోజు మినహాయిస్తే) శాసనసభ సమావేశాల్లో 59 మంది ...13లో

ఎన్డీఎస్ఏకు బ్యారేజీలు

ఆ నివేదిక వచ్చాకే తదుపరి చర్యలు

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై ఇప్పుడే నిర్ణయం తీసుకోం
- కాళేశ్వరంపై అపోహలు ఉన్నా...సరిచేసేందుకు ప్రయత్నిస్తాం
- 'నీటిపారుదలరంగం-శ్వేతపత్రం'పై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టీకరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోబోదు. ఈ బ్యారేజ్‌లన్నింటినీ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)కి అప్పగిస్తాం. వారి నివేదిక వచ్చాకే, దీనిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. కాళేశ్వరంపై మాకు ఎన్ని అపోహలు ఉన్నా, లోటుపాట్లను సరిచేసేందుకు ప్రయత్నిస్తాం" అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో 'తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం' అంశంపై జరిగిన లఘు చర్చ ముగింపు సందర్భంగా ఆయన ప్రభుత్వ విధానాన్ని వెల్లడించారు. 'గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల వ్యయం భారీగా పెంచేశారు. డిజైన్లు మార్చేశారు. దానివల్ల చాలా నష్టం జరిగింది. కాళేశ్వరంపై గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయం తీసుకుంది. కాగ్ రిపోర్టుల్ని ఆషామాషీగా తీసుకోవద్దు. కాళేశ్వరంపై ఆ సంస్థ పూర్తిస్థాయి విశ్లేషణ చేసింది. ఆ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటాం. రాష్ట్ర విద్యుత్ వినియోగం కంటే ప్రాజెక్ట్ విద్యుత్ వినియోగమే ఎక్కువని కాగ్ తేల్చిచెప్పింది" అని అన్నారు. "గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం అడ్డగోలుగా రుణాలు తీసుకుంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువ వడ్డీలకు స్వల్పకాలిక రుణాలను తీసుకొచ్చారు. వీటిని దీర్ఘకాలిక రుణాలుగా మార్చాలని ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరాం" అని చెప్పారు. 'కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎమ్‌బీ)కి అప్పగించేది లేదు' అని స్పష్టం చేశారు. "పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వాలని కేంద్రమంత్రి షెకావత్‌ను కోరాం. గడచిన పదేండ్లలో ఏ ప్రాజెక్టుకూ కేంద్రం జాతీయహెూదా ...5లో


వందేండ్ల ప్రాజెక్టు మూడేండ్లలోనే కుంగింది

- డిజైన్, నాణ్యతా లోపం, అవినీతి వల్లే దెబ్బతిన్న మేడిగడ్డ
- ఇంతటి అవినీతి ఎక్కడా జరగలేదు
- అసెంబ్లీలో నీటిపారుదల రంగంపై శ్వేతపత్రం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం వందేండ్ల ప్రాజెక్టు కాగా మూడేండ్లలోనే కుంగిపోయిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. డిజైన్, నాణ్యత లోపం, ...5లో



శ్వేతపత్రం.. సత్యదూరం

- తప్పులు చేయలే.. భయపడం
- చేసినట్టు నిరూపిస్తే చర్యలకు సిద్ధం
- ప్రభుత్వం మీది.. ఏ విచారణ అయినా చేసుకోండి
- మేడిగడ్డలో పునరుద్ధరణ పనులు చేయండి : బీఆర్ఎస్ సభ్యులు టి. హరీశ్‌రావు

వివరాలు 5లో

హరీశ్.. క్షమాపణ చెప్పు

- మొండి, తొండి వాదనలొద్దు
- సిట్టింగ్ జడ్జి విచారణకు సహకరించాలి
- రిటైర్డ్ ఇంజినీర్ల బృందం సూచన పట్టించుకోలేదు
- కాళేశ్వరం వరప్రదాయం కాదు కళంకం
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 5లో



రిజిస్ట్రేషన్ శాఖలో భారీ అవినీతి

విలువ తక్కువ చేసి ఎడా పెడా రిజిస్ట్రేషన్లు

- 1,456 దస్తావేజుల్లో 375 వాటిల్లో చేతివాటం
- రూ.3.44 కోట్ల మేర తక్కువ లెక్క కట్టిన అధికారులు
- రాష్ట్ర వ్యాప్తంగా ఏటా సగటున 10 లక్షల దస్తావేజులు
- రూ.4 నుంచి 5 వేల కోట్ల నష్టం జరిగినట్టు నిపుణుల అంచనా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. రెండు రూపాయల కోర్టు ఫీజు స్టాంపు నుంచి మొదలుకుని వందల కోట్ల విలువజేసే ఆస్తుల రిజిస్ట్రేషన్ల వరకు అడుగడుగునా అధికారులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. సొంత జేబులు నింపుకుంటూ సర్కార్ ఖజానాకు గండి కొడుతున్నారు. గతేడాది 1,456 దస్తావేజుల్లో 375 వాటిల్లో విలువ తగ్గించి రిజిస్ట్రేషన్లు చేసినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక బట్టబయలు చేసింది. ఫలితంగా రాష్ట్రానికి దాదాపు రూ.4 నుంచి రూ.5 వేల కోట్ల మేర నష్టం జరిగినట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో 142 సబ్ రిజిస్ట్రార్, 33 జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటి ద్వారా ఏటా దాదాపు 10 లక్షల దస్తావేజులు రిజిస్టర్ అవుతున్నాయి. రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయం వచ్చే శాఖ ఇది. అయితే కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు చేస్తున్న అవినీతి వల్ల సర్కార్ ఖజానాకు ఏటా వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఇదే విషయాన్నికంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక బయట పెట్టింది.

గతేడాది జరిగిన రిజిస్ట్రేషన్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1,456 దస్తావేజులను పరిశీలించగా 375 దస్తావేజుల్లో రూ.3.44 కోట్ల మేర తక్కువ లెక్కలు కట్టినట్టు తేల్చింది. కాగ్ పరిశీలించి తేల్చిన లెక్కల ప్రకారం చూస్తే మొత్తం దస్తావేజుల్లో సగటున దాదాపు 2.30 లక్షల దరఖాస్తుల్లో అవినీతి జరిగిందని తేలింది. రిజిస్ట్రేషన్ అయిన ఆస్తుల సగటు విలువ ప్రకారం చూస్తె దాదాపు రూ. 4 నుంచి రూ. 5 వేల కోట్ల వరకు ఖజానాకు పెద్ద ఎత్తున నష్టం జరిగినట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. అధికారుల అవినీతి వల్లనే భారీ మొత్తంలో ఆదాయాన్ని కోల్పోయిందని తేలింది.

స్టాంప్ డ్యూటీ

తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ విధించడంలో రాష్ట్ర ...13లో

తమిళనాడులో ఘోరం

బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- 10 మంది మృతి
- పలువురికి గాయాలు
- ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు



చెన్నై : తమిళనాడులో ఘోరం జరిగింది. విరుధునగర్ జిల్లాలోని ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ తీవ్రతతో పేలుడు చోటు చేసుకున్నది.. ఈ ఘటనలో దాదాపు పది మంది చనిపోయారు. అనేక మందికి గాయాలయ్యాయి. గాయాలపాలైనవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఫ్యాక్టరీలోని కెమికల్ మిక్సింగ్ రూమ్‌లో ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని పోలీసులు తెలిపారు.

ఫ్యాక్టరీలో పేలుడు తీవ్రత అధికంగా ఉన్నదనీ, దీని ధాటికి ఫ్యాక్టరీతో పాటు దగ్గరలోని నాలుగు బిల్డింగ్‌లు కూలిపోయాయని స్థానికులు చెప్పారు. విజయ్ అనే వ్యక్తికి చెందిన ఈ ఫ్యాక్టరీ నగరంలోని వెంబకొట్టయ్ ప్రాంతంలో ఉన్నది. భారీ పేలుడుతో మంటలు ఎగిసి పడ్డాయని స్థానికులు తెలిపారు. ఈ ఘటన తర్వాత ...13లో

ఎస్ఎల్‌వీ-ఎఫ్ 14 ప్రయోగం విజయవంతం

- సమాచార ఉపగ్రహ ప్రయోగాలలో అరుదైన ప్రయోగం...



వివరాలు 13లో

ఇకపై పాఠశాలల్లో వాటర్ బ్రేక్..

- కేరళ ప్రభుత్వం నిర్ణయం



వివరాలు 13లో

కేంద్ర మంత్రికి నిరసన సెగ

- పదేండ్లుగా మీకే ఓటేశాం.. మాకేం చేశారు?
- నిలదీసిన కర్నాటక మత్స్యకారులు



వివరాలు 13లో

రాహుల్ యాత్రకు బ్రేక్


- వారణాసి నుంచి వాయనాడ్ పయనం



వివరాలు 13లో

సాహితీవేత్త గుల్జార్‌కు జ్ఞానపీఠ్ అవార్డు

జగద్గురు రామభద్రాచార్యకు కూడా..



న్యూఢిల్లీ : ప్రఖ్యాత ఉర్దూ కవి గుల్జార్ సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతల ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. అద్భుతమైన సాహిత్యంతో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన గేయ రచయిత గుల్జార్‌ను ఉర్దూ భాషకు చేసిన సాటిలేని కృషికి గాను ఈ పురస్కారాన్ని ప్రకటించారు.

ప్రత్యేక సాహిత్యంతో సినిమాల్లో గుర్తింపు

గుల్జార్ ప్రముఖ భారతీయ కవి, గీత రచయిత, చలనచిత్ర దర్శకుడు. ఆధునిక కాలంలోని అద్భుతమైన ఉర్దూ కవుల్లో ఒకరుగా కూడా పేరు పొందారు. ఇంతకుముందు గుల్జార్ ఉర్దూ భాషలో ...13లో

గోద్రెజ్ భూ దాహం

పంట భూములపై 'కార్పొరేట్' ప్రతాపం

- అనుమతికి మించి భూముల కాజేతకు యత్నం
- ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు
- గత్యంతరం లేక కోర్టులో బాధితుల పిటిషన్

'ఇస్సుంట రమ్మంటే...ఇల్లంత నాదనే' రీతిలో గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ వ్యవహారం ఉంది. ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం కేటాయించిన దానికన్నా అదనపు భూములను కాజేసే యత్నాలకు దిగుతోంది. రకరకాల సాకులు చూపుతూ ప్రశ్నించిన రైతులను బెదిరిస్తోంది.



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / కొణిజర్ల

ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన పేరుతో గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ సారవంతమైన భూములపై కన్నేసింది. ప్రభుత్వ అనుమతికి మించి భూములను కాజేయాలనే యత్నాలకు పాల్పడుతోంది. రెండు పంటలు పండే భూములు లాక్కొని రైతుల పొట్టకొట్టాలని చూస్తోంది. భూముల విలువ ఎకరం రూ.50 లక్షలకు పైగా ఉంటే నాడు అసైన్డ్ భూములకు రూ.20 లక్షల వరకు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు. తొలుత రూ.12 లక్షల వరకే పరిహారమనడంతో రైతులు ఆందోళనలు చేశారు. పట్టా భూములను సైతం అదే రీతిలో లాక్కోవాలనే 'కార్పొరేట్' కుటిల యత్నాలకు కంపెనీ నాటి నుంచే దిగుతోంది. అధికారికంగా కేటాయించిన దానికన్నా అదనంగా భూమిని కాజేసేందుకు పూనుకుంటోంది.

ఇంకా.. ఇంకా కావాలి...

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ సర్వే నంబర్ 111లో 113.15 ఎకరాల భూమిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ కంపెనీ కోసం కేటాయించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు గతేడాది సెప్టెంబర్ 29న మాజీ మంత్రి కేటీఆర్ ఆగమేఘాల మీద ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కోసం భూమి పూజ చేశారు. అక్కడే గోద్రెజ్ కంపెనీ సమాధాన్ కేంద్రం (కార్యాలయం) వద్ద శిలాఫలకాన్నీ ఆవిష్కరించారు. ప్రస్తుతం ఆ శిలాఫలకం అక్కడ ...13లో

బిజినెస్

పిల్లల కోసం ఎల్ఐసి కొత్త ప్లాన్

- అమృత్‌బాల్ ఆవిష్కరణ
- ఐదేళ్లు కడితే చాలు
- సింగిల్ ప్రీమియంతోనూ అవకాశం

న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) పిల్లల కోసం కొత్త ప్లాన్‌ను విడుదల చేసింది. అమృత్‌బాల్ పేరిట ఆవిష్కరించిన ఈ ప్లాన్‌లో ఐదేళ్లు ప్రీమియం చెల్లిస్తే చాలు. లేదా సింగిల్ ప్రీమియంతోనూ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. పిల్లల చదువుల కోసం దీర్ఘ కాలంలో మదుపు చేయాలనుకునే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఎల్ఐసి తెలిపింది. ఇదో నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అని పేర్కొంది. ఫిబ్రవరి 17 నుంచి దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. అమృత్‌బాల్ పథకాన్ని ఎల్ఐసి ఛైర్‌పర్సన్ సిద్దార్థ మొహంతి, ఆర్థిక సేవల మంత్రిత్వ శాఖ సెక్రటరీ వివేక్ జోషి ఆవిష్కరించారు.

పిల్లల ఉన్నత చదువులను దృష్టిలో పెట్టుకునే తల్లిదండ్రుల కోసం ఈ ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు ఎల్ఐసి పేర్కొంది. ఐదేళ్ల పాటు ప్రీమియం చెల్లిస్తే చాలని, లేదా ఒకేసారి చెల్లించే ఆప్షన్ కూడా ఉందని వెల్లడించింది. ఏడాదికి వెయ్యికి రూ.80 ఆకర్షణీయమైన గ్యారెంటీడ్ అడిషన్ అందించనుంది. ప్రీమియం కాల వ్యవధిలో బీమా హామీ ఇచ్చింది. పిల్లల ఉన్నత చదువుల కోసం ఎక్కువ మొత్తం అవసరమయ్యే 18-25 ఏళ్ల వయసు మధ్య పాలసీ మెచ్యూర్ అవుతుంది. దీంతో చిన్నారుల ఉన్నత చదువులకు అవసరమయ్యే నిధిని సమకూర్చుకోవడానికి వీలు పడుతుంది. ఈ పాలసీని 30 రోజుల నుంచి గరిష్ఠ వయో పరిమితి 13 ఏళ్లు కలిగిన పిల్లల పేరుతో తీసుకోవడానికి వీలుంది. మెచ్యూరిటీ కనిష్ఠ వయసు 18 ఏళ్లుగా నిర్ణయించగా.. గరిష్ఠ వయస్సు 25 ఏళ్లుగా ప్రకటించింది. పాలసీ టర్మ్ కనీసం 10 ఏళ్లు ఉండగా.. గరిష్ఠంగా 25 ఏళ్లు ఎంచుకోవడానికి వీలుంది. ఈ పాలసీ కింద రుణ సదుపాయం కూడా కల్పిస్తుంది. నెలవారీ, మూడు నెలలకోసారి, ఆరు మాసాలు, ఏడాదికోసారి చొప్పున ప్రీమియం చెల్లింపు ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు.

తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి : వరుసగా రెండు వారాలు పెరిగిన విదేశీ మారకం నిల్వలు.. ఒక్క సారిగా పడిపోయాయి. ఫిబ్రవరి 9తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 5.24 బిలియన్ డాలర్లు తరిగిపోయి 617.23 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. అంతక్రితం వారంలో రిజర్వులు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురి కావడంతో ఫారెక్స్ రిజర్వులు తగ్గడానికి కారణమని ఆర్‌బిఐ తెలిపింది.

ఎస్‌బిఐ నాలుగు కొత్త శాఖల ప్రారంభం

- కృషి హోమ్ అనాథాశ్రమానికి సాయం




ప్రజాశక్తి - హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్ బిజినెస్ అండ్ అపరేషన్స్) వినయ్ ఎం టోన్సె హైదరాబాద్ సర్కిల్‌ను సందర్శించారు. నాలుగు కొత్త శాఖలు, ఒక్క ఆర్‌ఎసిపిసిను వర్చ్యువల్‌గా ఆయన ప్రారంభించారు. అదే విధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కోటిలోని స్థానిక హెడ్ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మెడ్చల్ జిల్లాలోని గౌడవెల్లి గ్రామంలోని కృషి హోమ్ అనాథాశ్రమానికి టాటా వింగర్ స్కూల్ బస్, ఓపెన్ జిమ్ పరికరాలను అందజేశారు. ఈ అనాథాశ్రమాన్ని అసోసియేషన్ సాయికొరియన్ (అల్యూమిని ఆఫ్ సైనిక్ స్కూల్ కొరుకొండ) నిర్వహిస్తోంది. ఆ సంస్థ ప్రెసిడెంట్ భాస్కర్ రావుకు వాహన తాళం చెవులను అందజేశారు. అనంతరం ఎండి టోన్సే జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. బలహీన వర్గాలకు సాయం చేయడంలో ఎస్‌బిఐ చాలా బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు.

హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. పేద, అనాథ విద్యార్థులకు అసోసియేషన్ సాయికొరియన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. విద్యా, ఆటలు ఇతర అభివృద్ధికి మద్దతు చేయడం గొప్ప విషయమన్నారు. మొత్తం సిఎస్ఆర్ నిధుల్లో తాము 30 శాతం వైద్యానికి కేటాయిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐకి భాస్కర రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఉన్నతాధికారులు సహదేవన్ రాధా క్రిష్ణన్, మంజూ శర్మ, దేబాశిష్ మిత్రా, స్వామినాథన్, విద్యా రాజా, మనోజ్ కక్కర్ సహా ఇతర డిప్యూటీ మేనేజర్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

విట్-ఏపిలో 'కంపరేటివ్ లా'పై అంతర్జాతీయ సదస్సు



విజయవాడ : విట్-ఏపి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా (విఎస్ఎల్), విట్ ఏపి యూనివర్సిటీ, బిర్మింఘమ్ స్కూల్ ఆఫ్ లా సంయుక్తంగా 'కంపరేటివ్ లా'పై అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేశాయి. దీనికి బెంగళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజీ ఆఫ్ లా స్పాన్సర్‌గా వ్యవహరించింది. 'ఏ స్టోరీ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ కన్వర్జెన్సెస్, డైవర్జెన్సెస్, లిమినల్ స్పేసెస్' టైటిల్‌తో దీన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 15న ప్రారంభమైన ఈ సదస్సు.. 17తో ముగిసింది. అంతర్జాతీయ వాణిజ్య వివాదాల్లో అవకాశాలు, సవాళ్ల నేపథ్యంలో టెక్నాలజీ, ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విట్- ఏపి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్‌వి కోటా రెడ్డి, రిజిస్ట్రర్ జగదీష్ చంద్ర ముడిగంటి, డీన్ బెనర్జీ చక్కా, రామయ్య కాలేజీ ఆఫ్ లా ప్రిన్సిపల్ ఉమా మహేష్ సత్యనారాయణ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రవీంద్ర భట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 120 పరిశోధన పత్రాలను స్వీకరించగా.. 80 పత్రాలను ప్రవేశపెట్టారు.

గెలాక్సీ ఎ34 5జిపై రూ.3000 తగ్గింపు



గూర్‌గావ్ : సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎ34 5జి స్మార్ట్‌ఫోన్‌పై భారీ క్యాష్ బ్యాక్‌ను అందిస్తున్నట్లు ప్రకటించింది. రూ.3,000 తక్షణ క్యాష్‌బ్యాక్‌ను ఇవ్వడంతో పాటుగా దీని ధరను రూ.24,499గా నిర్ణయించినట్లు తెలిపింది. ఈ ఫోన్ సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్ మరియు నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్‌షిప్ ఫీచర్‌లతో ప్రీమియం అనుభవాన్ని అందిస్తుందని పేర్కొంది. 8జిబి, 128 జిబి వేరియంట్ అసలు ధర రూ.27,499గా పేర్కొంది. 48ఎంపి ఒఐఎస్ ప్రైమరీ లెన్స్, 8ఎంపి అల్ట్రా-వైడ్ లెన్స్, 5ఎంపి మాక్రో లెన్స్‌తో దీన్ని ఆవిష్కరించింది.

నగరంలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ప్రారంభం




హైదరాబాద్ : హెయిర్ రిస్టోరేషన్ రంగంలోని యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ హైదరాబాద్‌లో తన క్లినిక్‌ను తెరిచింది. నోవోటెల్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్‌ను శనివారం మహమ్మద్ షమీ, బోనీ కపూర్, మహ్మద్ అజారుద్దీన్, ఎస్ శ్రీశాంత్, అలెగ్జాండ్రా టేలర్, జుబిన్ నౌటియాల్‌లతో పాటు పింకీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. "యుజెనిక్స్ యొక్క ప్రపంచ స్థాయి హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలను హైదరాబాద్‌లోని శక్తివంతమైన నగరానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము" అని నిర్వాహకులు డాక్టర్ ప్రదీప్ సేథీ అన్నారు.

'వైద్యారోగ్యం'లో మోడీ విఫలం

లక్ష్యాన్ని చేరని హామీలు

- పీఎంజేఏవైలో ప్రభుత్వ ఆస్పత్రుల పని తీరు దారుణం
- ప్రజలపై పడుతున్న ఆరోగ్య ఖర్చులు
- కొత్త వైద్య కళాశాలల్లో సిబ్బంది కొరత
- చిన్నారుల్లో పోషకాహార లోపం
- కేంద్రం తీరుపై సామాజిక కార్యకర్తలు, ఆరోగ్య నిపుణుల ఆందోళన



న్యూఢిల్లీ : మోడీ దశాబ్దకాలం పాలనలో భారత్ వైద్యారోగ్య రంగంలో బీజేపీ విఫలమైంది. 2014, 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ వైద్యారోగ్య రంగానికి సంబంధించి పలు వాగ్దానాలను చేసింది. అయితే, ఇందులో కొన్ని హామీలైతే ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. మరికొన్ని అమలుకు నోచుకున్నా.. అది కూడా సగం వరకు కావటమే గమనార్హం. దీంతో ఈ రంగంలో మోడీ సర్కారు విఫలమైందనీ, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ భారత్ కోసం ఒక కొత్త ఆరోగ్య విధానాన్ని రూపొందిస్తామనీ, దేశంలో సార్వత్రిక ఆరోగ్య కవరేజీని నిర్ధారించటానికి జాతీయ ఆరోగ్య హామీ మిషన్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. 2017లో ఇది నేషనల్ హెల్త్ పాలసీని రూపొందించింది. ఇది ప్రభుత్వ ఆస్పత్రులపై దృష్టి సారించిన పబ్లిక్ హెల్త్‌కేర్ మోడల్ నుంచి బీమా ఆధారిత మోడల్‌కు మారటాన్ని సూచిస్తుంది.

పీఎంజేఏవై అమలు పేలవం

2018 నుంచి ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన(పీఎంజేఏవై) కింద ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ. 5 లక్షల వరకు ఆరోగ్య బీమాను అందిస్తున్నది. ఈ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన ప్రయివేటు ఆస్పత్రులు ప్రభుత్వ ఆస్పత్రుల కంటే తక్కువ రోగులను చేర్చుకుంటున్నాయని ఒక విశ్లేషణలో తేలింది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో బీమా పథకం అందించటంలో కూడా కేంద్రం విఫలమైంది. కేవలం 11.9 శాతం మంది అర్హులైన రోగులు ఆస్పత్రిలో చేరినప్పుడు ఉచిత చికిత్స పొందారు. జాతీయ ఆరోగ్య విధానంలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కంటే విస్తృతమైన సేవలను అందించటానికి ఆరోగ్య, సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు 1.5 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఆరోగ్య ఖర్చు.. జనం జేబులకు చిల్లు

2017 జాతీయ ఆరోగ్య విధానం.. ప్రజారోగ్యంపై మొత్తం ప్రభుత్వ వ్యయం జీడీపీలో కనీసం 2.5 శాతం ఉండాలని సిఫారసు చేసింది. 2014-15లో జీడీపీలో 1.13 శాతం నుంచి ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం 2022-23లో 2.1 శాతానికి పెరిగింది. అయితే, ఈ కాలంలో కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్య మంత్రిత్వ శాఖకు కేటాయించిన వాటా 1.9 శాతం వద్ద అలాగే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం.. ఘనా, భూటాన్, ఇండోనేషియా, మాల్దీవులు, శ్రీలంక వంటి దేశాల కంటే ప్రస్తుత ఆరోగ్య వ్యయంలో భారతదేశ ప్రజలు తమ జేబులో నుంచి ఎక్కువ ఖర్చు చేస్తుండటం గమనార్హం. ఆరోగ్యం కోసం రోగులు భరించే ఖర్చు 2019-21లో రూ. 2,916గా ఉన్నది.

ఎయిమ్స్‌లో పరిమిత సేవలు

2014లో, ప్రతి రాష్ట్రంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఫర్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)ను ఏర్పాటు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. గత దశాబ్ద కాలంలో మోడీ ప్రభుత్వం 15 కొత్త ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. అయితే చాలా మంది ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాల్లో పరిమిత సేవలతో పనిచేస్తుండటం గమనార్హం.

వైద్య కళాశాలల్లో సిబ్బంది కొరత

2014లో, భారతదేశంలో 806 జిల్లాలకు 387 వైద్య కళాశాలలు ఉన్నాయి. బీజేపీ ప్రభుత్వం వైద్య కళాశాలల సంఖ్యను 706కు పెంచింది. కానీ చాలా కొత్త కళాశాలల్లో వైద్యులు, ఇతర సిబ్బంది లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 2022-23లో, నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్‌ఎంసీ) సర్వే చేసిన మొత్తం 246 మెడికల్ కాలేజీలలో 50 శాతం మంది ఉపాధ్యాయుల హాజరు లేకపోవటం గమనార్హం.

పోషకాహార లోపంలో చిన్నారులు

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) ప్రకారం.. కొన్ని పోషకాహార లోప సూచికల విషయంలో గత దశాబ్దంలో భారతీయ పిల్లల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. 2015-16 సర్వేలో, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో, 7.5 శాతం మంది వారి ఎత్తుకు తక్కువ బరువు కలిగి ఉన్నారు. ఇది 2019-21 నాటికి 7.7 శాతానికి పెరిగింది. అదే వయస్సులో, ఊబకాయం సంభవం అదే కాలంలో 2.1 శాతం నుంచి 3.4 శాతానికి పెరిగటం గమనార్హం. వయస్సులో తక్కువ ఎత్తు కలిగి ఉన్న పిల్లల సంఖ్య 2019-21లో 35.5 శాతంగా ఉన్నది.

డయేరియా హామీ పెండింగ్.. 'టీబీ' లక్ష్యం అందుకోలే

డయేరియాను అంతం చేస్తామన్న బీజేపీ వాగ్దానం పెండింగ్‌లో ఉన్నది. 2019-20లో సర్వే చేయబడిన పిల్లలలో దాదాపు 8 శాతం మంది ఆ సంవత్సరం వ్యాధితో బాధపడుతున్నారు. బీజేపీ 2014 మేనిఫెస్టోలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జాతీయ దోమల నియంత్రణ మిషన్ ఇంకా ప్రారంభం కాకపోవటం గమనార్హం. 2019 మ్యానిఫెస్టోలో క్షయవ్యాధిని నిర్మూలిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. దీని కోసం, భారత్ టీబీ వ్యాప్తిని ప్రతి పది లక్షల జనాభాకు ఒక కేసుకు తగ్గించాలి. భారత్‌లో ప్రస్తుతం లక్ష జనాభాకు 188 కేసులు ఉండటం గమనార్హం. 2020లో టీబీ వల్ల 4.93 లక్షల మంది భారతీయులు మరణించారని అంచనాలు ఉన్నాయి. అయితే, మోడీ సర్కారు వైద్య ఆరోగ్య విషయంలో తన మ్యానిఫెస్టో అమలును పూర్తిగా చేయకుండా విఫలమైందని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు

20న ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 20న ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 18 డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఎనిమిదో తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ పోస్టులకు ఎంపికైన జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్‌ఎల్)ను విడుదల చేసింది.

ఈనెల 20న ఉదయం 1030 గంటల నుంచి హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని వివరించారు. ప్రొవిజనల్ జాబితాను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా భారీగా అప్పులు

- పలు ప్రాజెక్టులకు కేటాయింపు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేసీఆర్ నేతృత్వంలోని పాత బీఆర్‌ఎస్ సర్కారు ప్రాజెక్టులను నిర్మించేందుకు భారీగా అప్పులు చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాట్లు చేసి కౌంటర్ గ్యారంటీలు ఇవ్వడం ద్వారా నిధులు సమకూర్చింది. సాధారణంగా ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బడ్జెట్ నుంచి నిధులు కేటాయిస్తారు. కాగా గత 20 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రం తోపాటు తెలంగాణ లోనూ నూతన పద్ధతుల్లో నిధులు సేకరిస్తున్నారు. వాణిజ్య బ్యాంకుల నుంచి నేరుగా అప్పులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నారు.

ఈ తరహాలోనే కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్(కెఐపీసీఎల్)ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్సెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(టీడబ్ల్యూఎస్ఆర్ఐడీసీఎల్) ద్వారా వరద కాలువ, దేవాదుల ఎత్తిపోతల, సమ్మక్కసాగర్, సీతారామ ఎత్తిపోతల, సీతమ్మసాగర్ తదితర ఐదు ప్రాజెక్టులకు రుణాలను ప్రభుత్వం తీసుకున్నది. కెఐపీసీఎల్ ద్వారా రూ.68,806 కోట్లు, టీడబ్ల్యూఎస్ఆర్ఐడీసీఎల్ నుంచి రూ.15,284 కోట్లు రుణాలు సమకూర్చారు. మొత్తంగా రూ.84,090 కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల కోసం అప్పులు తెచ్చారు. ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వం చేసిన అప్పులు తడిసిమోపడయ్యాయి.

ఈ అప్పులు వడ్డీలు కలిపి రాబోయే పదేండ్లల్లో సర్కారు రూ.1,35,654 కోట్లు చెల్లించాల్సి వస్తుంది. వీటిలో రూ.79,343 కోట్లు అసలు, రూ.56,310 కోట్లు వడ్డీల కింద కట్టాల్సి ఉంటుంది. ఇకపోతే రాబోయే ఐదేండ్లల్లో నీటిపారుదల శాఖ వార్షిక రుణభారం రూ.16000 కోట్లుగా ఉండనుంది. ఇది శాఖ వార్షిక బడ్జెట్ కేటాయింపుల కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అలాగే ఈ మొత్తం స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో ఒక శాతంగా ఉండనుందని అధికారిక సమాచారం.

డిసెంబరు 7 2023 వరకు చేసిన ఖర్చు(రూ.కోట్లల్లో)

పేరు	ఖర్చు	రుణం	రాష్ట్ర బడ్జెట్	మొత్తం
కాళేశ్వరం	1,27,872	61,665	32,207	93,872
పాలమూరు-రంగారెడ్డి	55,086	7,141	20,413	27,554
వరద కాలువ	11,820	3,669	6,179	9,848
దేవాదుల ఎత్తిపోతల	17,500	3,591	10,221	13,812
సమ్మక్కసాగర్	2121	1621	369	1990
సీతారామ ఎత్తిపోతల	13,058	5,387	2,669	8,056
సీతమ్మసాగర్	3,482	1,016	132	1148
మొత్తం	2,30,939	84,090	72,190	1,56,280


ఇదిలావుండగా సాగునీటి ప్రాజెక్టుల కోసం కార్పొరేషన్ ద్వారానే కాకుండా ఇరిగేషన్ బాండ్ల ద్వారా కూడా అప్పులు చేయడం గమనార్హం.

వర్చువల్‌గా కోర్టుకు హాజరైన కేజ్రీవాల్

తదుపరి విచారణ మార్చి 16కు వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తాను జారీ చేసిన సమన్లను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదంటూ ఈడీ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో కేజ్రీవాల్ వర్చువల్‌గా న్యాయస్థానంలో హాజరయ్యారు. సభలో విశ్వాస పరీక్ష జరుగుతోందని, వచ్చే నెలలో శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని, ఇవన్నీ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా కోర్టుకు హాజరవుతానని కేజ్రీవాల్ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రాకు విన్నవించారు.

'నేను వ్యక్తిగతంగా కోర్టుకు రావాలని అనుకున్నాను. అయితే ఆకస్మికంగా విశ్వాస పరీక్షను ఎదుర్కోవాల్సి వచ్చింది. మా బడ్జెట్ సమావేశాలు మార్చి మొదటి వారం వరకూ కొనసాగుతాయి. ఆ తర్వాత మీరు కేసును లిస్ట్ చేయవచ్చు. నేను వ్యక్తిగతంగా హాజరవుతాను' అని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.



ఈడీ ఫిర్యాదు మేరకు శనివారం కోర్టుకు హాజరు కావాలని అంతకుముందు కేజ్రీవాల్‌ను అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశించారు. ఐపీసీ సెక్షన్ 174 కింద కేజ్రీవాల్‌పై నేరారోపణ చేశారని, సీఆర్‌పీసీలోని సెక్షన్ 204 ప్రకారం ఆయనపై విచారణ జరపడానికి తగిన కారణాలు ఉన్నాయని న్యాయమూర్తి తన ఆదేశాలలో పేర్కొన్నారు. కాగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ జరిపేందుకు వీలుగా సాక్ష్యం చెప్పేందుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ కేజ్రీవాల్‌కు గత సంవత్సరం అక్టోబర్ 30, నవంబర్ 2, డిసెంబర్ 18, డిసెంబర్ 22 తేదీల్లో ఈడీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే వీటిపై కేజ్రీవాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇవి చట్టప్రకారం చెల్లుబాటు కావని తెలిపారు.

త్వరలో ప్రమోషన్లు, బదిలీలు

గురుకుల కార్యదర్శితో జేఏసీ చర్చలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నూతన పోస్టింగ్‌లు ఇవ్వటానికి ముందే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని టీఎస్‌డబ్ల్యూ, టీటీడబ్ల్యూ సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి తెలిపారు. గురుకుల జేఏసీ నేతలు మామిడి నారాయణ, మధుసూదన్, నర్సింహులుగౌడ్, గణేష్ , బిక్షం యాదవ్ శనివారం జరిగిన చర్చల్లో ఆమె ఈ మేరకు హామీనిచ్చారు. గురుకులాల్లో ఇప్పటికే పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు, బదిలీలు ఇవ్వకుండా నూతనంగా అపాయింట్‌మెంట్ పొందిన వారికి పోస్టింగ్ ఇవ్వటం వల్ల సీనియర్లు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఈ అభిప్రాయంతో సంస్థ కార్యదర్శి ఏకీభవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అన్ని అడ్డంకులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

బీసీల ఆకాంక్షలను గౌరవించిన కాంగ్రెస్

- కులగణనపై రాష్ట్రవ్యాప్తంగా విస్తత ప్రచారం : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సమగ్ర కుల గణన చేయడానికి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను నెరవేర్చి బీసీల మనోభావాలను గౌరవించిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అలాగే చారిత్రకమైన నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అయన ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన నిర్వహించాలని రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నియోజకవర్గ మండల కేంద్రాల్లో శనివారం "బిసి కులగనణ సాధన విజయో త్సవల" ను పెద్ద ఎత్తున నిర్వహించారు. అందులో భాగంగానే హైదరాబాదులోని అలీ కేఫ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ఇతర బీసీ సంఘాల నేతలు కలిసి జ్యోతిబాపూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారుజ అనంతరం విగ్రహం వద్ద వివిధ వత్తులు చేసుకునే బీసీ కులాల వారికి మిఠాయిల పంపిణీ చేశారు.

నిధులు నీళ్ల పాలు

- రాష్ట్ర ఖజానాను దోపిడీ చేశారు
- ఆధారాలు స్పష్టంగా కనిపిస్తున్నాయ్

మేడిగడ్డనే కాదు అన్నారంలోనూ లీకు

- చేసిన తప్పులను ఒప్పుకోవాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట నిధులను నీళ్లపాలు చేసిందనీ, నీళ్ల పేరుమీద ధనదాహం తీర్చుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. మేడిగడ్డనే కాదు ఇప్పుడు అన్నారం కూడా లీకవుతున్నదని చెప్పారు. కండ్లముందు వాస్తవాలు స్పష్టంగా కనబడుతున్నాయనీ, చేసిన తప్పులను ఒప్పుకోవాలని హరీశ్‌రావుకు సూచించారు. అలా చేయకుండా హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. శనివారం శాసనసభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగునీటిరంగంపై శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం జరిగిన చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. కాళేశ్వరం వ్యయాన్ని ఎందుకు పెంచారని నిలదీశారు. 28 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. ఇప్పుడు కాళేశ్వరం కట్టి 100 మీటర్ల నుంచి 500 మీటర్ల ఎత్తునకు ఎత్తిపోస్తున్నారని చెప్పారు. ఆ ప్రాజెక్టులో ఖర్చు పెంచారనీ, కమీషన్లు రాబట్టుకున్నారని ఆరోపించారు. ఏపీలోని పోలవరం ప్రాజెక్టు కోసం రెండు లక్షల ఎకరాల భూమిని అప్పగించిన గత రాష్ట్ర పభుత్వం..ప్రాణహిత చేవెళ్ల కోసం కేంద్రాన్ని 3 వేల ఎకరాలను అడగలేకపోయిందా? అని ప్రశ్నించారు. మూడువేల ఎకరాల భూమిని రాబట్టుకోలేక 152 మీటర్ల ఎత్తు నుంచి 100 మీటర్లకు తరలించారని చెప్పారు. మోటార్లు ఎక్కడ నుంచి తెచ్చారని ప్రశ్నించారు. ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తప్పుబట్టడం సరిగాదన్నారు. నిట్టనిలువునా పిల్లర్లు చీలిపోయింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిస్థితి కూడా మేడిగడ్డ లాగే ఉంటుందనీ, నీళ్లు ఎత్తిపోయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించిన విషయాన్ని ప్రస్తావించారు. దీన్ని దేశమంతా చూస్తున్నదనీ, ఇంకా సమర్థించుకోవాలని చూడటం అవివేకమే అవుతుందని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణిహిత చేవెళ్ల సుజల స్రవంతి ద్వారా రూ.38 వేల కోట్లతో 16.5 లక్షల ఎకరాలకు నీళ్లను అందించే అవకాశముండేదన్నారు. దాని ద్వారా తెలంగాణలో ఏడు జిల్లాలకు సాగు, తాగు నీరు, హైదరాబాద్‌లోని పరిశ్రమల అవసరాల కోసం నీళ్ల అందించే వెసులుబాటు ఉండేదని చెప్పారు. పైగా, మిషన్‌భగీరథ పథకం అవసరమే ఉండకపోయేదన్నారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై రూ.10 వేల కోట్లు ఖర్చుచేసిందనీ, ఆ తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లతో ఎందుకు పని చేయించలేదని నిలదీశారు. రాజీవ్-ఇందిరా సాగర్ ప్రాజెక్టును పూర్తిచేస్తే 16 లోల ఎకరాలకు నీళ్లు అందేవని తెలిపారు. ఇలా రీడిజైన్ల పేరిట ప్రాజెక్టుల వ్యయాన్ని రూ.1,72,000 కోట్ల రూపాయలకు పెంచారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు అందులో కొన్ని డబ్బులు కేటాయించినా పూర్తయ్యేవన్నారు. లక్షల కోట్ల అవినీతి రాష్ట్రంలో జరిగిందని కాగ్ తేల్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల శబరి నదిని కూడా కోల్పోయామని వాపోయారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నీటివనరులు ఏమైపోతే తమకేంటి డబ్బులొస్తే చాలు అన్నట్టుగా కేసీఆర్ వ్యవహరించినట్టు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. కాళేశ్వరం ఎత్తిపోతలకు ఏటా రూ.10 వేల కోట్ల కరెంటు బిల్లు, ఇతర నిర్వహణ ఖర్చులకు మరో 25 వేల కోట్లు అవసరమవుతున్నాయని వివరించారు. అదే ప్రాణహిత చేవెళ్ల పూర్తయితే గ్రావిటీ ద్వారా నీళ్లను అందించే వెసులుబాటు ఉండేదన్నారు. గతంలో ఈపీసీ కింద కాంట్రాక్టులు అప్పగించేవారమనీ, ధరలు పెరిగినా, తగ్గినా సంబంధం లేకుండా కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసి అప్పగించేవారని తెలిపారు. రాజీవ్ ఇందిరాసాగర్ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.1400 కోట్ల నుంచి రూ.24 వేలకు పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ప్రాజెక్టులను చూపి రాష్ట్ర ఖజానాను దోపిడీ చేశారని ఆరోపించారు.

ఆ పార్టీలకు 'ఏటీఎం'గా

మారిన ప్రాజెక్టులు

- నీటిపారుదలరంగంపై ప్రణాళిక అవసరం

అఖిలపక్షం నిర్వహించాలి

- అసెంబ్లీలో ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారంలో ఉన్న పార్టీలకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఏటీఎంగా మారిందని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ విమర్శించారు. ఇది ఎవరినీ ఉద్దేశించి వ్యాఖ్యానించలేదనీ, అధికార పార్టీలన్నింటికీ వర్తిస్తుందని అన్నారు. శనివారం అసెంబ్లీలో 'రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘు చర్చలో ఆయన మాట్లాడుతూ నీటి లభ్యత, కరెంటు సరఫరా, ప్రజలకు ఉపయోగం వంటి అంశాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించాలన్నారు. కానీ ప్రభుత్వాలు వాటిని విస్మరించాయని చెప్పారు.

ఇంకోవైపు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, విద్యుత్ వినియోగానికి చెల్లించేందుకు ప్రభుత్వం వద్ద నిధులున్నాయా?అని ప్రశ్నించారు. నీటిపారుదల రంగంపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరముందన్నారు. రాజకీయ పార్టీలు, నిపుణుల అభిప్రాయాలను సేకరించేందుకు అఖిలపక్షం నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను వర్షాకాలం వచ్చేనాటికి సరిదిద్దాలని కోరారు. మరమ్మతులను పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం నాటికి మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరారు. అయితే పాలకులు చేసిన తప్పులకు ఇంజినీర్లు, అధికారులను బలిచేయొద్దని చెప్పారు. ఆర్థిక మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రులు ఇచ్చిన వివరాలు వేర్వేరుగా ఉన్నాయనీ, రెండూ ప్రభుత్వమే ఇచ్చినా ఎందుకు తేడా ఉన్నాయని ప్రశ్నించారు. చంద్రబాబు వైఫల్యం వల్లే కర్నాటకలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలన వల్లే ఇప్పుడు తెలంగాణకు నీటికష్టాలు వచ్చాయన్నారు. కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్యను పరిష్కరించేందుకు పశ్చిమబెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు నేతృత్వంలో కమిటీ వేశారని గుర్తు చేశారు. కానీ ఆ సిఫారసులను కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని చెప్పారు. అందుకే కర్నాటకలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచారనీ, మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. వాటివల్ల తెలంగాణకు ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు.

త్వరలోనే అఖిలపక్షం : ఉత్తమ్



నీటిపారుదల రంగంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహి స్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, గతంలో ప్రారంభించి పనులు పూర్తికాని ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. తక్కువ డబ్బుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రాణహితపై బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును నిర్లక్ష్యానికి గురైందని పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం శాసనసభలో ఆయన సాగునీటి ప్రాజెక్టుల శ్వేతపత్రంపై ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక సాగునీటి ప్రాజెక్టును కూడా నిర్మించలేదని విమర్శించారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు చేశామనీ, అయినా రాష్ట్ర ప్రభుత్వం కనికరించలేదన్నారు. ప్రజల కోసం ఉద్యమాలు చేసినందుకు తమపై కేసులు నమోదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఒప్పించి ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తే, దాన్ని కాదని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో మొబలైజేషన్ అడ్వాన్స్ తీసుకుంటే, ఆ డబ్బును రికవరీ చేసినట్టు తెలిపారు. ఆ కాంట్రాక్టర్లకే ప్రాజెక్టు నిర్మాణాన్ని కట్టబెట్టిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విమర్శలు మాని సలహాలివ్వండి

ఎన్నికల హామీ మేరకు కులగణన చేపడుతున్నాం

- అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించిన అన్ని పక్షాలకు ధన్యవాదాలు
- వెనకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వంపై విమర్శలు మాని సలహాలు, సూచనలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ బిల్లు ప్రవేశపెట్టి సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారని విమర్శించారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదనీ, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాకే బీసీ కుల గణనపై ముందుకెళ్లామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలనే సదుద్దేశంతోనే ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అనుమానాలు పక్కన పెట్టి ఈ కార్యక్రమానికి సహకరించాలని అన్ని పక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. 1931 తరువాత 2011లో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశామనీ, అదే తరహాలో బలహీన వర్గాలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తామని చెప్పారు.మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకు ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని వివరించారు.

త్వరలో కుల వృత్తులకు ఆధునిక, సాంకేతికను జోడించి ఉపాధి పెంపొందించుకు ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. మీడియా సమాశంలో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం శిల్పం చెక్కిన కేసీఆర్... ఎక్కడ?

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుకు శిల్పం చెక్కిన కేసీఆర్... అది కుంగిపోతే మాత్రం పరిష్కారం చూపకుండా ఎక్కడ ఉన్నారని రెవెన్యూ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. ఆగమేఘాలమీద ఆ ప్రాజెక్టుకు రీడిజైన్ చేయడం వల్లనే 'మేడిగడ్డ కుంగింది. అన్నా రం బుడగలొస్తు న్నాయి. సుందిళ్ల ఊటలొస్తున్నాయి' అని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత లబ్దికోసమే ఆ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. శనివారం శాసనసభలో ఆయన సాగునీటి ప్రాజెక్టుల శ్వేతపత్రంపై ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు కుంగితే దాన్ని పరిశీలించేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు పోతే, బొందలగడ్డకు పోయారంటూ కేసీఆర్ అనడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ సభకు వచ్చి తప్పు ఎలా జరిగిందో చెప్పాలన్నారు. ఇంజినీర్ల కమిటీ కూడా సమగ్ర నివేదిక ఇచ్చిందన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో ఉన్న అత్రుత, కంగారు, నాణ్యతపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. గోదావరి నీళ్ల కూడా ఇవ్వలేని దద్దమ్మలు అంటూ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తున్నారనీ, ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉంది కదా? ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం 'కట్ ఆఫ్ ఆరోసీ' చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

కాగ్ పనికి రాదని మేం అనలేదు

- మేం ఫ్యాక్ట్ షీట్ విడుదల చేస్తాం : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాగ్ పనికి రాదని తాము అనలేదని, మాజీ ప్రధాని, కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగే కాగ్ నివేదిక తప్పుల తడక అన్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీ ప్రాంగంలోని మీడియా పాయింట్‌లో శనివారం హరీశ్‌రావు మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వ వైఖరిని నిలదీశామన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని చెప్పడంలో బీఆర్ఎస్ విజయం ఉందన్నారు. తాము గొంతు విప్పాకే అసెంబ్లీలో తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈ శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం ప్రతిపక్షం మీద దాడి చేసే ప్రయత్నం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన మీద దృష్టి తక్కువైందన్నారు. ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ పీపీటీ తప్పుల తడకగా ఉందని అన్నారు. అధికార, ప్రతిపక్షానికి సమన్యాయం ఉండాలి కానీ ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. తాము కూడా ఫ్యాక్ట్ షీట్ విడుదల చేస్తామని, మీడియా ప్రచారం చేయాలని, వాస్తవాలు తెలియజేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి కాగ్‌ను తప్పుబట్టారని, కానీ కాగ్ మమ్మల్ని ఎన్నోసార్లు మెచ్చుకున్నదని గుర్తు చేశారు. సాగునీటి రంగంపై ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రం వైట్ పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్ అన్నారు. నాలుగు ఎంపీ సీట్ల కోసం మేడిగడ్డ వ్యవహారాన్ని భూతద్దంలో పెట్టి చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఈ వైట్ పేపర్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సెల్ఫ్ గోల్ కొట్టుకున్నదని విమర్శించారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపితే సమాధానం చెప్పకుండా దాటేశారన్నారు. స్థిరీకరణ, ఆయకట్టు విషయంలో వాస్తవాలు దాచి పెట్టారన్నారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది కాంగ్రెస్ అనీ, గ్యారంటీలను అమలు చేయలేక మేడిగడ్డ చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం సాగు నీరు, కరెంట్, రైతుబంధు రావడం లేదన్నారు. తాను సభలో మాట్లాడితే 8 మంది మంత్రులు అడ్డుకోవడాన్ని ప్రజలు చూశారన్నారు. మేం అడిగే ప్రశ్నలకు మీ దగ్గర సమాధానం లేక తప్పించుకున్నారన్నారు. వాస్తవాలు బయటికి రాకుండా అడ్డుకున్నారని, సభలో అడ్డుకున్నా, ప్రజల్లో అడ్డుకోలేరన్నారు.

కరీంనగర్‌ను రాజకీయంగా వాడుకున్నారు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కరీంనగర్ జిల్లా కేసీఆర్‌ను, ఆ కుటుంబాన్ని రాజకీయంగా కొన్ని దశాబ్దాలుగా బతికించిందని పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు గుర్తు చేశారు. అయినా ఆ జిల్లాకు ఏం చేయలేదన్నారు. శనివారం శాసనసభలో ఆయన సాగునీటి ప్రాజెక్టుల శ్వేతపత్రంపై ఆయన మాట్లాడారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుని, ఆ జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవేదన వ్యక్తంచేశారు. ఇన్నాళ్లు ప్రాజెక్టు వద్దకు మీరేం పీకనికపోయారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైపు లైన్లు పెద్దపల్లి జిల్లా మీదుగా పోతున్నా.. ఒక ఎకరాకు నీళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎస్ఆర్ఎస్‌పీ ద్వారా పెద్దపల్లి చివరి ఆయకట్టుకు నీరిస్తామన్న కేసీఆర్... చుక్కనీరివ్వలేదని విమర్శించారు. షెట్టర్లకు మరమ్మత్తులు చేయలేదన్నారు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలు అభివృద్ధి చేసి, రాష్ట్ర మంతా అభివృద్ధి చేసినట్టు భ్రమలు కల్పించారని విమర్శించారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చిన్న కాళేశ్వరాన్ని కూడా పూర్తి చేయలేదన్నారు.

బీఆర్ఎస్ పాలనలో నల్లగొండకు అన్యాయం

అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనలో పదేండ్లపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. కుర్చీ వేసుకుని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామన్న కేసీఆర్ ఇప్పుడు వీల్‌చైర్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న శ్రద్ధ నల్లగొండలోని ప్రాజెక్టులపై పెట్టలేదన్నారు. శనివారం అసెంబ్లీలో 'తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘు చర్చలో ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ సొరంగం, నక్కలగండి టన్నెల్ పనులను పూర్తి చేయలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంట్రాక్టర్ల కోసం కట్టారనీ, రైతుల కోసం కాదన్నారు. కాళేశ్వరం పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, నల్లగొండలో యాదాద్రి విద్యుత్ ప్లాంటును నిర్మించొద్దంటూ 2018లోనే గత ప్రభుత్వానికి చెప్పినా వినలేదని అన్నారు. రూ.300 కోట్లతో మూసీనది పూర్తయ్యేదనీ, ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బెల్టుషాపుల ద్వారా తాగుబోతుల తెలంగాణ కాదనీ, బంగారు తెలంగాణను చేసి చూపిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాబోదని స్పష్టం చేశారు.

డిండి ఎత్తిపోతలను పూర్తి చేయాలి : బాలునాయక్

డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సభ్యుడు బాలునాయక్ అన్నారు. దేవరకొండ, మునుగోడు, అచ్చంపేట ప్రాంతాలను కరువు నుంచి బయటపడేయాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం, నక్కలగండి టన్నెల్ పనులను కాంగ్రెస్ ప్రారంభించినందునే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే పూర్తి చేయలేదన్నారు.

కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలి

అసెంబ్లీలో బీజేపీఎల్పీ ఉపనేత పాయల్ శంకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐతో విచారణ జరపాలని బీజేపీఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలో 'తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘు చర్చలో ఆయన మాట్లాడుతూ సీబీఐ విచారణ జరపాలంటూ గతంలో రేవంత్‌రెడ్డి కోరారని గుర్తు చేశారు. సీఎం అయ్యాక ఆ మాటకు కట్టుబడి ఉండాలన్నారు. అందుకే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులు, అవినీతి, ఎవరిపాత్ర ఉందో బయటికి రావాల్సిందేనని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు.

సమగ్ర సాగునీటి ప్రణాళిక కావాలి

- కాళేశ్వరాన్ని పట్టించుకోకుంటే రూ.లక్ష కోట్లు వృథా
- గోదావరి, కృష్ణా ప్రాజెక్టులను సమన్వయం చేసుకోవాలి
- అసెంబ్లీలో సీపీఐ సభ్యుడు కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక కావాలని సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుక్క నీటిని వృధ్ధాకానివ్వొద్దనీ, రాష్ట్రావసరాలకు అనుగుణంగా నీటి విధానం తేవాలని కోరారు. శనివారం అసెంబ్లీలో 'తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘు చర్చలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలపై కాగ్ నివేదిక చెప్పినట్టు చర్యలు తీసుకోకుంటే విలువ ఉండదన్నారు. అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నామంటూనే రాష్ట్రంలో జీతాలివ్వలేని పరిస్థితి ఎందుకొచ్చిందని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను రూ.పది వేల కోట్లతో నిర్మించారని చెప్పారు. ఇప్పుడు కొత్తగా నిర్మించాలంటే ఎంత ఖర్చవుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. కుంగిపోయిందంటూ కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేస్తే రూ.లక్ష కోట్ల వరకు డబ్బు వృధా అవుతుందని అన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. లేదంటే రాష్ట్రం దుర్భరంగా మారుతుందన్నారు. చిన్నతరహా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలనీ, రూ.రెండు, మూడు వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు. రాష్ట్రంలో 27 లక్షల బోర్లున్నాయని చెప్పారు. భూగర్భజలాలను మెరుగుపర్చాలని కోరారు. గిరిజనులు, ఆదివాసీలకు అటవీ హక్కుల పత్రం ఇచ్చారనీ, వారిని బోర్లు వేయనివ్వడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వాలన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులకు తొలుత నిర్మించాలని చెప్పారు.

జాతరకు అడ్డంకులు..!

- నిలిచిన వరంగల్-గట్టమ్మ జాతీయ రహదారి, బ్రిడ్జి పనులు
- మేడారం చేరాలంటే తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు
- రోజూ వందలాది వాహనాల రాకపోకలు
- అధికారుల్లో టెన్షన్.. రద్దీ లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతర విజయవంతం కావాలంటే ప్రధానంగా ట్రాఫిక్ రద్దీ లేకుండా చూడడమే కీలకం. మేడారం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జాతర జరిగే ప్రాంతానికి చేరాలంటే అనేక కాల్వలు, గుట్టలు దాటి రావాల్సిందే. వాటన్నింటినీ అధిగమించడానికి వరంగల్-ములుగు మధ్య జాతీయ రహదారి 163పై రూ.314 కోట్లతో 2022లో దామెర క్రాస్ రోడ్డు నుంచి గట్టమ్మ (ములుగు) గుడి వరకు 36 కి.మీ మేర 4 లైన్ల రోడ్డు నిర్మాణం జరుగుతోంది. దాన్ని 2024 జులైలోపు పూర్తి చేయాల్సి ఉందని జాతీయ రహదారి అధికారులు చెబుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో 2 బ్రిడ్జిలు, 9 మైనర్ బ్రిడ్జిలు, 46 కల్వర్టుల నిర్మాణం చేయాల్సి ఉంది. కాగా, ఇప్పటి వరకు 24 కి.మీ మేరకు కాగా, మరో 6 కి.మీ పనులతో పాటు 7 మైనర్ బ్రిడ్జిలు, 10 కల్వర్టుల పనులూ పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పట్లో ఆ పనులు జరిగేలా లేకపోవడంతో జాతరకు ట్రాఫిక్ ఇబ్బందులతో పోలీసు అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దాంతో జాతర సమయంలో రద్దీ లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరుకుగా వున్న జాకారం మూలమలుపును మంత్రి సీతక్క, ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు రోడ్డును వెడల్పు చేశారు.



2 బ్రిడ్జిల రీ డిజైనింగ్..

జాతీయ రహదారి 163పై నీరుకుళ్ల వద్ద ఉన్న బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఈ నిధుల్లోనే చేయాల్సి ఉంది. వీటి నిర్మాణం వల్ల పలు ఇండ్లు దెబ్బతినడంతోపాటు పక్కనున్న భూములు ముంపునకు గురికానున్నాయి. అంతేకాకుండా కటాక్షపూర్ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో సింగారం గ్రామానికి వెళ్లే రహదారి బంద్‌కానుంది. దాంతో ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి మళ్లీ కొత్త డిజైన్‌లను రూపొందించి ప్రభుత్వం ఆమోదం కోసం పంపించడంతో ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నీరుకుళ్ల బ్రిడ్జి మూలమలుపు వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ పనులు పూర్తికాకపోవడంతో అధికారులు ఈ ప్రాంతంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాల్సి ఉంది.

అప్రమత్తమైన అధికారులు

జాతీయ రహదారి 163పై జరుగుతున్న 4 లైన్ల రహదారి పనులు పూర్తి కాకపోవడంతో సమస్యాత్మక ప్రాంతాలపై ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ఫోకస్ చేశారు. ఈ ప్రాంతాల్లో ఎక్కువ మంది పోలీసు సిబ్బం దిని ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.

పెండింగ్‌లో 7 మైనర్ బ్రిడ్జిలు, 10 కల్వర్టులు..

163 జాతీయ రహదారిపై కల్వర్టులు, మైనర్ బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో మేడారం జాతరకు ట్రాఫిక్ ఇబ్బందికరంగా మారింది. వీటి నిర్మాణం జాతర ముగిశాకే ప్రారంభించే అవకాశముంది. మైనర్ బ్రిడ్జిల్లో.. ఒగ్లాపూర్ సైలానిబాబా దర్గా, ఊరుగొండ, పసరగొండ, ఎస్ఎస్ఆర్ హోటల్, నీరుకుళ్ల, మల్లంపల్లి, జాకారం, గట్టమ్మ గుడి వద్ద ఉన్న 2 మైనర్ బ్రిడ్జిల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే, 46 కల్వర్టులను వెడల్పు చేసి బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా.. ఇందులో 10 కల్వర్టుల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది.

రహదారికి ఇరువైపులా కల్వర్టులు నిర్మించి మధ్యలో నుంచి రాకపోకలు సాగుతుండటంతో కల్వర్టుల పనులను పూర్తి చేయలేదు. ఈ కల్వర్టులను వెడల్పు చేయడంతోపాటు ఎత్తు పెంచి నిర్మించారు. మధ్యలో నుంచి రాకపోకలు సాగించే క్రమంలో వాహనదారులు ఓవర్‌టెక్ చేసి ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే ఎత్తుగా ఉన్న కల్వర్టులకు ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశమూ లేకపోలేదు. మల్లంపల్లి వద్ద 1, కటాక్షాపూర్ వద్ద 1, జాకారం వద్ద 6, గట్టమ్మ వద్ద 2 కల్వర్టులు నేటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి.



తెలంగాణ నేలపైన రెండు జాతరలు ఈ నెలలోనే జరుగుతున్నాయి. ఒకటి పుస్తకాల జాతర, హైద్రాబాద్‌లో గత వారం రోజులుగా అక్షర జన సమ్మర్ధంతో కొనసాగుతుండగా. ఇదే నెల 21 నుండి మేడారంలో గిరిజన జాతరకు జనం పోటెత్తనున్నారు. మరో జాతర మన దేశ రాజధానిలో, అన్నాన్ని మన నోటికందించే రైతన్నలు ఆవేదనతో నినదిస్తూ ఢిల్లీని చుట్టుముడుతున్నారు. మొదటిది మేధో మథనానికి విజ్ఞాన వికాసాలకు సంబంధించినదైతే, చివరి రెండు వేరు వేరైనా గానీ కష్టాలను తొలగించమని వేడు కోవడ మొకటీతే, రెండోది కష్టాల కారకులను నిలదీసే చైతన్యం. ఈ రెండూ ప్రజల్లో పెరిగిపోతున్న బాధలు, కష్టాలు, వేదనలను తెలియజేస్తాయి. మూడింట్లోనూ ప్రజలు సామూహికంగా పాల్గొంటున్న సందర్భమే కనపడుతుంది.

'మనిషి సృష్టించిన అన్ని అద్భుతాల్లో కెల్లా పుస్తకాలు అత్యంత అద్భుతమైనవీ" అంటారు మాక్సింగోర్కి. నిజంగా పుస్తకం ఎంతో అపురూపమైనది. మానవ జీవితం చాలా పరిమితమైనది. ఈ తక్కువ కాలానికి సంబంధించిన జీవితంలోనే ఈ ప్రపంచపు అనేక అనుభవాలసారాన్ని, జ్ఞానాన్ని పొందగల ఏకైక సాధనం పుస్తకమే. ఒక కొత్త అనుభూతిని, ప్రేరణను ఆలోచనను, ఎరుకను కలిగిస్తుంది ఈ నిశబ్ద పుస్తకం. పుస్తకాలు, మస్తకానికి అందించే ఆహారం వంటివి. వాస్తవంగా ఏ పుస్తకం చదవాలో కూడా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. మార్కెట్ మాయాజాలాలు తీసుకొస్తున్న పుస్తకాలూ చాలానే వున్నాయి. కొన్నిభ్రమలను, వక్రీకరణలతో కూడిన సారాన్ని అందించేవీ వుంటాయి. సామాజిక వాస్తవికతలను మరుగుపరిచి, ఊహల్లో విహరింపజేస్తాయి. కొన్ని. అందుకనే ఎంపిక చాలా కీలకమయిన విషయం. మనిషి ఆలోచనలు వికాసం పొందే, సత్యశోధనకు ప్రేరణలిచ్చే ప్రగతిశీల అభ్యుదయ పుస్తక ప్రచురణ సంస్థలు ఎన్నో, దశాబ్దాలుగా అలాంటి పుస్తకాలను వెలుగులోకి తెస్తూనే ఉన్నాయి. మన కందరికీ తెలుసు, కేవలం 23 పేజీల కమ్యూనిస్టు మేనిఫెస్టో పుస్తకం, ప్రపంచ గమనాన్ని, ప్రాపంచిక దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. వాస్తవిక పునాదుల పై నుండి కొత్త చూపును అందించింది. ప్రపంచ గమన మూలసూత్రాల్ని విప్పి పెట్టింది. మనిషి కేంద్రంగా ఈ ప్రపంచాన్ని మార్చుకోవటమెలాగో నేర్పింది. ఆ పుస్తకం ఒక సంచలనం. దీనికంటే ఎన్నో తరాల ముందు ప్రపంచంలో మత గ్రంథాలూ వచ్చాయి. అవికూడా మానవునిపై దేవుని కేంద్రంగా చేసుకుని మాట్లాడాయి. మనుషుల ప్రవర్తనలు, బాధలు, కన్నీళ్ల, వేదనల గురించీ చెప్పాయి. కానీ దేవుని సంప్రాప్తితాలని నుడివాయి. కర్మఫలితాలని చెప్పాయి. వాటిని మార్చుకోలేమన్నాయి. ఇవి మానవున్ని ఆధార జీవిగామలిచాయి. ఓదార్పులను మాత్రమే ఇవ్వగలిగాయి. కాబట్టి చదవటానికి పుస్తకాల ఎంపిక కూడా ముఖ్యమైనది.

జాతరలు

'మనిషి సృష్టించిన అన్ని అద్భుతాల్లో కెల్లా పుస్తకాలు అత్యంత అద్భుతమైనవీ" అంటారు మాక్సింగోర్కి నిజంగా పుస్తకం ఎంతో అపురూపమైనది. మానవ జీవితం చాలా పరిమితమైనది. ఈ తక్కువ కాలానికి సంబంధించిన జీవితంలోనే ఈ ప్రపంచపు అనేక అనుభవాలసారాన్ని, జ్ఞానాన్ని పొందగల ఏకైక సాధనం పుస్తకమే. ఒక కొత్త అనుభూతిని, ప్రేరణను ఆలోచనను, ఎరుకను కలిగిస్తుంది ఈ నిశబ్ద పుస్తకం.

సంపాదకీయం

36వ పుస్తక ప్రదర్శనగా నిర్వహిస్తున్న హైద్రాబాద్ బుక్ ఫెయిర్‌లో ఈ సారి పుస్తక దుకాణాలు ఎక్కువగా పెట్టారు. ఏర్పాట్లపై వస్తున్న సూచనల మేరకు నిర్వాహకులు ఈ సారి బాగానే చేశారు. కానీ పుస్తక సందర్శకులు కాస్త మందగించారు. అమ్మకాలు కూడా సన్నగిల్లాయి అంటున్నారు. ఇందుకు కారణం, ఫిబ్రవరి నెల కావటం. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పరీక్షల తయారీ కాలం. అంతే కాక వేసవి కాలపు ఆరంభ సమయమూ ఒక సమస్య. ఏది ఏమయినా ప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన, సాహిత్య చర్చలు, పుస్తకావిష్కరణలు, సామాజిక విషయాల విశ్లేషణలు చాలా బాగాజరుగుతున్నాయి. అనేక మంది రచయితలు, కవులు, మేధావులు కలుసు కోవడానికి ఇదో గొప్ప సందర్భం.

ఇక ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ పండగ, తెలంగాణ కుంభ మేళాగా ప్రసిద్ధమయిన మేడారం జాతరకూ ప్రజలు వెల్లువెత్తనున్నారు. ఇప్పటికీ జనం చేరుకుని మొక్కులు తీరుస్తున్నారు, చుట్టు ప్రక్కల ఏడెనిమిది రాష్ట్రాల నుండీ జనం వచ్చే ఈ జాతర ఈ నెల 21న ప్రారంభమవుతుంది. కోట్లాది మంది భక్తులు జాతరలో పాల్గొంటారు. ఆనాడు కాకతీయ సామ్రాజ్యంలో రాజుకు వ్యతిరేకంగా ఆదివాసీ గిరిజన తెగ నాయకులు చేసిన పోరాటంలో అమరులయిన సారక్క, సమ్మక్క, జంపన్న దొర, పగిడిద్దరాజుల జ్ఞాపకార్థం జరుగుతున్న ఉత్సవమిది. ఇంకా అనేక కథలు దీని చుట్టూ అల్లుకుని ఉన్నాయి. ఆ జాతరలో పాల్గొనే ప్రజలు తమ బాధలను తీర్చమని, కోర్కెలను నెరవేర్చమని, మొక్కులు మొక్కుతారు. ఏడాదికేడాది జనం పెరుగుతూనే వున్నారు. ఎందుకంటే జనం బాధలూ, కోర్కెలూ, పెరుగుతూనే ఉన్నాయి. తీర్చే నాయకులు లేకుండా పోయారు. ఏం చేయలో తెలియని పరిస్థితిలో జనం ఆధ్యాత్మిక నమ్మకాలపైనే ఆధారపడుతుండటాన్ని ఇవి మనకు తెలియజేస్తాయి. అయినప్పటికీ పెద్ద యెత్తున ప్రజలు కదిలే జాతర ఇది. సమూహ సందర్భాలు ప్రజల్లో ఒక ఉత్సాహం, భరోసా, ధైర్యం కలుగజేస్తాయి. వారికి తగిన ఏర్పాట్లను సౌకర్యాలను కలిగించటం ప్రభుత్వాల బాధ్యత.

ఇక ఢిల్లీలో జరుగుతున్న డిమాండ్ల జాతరకూ రైతులు పెద్ద యెత్తున కదలి వచ్చారు. గ్రామీణ ప్రజలూ సమ్మెకు దిగారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆదుకోవాలని కోరటం ఇందులోని అంశాలు. కానీ ప్రభుత్వం మేకులు కొట్టి, కాంక్రీటుతో గోడలు కట్టి, బుల్లెట్లతో దాడులు చేస్తూ అన్నదాతలను అణచివేయ చూడటం దారుణం. వీటన్నింటికీ వచ్చే ఎన్నికల జాతరలోనే సరైన పరిష్కారాన్ని వెతుక్కోవాలి మనం.

సమాధానాలిచ్చిన వారిలో 52శాతం మోడీ విధానాలు బడా కార్పొరేట్లకు అనుకూలంగా వున్నట్టు చెప్పారు. రైతాంగానికి మేలు చేస్తున్నట్టు కేవలం 9 శాతం మాత్రమే భావించారు. ఇలాటి స్పష్టత వారిలో వుంది గనకే ఢిల్లీ పొలిమేరలలో రైతుల పొలికేకలు ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే చిన్న వ్యాపారులకు కూడా ఇవి మేలు చేయడం లేదని తెలుసు గనకే కేవలం 11శాతం మోడీకి అనుకూలంగా జవాబిచ్చారు. బడాబాబులకూ, గరీబులకు మధ్య అంతరాలు మరింత పెరుగుతున్నాయని 45 శాతం మంది చెప్పారు. ఈ మేరకు ఇండియా రేటింగ్స్ రిసెర్చ్ సంస్థ చేసిన విశ్లేషణను కూడా ఇండియా టుడే ఉటంకించింది. బడా కార్పొరేట్లు అందులోనూ అదానీ గ్రూపు గురించే ఈ కాలమంతా చర్చ జరిగిందని పేర్కొంది. బడా కార్పొరేట్ల మొత్తం లాభాల శాతం 2018 - 2022 మధ్య కాలంలో 144శాతం పెరిగినట్టు ఆర్థిక వేత్త వివేక్ కౌల్ సిఎంఐఇ నివేదికను ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. ఇదే కాలంలో మధ్య తరగతిపై పన్ను పెంచి కంపెనీలకు రాయితీ లివ్వడం వల్ల పన్ను అనంతర లాభాలు 244 శాతం పెరిగాయని లెక్కలు తేల్చారు.

ఎంతో ప్రచారంలో పెట్టిన మూడ్ సర్వేలో కూడా బీజేపీ పాలన నిజస్వరూపాన్ని చెప్పే అనేక అంశాలున్నాయి. విశ్వగురు ప్రపంచమంతా మనకేసి చూడటం వంటివన్నీ నిరాధారం లేని క్యాప్షన్స్ మాత్రమే. ప్రధానిగా మోడీకి అనుకూలంగా సర్వే వచ్చిందన్నారు. కాని అందులోనే తర్వాత ఎవరనే ఓటింగు కూడా తీసుకున్నారు. 25 శాతం అమిత్ షాను, 19 శాతం యోగి ఆదిత్యనాథ్‌ను ఎన్నుకున్నారట. మోడీకి తిరుగు లేదంటూనే వారసుడి గురించిన అభిప్రాయసేకరణ దేనికి చేసినట్టు? మోడీని రాహుల్‌గాంధీని పోటీగా చూపితే సహజంగా మోడీ రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ మోడీ పాలనపై ఏమంటున్నారో తెలుసా? ఉదాహరణకు ఇదే మూడ్ సర్వేలో పాల్గొన్నవారిలో 62 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని స్పష్టంగా చెప్పారు. వారిలోనూ 33శాతం మంది తమ పరిస్థితి 2014 కన్నా, అంటే మోడీ రాకముందు కన్నా అధ్వాన్నమైందన్నారు. మరో 29 శాతం మంది కటాకటిగా నెట్టుకొస్తున్నామన్నారు. ఈ రెండు రకాల స్పందనలు కలిపి చూస్తే 95 శాతం మంది ధరల దెబ్బతో తల్లడిల్లుతున్నారన్నమాట. ఇంత పెద్ద సంఖ్యలో స్పందన వచ్చిన ప్రశ్న ఈ సర్వేలో మరేదీ లేదు.

మోడీ మోతకు మరోవైపు నిజాలేంటి?

తెలకపల్లి రవి


మొన్నటి శాసనసభ ఎన్నికల్లో అనూహ్య విజయం తర్వాత, బీహార్ యూ టర్న్ మాస్టర్ నితీశ్ కుమార్‌తో మళ్లీ కలిసిన తర్వాత బీజేపీ నేతల హడా వుడికి అంతేలేకుండా పోతున్నది. తెలుగునాట నితీశ్‌తో పోటీ పడదగిన ఒకే ఒక నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వంటివారు వారి పొత్తు కోసం పాకులాడటం దాన్ని మరింత పెంచింది. పార్లమెంటు చివరి సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన కీలక సమస్యలపై సమగ్ర చర్చకు సిద్ధం కాలేకపోయారు గానీ 2024 లో మళ్లీ గెలిచి 2028 లో అవిశ్వాస తీర్మానం ఎదుర్కొంటానని ప్రధాని మోడీ గొప్పలు పోయారు. ఈలోగా వివిధ మీడియా సంస్థలు ఒపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలు అంటూ మోడీ కీర్తనల్లో మునిగితేలాయి. మోడీనే మరోసారి రాబోతున్నాడనీ, ఇండియా కూటమి కూలిపోతున్నదనీ వీటి సారాంశంగా వుంది. అయితే మోడీ పాలన పీఠమైన ఢిల్లీ సరిహద్దులలో మాత్రం ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రవాహంలా వచ్చిన రైతులను నిలవేసి వారి దారిలో ముళ్లు వేసి వారిపై భాష్పవాయు గోళాలు ప్రయోగించి నానా నిర్బంధానికి పాల్పడుతున్నారు. ఇవేవీ మోడియా దృష్టిలో పెద్ద విషయాలే కావు.

సుప్రీం షాకుల సంకేతం

అదే విధంగా అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించడం కూడా పెద్ద విషయం కాలేకపోయింది! అక్రమ ధనంపై పోరాడే అపర విక్రమార్కుడిలా ఆకాశానికెత్తబడిన మోడీ మహాశయుడు, ఆ పేరుతో తీసుకొచ్చిన రెండు చర్యలు ఘోరంగా విఫలం కావడం సమస్య కాలేదు. నోట్ల రద్దు ప్రకటించినపుడు నల్ల డబ్బు నివారణ అన్నారు గాని వాస్తవంలో దొంగ డబ్బు చట్టబద్ధమై, నోట్ల చలామణి పెరిగి, సామాన్య వ్యాపారులే చితికిపోయారు. రాజకీయ పార్టీలకు రహస్య నిధులను అందజేయకుండా నిరోధించే పేరిట తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్వయానా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. పారదర్శకత పెంచుతామంటూ తెచ్చిన ఈ బాండ్లు వాస్తవంలో ఇచ్చే వారెవరో పుచ్చుకునే వారెవరో తెలియకుండా కార్పొరేట్లు కాషాదళాలకు నిధులు సమకూర్చే సదుపాయమైందనేది బహిరంగ రహస్యమే. దాన్ని కేంద్రం తరపున సోలిసిటర్ జనరల్ నిస్సిగ్గుగా సమర్థించారు. తీర్పు వచ్చాక కూడా ప్రతిపక్షాలు స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక వేత్తలు స్వాగతించారు గాని బీజేపీ ప్రతినిధి, మాజీ న్యాయ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటివారు బాహాటంగా విభేదించారు. రాజ్యాంగ పరంగా అత్యున్నత న్యాయస్థానం గనక తీర్పును గౌరవిస్తాము గాని తమ చట్టం సరైందన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన మొత్తం నిధులలో 90 శాతం బీజేపీకే దక్కాయంటే దాని వెనక వ్యూహమేమిటో తెలుస్తుంది. ఇంత భారీ మొత్తాలు ఇచ్చిన వారు వూరికే వదిలిపెడతారా? క్విడ్ ప్రోకో తరహాలో పనుల చేయించుకోవడానికే కదా అని సుప్రీంలో ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ప్రశ్నించారు. అయినా సరే, ఈ వైరుధ్యాన్ని మన మీడియాలో ఎక్కడా ప్రముఖంగా చెప్పకుండా మామూలు వార్తగా నివేదించడం విచిత్రమేమీ కాదు. టీడీపీ అధ్యక్షుడు అచ్చెం నాయుడు కూడా వైసీపీ కోణంలో తప్ప బీజేపీ ప్రధానమని అనలేకపోయారు. వాస్తవానికి నోట్ల రద్దుపై కూడా సుప్రీంకోర్టు సాంకేతికంగా ఏమీ చేయలేమన్నది కానీ సమర్థించిందని చెప్పలేము. అవినీతిపై పోరాడే మహాయోధుడుగా కీర్తించబడుతున్న మోడీ వాస్తవంలో రహస్య లావాదేవీలను చట్టబద్ధం చేయడానికే కారకులయ్యారని ఈ రెండు ఉదంతాలు స్పష్టం చేశాయి. రామ మందిర ప్రాణప్రతిష్టను శంకరాచార్యులే తిరస్క రించారు కదా! బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ బాక్సింగు విద్యార్థినుల పట్ల తప్పుగా ప్రవర్తించారంటూ ఇదే సుప్రీం కోర్టు ఆయనపై వేటు వేసింది. బిల్కిస్‌బానో పై అమానుషకాండ కేసులో నిందితులను అడ్డగోలుగా విడుదల చేయడాన్ని అభిశంసించింది. కేరళ, తమిళనాడు వేసిన కేసుల విచారణలో గవర్నర్ల పెత్తనాన్ని తప్పుపట్టింది. ఇవన్నీ కూడా కేంద్రానికి అత్యున్నత న్యాయ స్థానానికి మధ్య జరిగినవే. అయినా సరే మోడీని గానీ ఆయన పార్టీ బీజేపీ నిగానీ ఆక్షేపించేందుకు ఇవేవీ అక్కరకు రాలేదు.

ప్రజలు అది కూడా చెప్పారే?

మోడీ సర్కారు విజయాలకు తప్ప విమర్శలకు మన మీడియాలో ఫోకస్ వుండదు. రాష్ట్రాల స్థాయిలోనూ బీజేపీకి అనుకూలంగా వుండే వారికే ఇతోధిక ప్రచారం. అయితే నిజాలు పూర్తిగా దాచడం కూడా కుదిరే పని కాదు. ఉదాహరణకు ఎంతో ప్రచారంలో పెట్టిన మూడ్ సర్వేలో కూడా బీజేపీ పాలన నిజ స్వరూపాన్ని చెప్పే అనేక అంశాలున్నాయి. విశ్వగురు ప్రపంచ మంతా మనకేసి చూడటం వంటివన్నీ నిరాధారం లేని క్యాప్షన్స్ మాత్రమే. ప్రధానిగా మోడీకి అనుకూలంగా సర్వే వచ్చిందన్నారు. కాని అందులోనే తర్వాత ఎవరనే ఓటింగు కూడా తీసుకు న్నారు. 25 శాతం అమిత్‌షాను, 19 శాతం యోగి ఆదిత్యనాథ్‌ను ఎన్నుకున్నారట. మోడీకి తిరుగు లేదంటూనే వారసుడి గురించిన అభిప్రాయసేకరణ దేనికి చేసి నట్టు? మోడీని రాహుల్‌గాంధీని పోటీగా చూపితే సహజంగా మోడీ రావడంలో ఆశ్చర్యం లేదు.



కానీ మోడీ పాలనపై ఏమంటున్నారో తెలుసా? ఉదాహరణకు ఇదే మూడ్ సర్వేలో పాల్గొన్నవారిలో 62 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని స్పష్టంగా చెప్పారు. వారిలోనూ 33శాతం మంది తమ పరిస్థితి 2014 కన్నా, అంటే మోడీ రాకముందు కన్నా అధ్వాన్నమైందన్నారు. మరో 29 శాతం మంది కటాకటిగా నెట్టుకొస్తున్నా మన్నారు. ఈ రెండు రకాల స్పందనలు కలిపి చూస్తే 95 శాతం మంది ధరల దెబ్బతో తల్లడిల్లుతున్నారన్నమాట. ఇంత పెద్ద సంఖ్యలో స్పందన వచ్చిన ప్రశ్న ఈ సర్వేలో మరేదీ లేదు. ప్రస్తుత పరిస్థితి మాత్రమే గాక భవిష్యత్తు గురించి కూడా చాలామందిలో పెద్ద అంచనాలు లేవు. ఎందుకంటే 66శాతం మంది తమ ఆదాయాలు పెరుగుతాయనే ఆశ లేదన్నారు. 30 శాతం మంది ధరల కారణంగా తమ జీవన స్థితి ఇంకా క్షీణిస్తుందని భయపడుతున్నారు. ధరల నియంత్రణలో వైఫల్యమే మోడీ సర్కారు పెద్ద లోపమని కోహర్ట్ చేసిన సర్వేలో 26 శాతం మంది చెప్పారట. విశేషమేమంటే రిజర్వు బ్యాంకు వినియోగదారుల విశ్వాసస్థాయిపై ఫిబ్రవరి 8న విడుదల చేసిన సర్వే ఫలితాలలో కూడా 9.2 శాతం పెరుగుదలే కనిపించింది. ఆర్‌బిఐ అధికారి మైకెల్ దేవవ్రత ఇదే విషయం వివరిస్తూ వినియోగదారులలో భవిష్యత్తుపై అవిశ్వాసమే ఎక్కువగా వుందన్నారు.

భారాల భారతం, కుబేరులకు సమర్పణం

నిరుద్యోగ సమస్య తీవ్ర సవాలుగా వుందని 71 శాతం మంది చెప్పారు. అందులోనూ 54శాతం మంది చాలా తీవ్రంగా వుందన్నారు. ఈ సమస్య ఎంత తీవ్రంగా వుందంటే అయిదేళ్ల కిందటే 2019లోనే కేంద్రం నిరుద్యోగం తాలూకూ డేటాను తొలగించేసింది. ఎన్నికల తర్వాతనే ఆ వివరాలు వెల్లడిస్తామన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా, కేంద్ర గణాంక విభాగం నుంచి ఇద్దరు రాజీనామా చేశారు. అసలు ఉద్యోగాల భర్తీ అనే ప్రక్రియనే నిరవధికంగా నిలిపేశారు. ఒక తరం యువత కేవలం పోటీ పరీక్షలకు సిద్ధం కావడమే తప్ప, పాల్గొనే అవకాశమే లేకుండా గడిపారు. వున్న ఉద్యోగాల నాణ్యత కూడా దారుణంగా పడిపోయింది .కనీసం సైన్యంలో చేరాలనుకుంటే అక్కడా అగ్నివీర్ పథకం వంటివే సరిపోయాయి తప్ప దీర్ఘకాల నియామకాలు కరువైనాయి. 2020లో ఉద్యోగాలలో చేరే సగటు వయసు మాధ్యమం 32.4 ఏళ్లుగా తేలింది. ఇదే 1970లలో 17.3 గా వుండేది. ఇందుకు కారణాలేమిటంు దానిపైనా ప్రజల్లో స్పష్టత వుందని సర్వే నిర్ధారిస్తున్నది. సమాధానాలిచ్చిన వారిలో 52శాతం మోడీ విధానాలు బడా కార్పొరేట్లకు అనుకూలంగా వున్నట్టు చెప్పారు. రైతాంగానికి మేలు చేస్తున్నట్టు కేవలం 9 శాతం మాత్రమే భావించారు. ఇలాటి స్పష్టత వారిలో వుంది గనకే ఢిల్లీ పొలిమేరలలో రైతుల పొలికేకలు ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే చిన్న వ్యాపారులకు కూడా ఇవి మేలు చేయడం లేదని తెలుసు గనకే కేవలం 11శాతం మోడీకి అనుకూలంగా జవాబిచ్చారు. బడాబాబులకూ, గరీబులకు మధ్య అంతరాలు మరింత పెరుగుతున్నాయని 45 శాతం మంది చెప్పారు. ఈ మేరకు ఇండియా రేటింగ్స్ రిసెర్చ్ సంస్థ చేసిన విశ్లేషణను కూడా ఇండియా టుడే ఉటంకించింది. బడా కార్పొరేట్లు అందులోనూ అదానీ గ్రూపు గురించే ఈ కాలమంతా చర్చ జరిగిందని పేర్కొంది. బడా కార్పొరేట్ల మొత్తం లాభాల శాతం 2018 - 2022 మధ్య కాలంలో 144శాతం పెరిగినట్టు ఆర్థిక వేత్త వివేక్ కౌల్ సిఎంఐఇ నివేదికను ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. ఇదే కాలంలో మధ్య తరగతిపై పన్ను పెంచి కంపెనీలకు రాయితీ లివ్వడం వల్ల పన్ను అనంతర లాభాలు 244 శాతం పెరిగాయని లెక్కలు తేల్చారు. కేవలం పెట్రోలు వంటి వాటినే పన్నులకు లక్ష్యంగా చేసుకుని అత్యధిక లాభార్జనా పరులను వదిలేయడం వల్ల సామాన్యులపై పన్ను భారం పెరిగి, వినియోగం పెరుగుదల 2023లో అతి తక్కువగా వుండిపోయింది. కరోనా కాలంలో తప్ప ఎప్పుడూ లేనంత తక్కువగా కేవలం 4.4శాతం మాత్రమే వుంది. ఈ విధంగా ప్రజల వినియోగశక్తి తగ్గడమంటే ఆర్థిక వ్యవస్థ ఉద్యోగాలు దైనందిన కార్యకలాపాలు స్తంభించడమే, ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ 57శాతం ప్రజల వినియోగంపైనే ఆధారపడి వుంది. కనుక మహత్తర అభివృద్ధి కథ (గ్రోత్ స్టోరీ) వట్టి కల్పన మాత్రమే. ప్రస్తుత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం యూపీఏ హయాంపై శ్వేతపత్రం ప్రకటించడంలో దాగి వున్న వ్యూహమదే. ఈ ప్రభుత్వ హయాంలో దేశం అప్పు కోటిన్నర కోట్లు పెరిగిందనేది తరచూ చెప్పుకుంటున్నదే గాని దరలు పన్నులు నిరుద్యోగం వ్యవసాయ చిరు వ్యాపారాల వెనకబాటుపై కూడా ప్రజల మూడ్ ఈ వివరాలు విదితం చేస్తున్నాయి.

అటు ఇటూ చూడాల్సిందే!

రాజకీయంగా ప్రాంతీయ పార్టీల అవకాశవాదంతో మోడీతో చేతులు కలపడానికి పాకులాడుతున్న మాట నిజమే.'చంద్రబాబు నాయుడు ఎందుకో ఈ మధ్య మా వైపు చూడటం లేదని' సీపీఐ నాయకుడు రామకృష్ణ తాజాగా ఒక సభలో అన్నారు. కానీ బాబు బిజెపి కటాక్షం కోసం చూస్తున్నారనే వాస్తవం ఆయన అక్కడ చెప్పక పోయినా తెలియనిది కాదు. కాని పరిశీలకులెవరైనా ప్రత్యామ్నాయ వేదికల ప్రయత్నాలను పోరాటాలను తక్కువగా చూడటం సరికాదు. సవాలు తీవ్రతను బట్టి ఈ ప్రయత్నాలను మరింత పెంచవలసి వుంటుంది. ఈ ప్రయత్నాలతో పాటు ప్రజల వాస్తవానుభవాలు కూడా అదే దిశలో వున్నాయని మూడ్ పరిశీలన చెబుతుంది. అది ఓటింగులో ప్రభావం చూపదని ఎవరు చెప్పగలరు? రామమందిరమే చాలని నమ్మితే.. మోడీ గాని, బీజేపీ గాని ఇన్ని తంటాలు పడటమెందుకు? కనక నాణేనికి ఒకవైపునే చూడటం, చూపడం తప్పదవుతుంది. 2028, 400 సీట్లు ఇలా ఎన్ని చెప్పుకున్నా వారి సవాళ్ల వారికి వున్నాయి. కనక నాణేనికి ఒకవైపునే చూడటం చూపడం తప్పదవుతుంది. ఏ బాబులు ఎటు చూసినా జీవితానుభవాలు రాజకీయ వాస్తవాలే చరిత్రను నడిపిస్తాయి.

అక్రమ ధనంపై పోరాడే అపర విక్రమార్కుడిలా ఆకాశానికెత్తబడిన మోడీ మహాశయుడు, ఆ పేరుతో తీసుకొచ్చిన రెండు చర్యలు ఘోరంగా విఫలం కావడం సమస్య కాలేదు. నోట్ల రద్దు ప్రకటించినపుడు నల్ల డబ్బు నివారణ అన్నారు గాని వాస్తవంలో దొంగ డబ్బు చట్టబద్ధమై, నోట్ల చలామణి పెరిగి, సామాన్య వ్యాపారులే చితికిపోయారు. రాజకీయ పార్టీలకు రహస్య నిధులను అందజేయకుండా నిరోధించే పేరిట తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్వయానా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. పారదర్శకత పెంచుతామంటూ తెచ్చిన ఈ బాండ్లు వాస్తవంలో ఇచ్చే వారెవరో పుచ్చుకునే వారెవరో తెలియకుండా కార్పొరేట్లు కాషాదళాలకు నిధులు సమకూర్చే సదుపాయమైందనేది బహిరంగ రహస్యమే.

కొత్త చొక్కా

బట్టలు కొంటున్నామంటే
మా అందరి మధ్యలో
వాడెప్పుడూ బేరమాడుతుండేవాడు
రూపాయి రూపాయి పోగు చేసుకునే
మనిషి వాడు.

మొదటిసారి ఈ ఖాకి చొక్కాకే
వాడు బేరమాడలేదు.

అన్నా వస్తది ఇయ్యి అన్నా...
అని నాలుగు షాపుల మెట్లు ఎక్కలేదు.

ఏ కోఠి సెంటర్లనో,
దిల్‌సుఖ్ నగర్ వీధుల్లోనో
అగ్వ ధరకు దొరికే నాలుగు టీ షర్టు
సంవత్సరం పొడుగునా వాడి
ఒళ్ళునైతే కప్పేవి.

కుటుంబం, బాధ్యత గాయాలు రగిలి
మన్నులోపల పుండై చీము కారుతుంటే
లోపల ఉన్న దుఃఖాన్ని
ఎన్నిసార్లు బంధించుకున్నాడో..?

ఆశల తీరంకై దుఃఖపు సముద్రంలో
పెన్నులు, పేపర్లే నా రెక్కలని నమ్మి
ఎన్ని రోజులు ఈదాడో..?

ఉద్యోగాలని కోచింగ్ సెంటర్లకు వచ్చి
అశోక్ నగర్ వీధుల్లో రోడ్ల వెంట
తనలానే సాయిబాబా గుడికి
బుక్కెడు బువ్వ కోసం
సిట సిట ఎండలో నడిచిన
వాడిలాంటి ఎన్నో జీవితాల పాఠాలు..
ఎన్ని నేర్చుకుని ఉంటాడు.

బయటికి మాత్రం చిరునవ్వుతో
చూడ్డానికి అందరిలానే నవ్వుతో
తనకు తాను రంగులద్దుకునేవాడు.

నోటిఫికేషన్లన్నీ చిల్లులు పడి
కోర్టు మెట్లెక్కుతుంటే
వీడు ఎన్నిసార్లు గాయపడ్డాడో
ఎన్ని కలలని ఖూనీ చేసుకున్నాడో..?

ఒకటైన వెలుగు దారి దొరక్కపోదా..!
సమాధానం లేని మౌనంతో ఎన్ని
నిద్ర లేని రాత్రులు గడిపాడో..!

చిన్గిన అంగులతో చితికిన బతుకులు...
వాడి లాంటి ఎన్నో గుండెలకు
ఒక యూనిఫామ్ దొరికింది.

ఎప్పుడూ కష్టానికి తగ్గ ఫలితం
అంటుండే వాడు
ఇప్పుడు కష్టం తాలూకు ఫలితమే
పోలీస్ రూపంలో సెల్యూట్ చేసింది...

నిజంగా మాట్లాడాలంటే మొదటిసారి
ఈ చొక్కాలోనే వాడు
గాయాల్ని కప్పిపెట్టుకున్నాడు.

- దండు వెంకట్ రాములు
6303163202

డ్రోన్ సవాల్‌కా జవాబ్ పతంగ్ సే....

మధ్యాహ్నం అవుతుండగా వచ్చాడు వెంకన్న రాగానే భార్యను భోజనం పెట్టమని పురమాయించాడు. ఆ తర్వాత వెళ్ళి కాళ్ళూ, చేతులూ కడుక్కుని వచ్చాడు. డైనింగ్ టేబుల్ మీద అన్ని పెట్టి ఉన్నాయి. కాని వడ్డించాల్సిన, భార్యామణి మాత్రం కనబడలేదు.

'లక్ష్మీ!" గావుకేక పెట్టాడు వెంకన్న.

"అబ్బ ఎందుకరుస్తారు? అన్నీ టేబుల్ మీదే ఉన్నాయి కదా!" అన్నది లక్ష్మి టీవీ చూస్తూ.

"టీవీ చూడకపోతే కొంపలేమీ మునిగిపోవు గాని వచ్చి వడ్డించు!" అన్నాడు వెంకన్న.

"కొంపలు మునిగిపోతున్నాయి కాబట్టే చూస్తున్నా!" అంటూ లక్ష్మి వచ్చి భోజనం వడ్డించింది.

"ఏం చూస్తున్నావు టీవీలో!" ముద్ద నోట్లో పెట్టుకుంటూ అడిగాడు వెంకన్న.

"రైతుల పోరాటం చూస్తున్నానండి! నాకైతే స్వతంత్ర్య పోరాటం చూస్తున్నట్లుంది! ఎంతటి తెగువ! ఎంత సాహసం, ఎంత చాకచక్యం! అదంతా చూస్తుంటే గూస్‌బంప్స్! అంతే!" అన్నది లక్ష్మి.

"ఏమిటీ! రైతుల పోరాటాన్ని తెగ పొగుడుతున్నావు! వారంతా మోడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. తెలుసా!" అన్నాడు వెంకన్న.

"అవును! అందుకే తెగ నచ్చుతున్నారు! మన రైతన్నలు"! అన్నది లక్ష్మి.

"మోడీ అంటే ఎవరనుకున్నావు. విష్ణు అంశ తెలుసా? అంతటి మహానుభావుడికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే చనిపోయాక డైరెక్టుగా రౌరవ నరకంలోనే పడతారు తెలుసా?" అన్నాడు వెంకన్న.

"చనిపోయేదాకా ఆగుతున్నారా? బతికుండగానే టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, ముళ్ళ కంచెలు ఇలాంటివి వాడి రైతన్నలకి నరకం చూపిస్తున్నారు కద! ఐనా శత్రు సైనికుల మీదికి పంపినట్లు రైతన్నలపైకి డ్రోన్స్ పంపుతారా! ఇదెక్కడి అన్యాయం?" తీవ్రంగా అన్నది లక్ష్మి.

"అదే మా మోడీ చాకచక్యం! టెక్నాలజీ వాడటంలో ఆయన్ను మించిన వారు లేరు!" తన నాయకుడి ప్రతిభకు తానే మురిసిపోతూ అన్నాడు వెంకన్న.

"ఆ.. మీ నాయకుడి తెలివితేటలు ఏడ్చినట్లు ఉన్నాయి! మీ లేటేస్ట్ టెక్నాలజీ డ్రోన్‌ను, పాతకాలపు పతంగితో పడగొట్టారు మా రైతన్నలు. అది చూస్తుంటే వీర తెలంగాణ పోరాటంలో వాడిన ఊదరబాంబులు గుర్తొస్తున్నాయి! శ్రమజీవుల తెలివితేటలకు అన్నీ దాసోహం కావల్సిందే!" అన్నది లక్ష్మి.

"సొంత ప్రభుత్వం మీద తిరగబడతారా! ప్రజాస్వామ్యంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం! అది లేకుండా చేసేది పోరాటం కాదు! దొమ్మి! అందుకే వారిని అడ్డుకునటంలో తప్పేం లేదు!" అన్నాడు వెంకన్న.

"ఈ పదేళ్ళలో మీకెప్పుడైనా ప్రజాస్వామ్యం గుర్తు కొచ్చిందా? రైతులో కార్మికులో పోరాటాలు చేస్తున్నప్పుడే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడొచ్చా? ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగితే తప్పా? రైతుల డిమాండ్లపై పరిష్కరించుతామని ప్రకటన ఎందుకు చేయరు? ప్రశ్నించింది! లక్ష్మి.



"రైతుల సమస్యలపై ముగ్గురు కేంద్ర మంత్రులు చర్చలు జరుపుతున్నారు! ఇంకేం గావాలి? అన్నాడు వెంకన్న.

"ఆ తోలుబొమ్మలతో జరిగే చర్చలు ఫలితాలు ఇస్తాయా? మీ మూలవిరాట్టుకి రైతులతో మాట్లాడే తీరిక లేదా! లక్షదీపానికి వెళ్ళొస్తారు! అయోధ్య, అబుదాబులలో రాముల వారి గుళ్ళు ప్రారంభిస్తారు! కాని దేశానికి తిండిపెట్టే రైతన్నలతో మాట్లాడటానికి మాత్రం తీరిక లేదా! ఆయన దేశ ప్రధానా లేక పీఠం వేసుకున్న మఠాధిపతా?" ఘాటుగా ప్రశ్నించింది లక్ష్మి.

వెంకన్న కొంచెం తడబడ్డాడు.

"కొత్తగా తెచ్చిన వ్యవసాయ చట్టాలు రద్దు చేశాము. కనీస మద్దతు ధర గురించి రైతు సమస్యల గురించి మాట్లాడిన స్వామినాథన్‌కి "భారతరత్న" అవార్డు ఇచ్చాము. రైతుల కోసం ఇంతకు మించి ఎవరైనా చేయగలరా?" ఎదురు ప్రశ్నించాడు వెంకన్న.

నజర్

"బ్రహ్మాండంగా చేయవచ్చు! సిద్ధాంతం చెప్పిన స్వామినాథన్‌కు భారతరత్న అవార్డు ఇవ్వటం గొప్ప కాదు. ఆయన చెప్పినట్లు కనీస మద్దతు ధర కల్పిస్తే, అదే వంద భారతరత్నల పెట్టు! అసలు విషయం పక్కన పెట్టి కొసరును పట్టుకుని వేలాడటం వీరికే చేతనవును!" అన్నది లక్ష్మి.

"చట్టం చేయటం అంటే వంట చేయటం కాదు! న్యాయ పరమైన చిక్కులు, ఆర్థిక పరమైన అంశాలు ఎన్ని ఉంటాయి. వాటిని సరిచేసి చట్టాలు చేయాలి! అందుకే టైము పడుతుంది! ఆ మాత్రం ఓపిక పట్టలేరా?" అన్నాడు వెంకన్న.

పెద్దగా పవ్వింది లక్ష్మి!

"వంట చేయటం కన్నా స్పీడుగా చట్టాలు చేసిన మీరేనా ఇట్లా మాట్లాడేది! 44 కార్మిక చట్టాలు ఒక్క దెబ్బతో రద్దు చేసి, లేబర్ కోడ్స్ అంటూ కొత్త చట్టం చేస్తిరి. పాత క్రిమినల్ చట్టాలు బుల్డోజ్ చేసి, న్యాయ సంహిత అంటూ నోరు తిరగని చట్టం తెస్తిరి. మోటార్ వెహికల్ యాక్టు, కొత్త విద్యాచట్టం అంటూ రాష్ట్రాలకు సంబంధించిన అంశాల మీద కూడా మీరే పెత్తనం చేసి, కొత్త చట్టాలు చేసినపుడు టైము కావాలని అన్న వారిని బయటికి గెంటేసి మరీ చట్టాలు చేసిన మీరు, రైతన్న కోసం చట్టం చేయటానికి ఎందుకు సిద్ధం కావటం లేదో చెప్పండి!" అన్నది లక్ష్మి.

"కనీస మద్దతు ధర పెంచితే. ప్రజల మీద భారం పెరుగుతుంది. అందుకే మోడీ ఆలోచిస్తున్నారు!" అన్నాడు వెంకన్న.

"ప్రజల మీద మోడీకి అంత ప్రేమ ఉందా! ఉంటే పెట్రోల్ ధర ఎందుకు పెంచారు? పాల మీద, పెన్సిల్, రబ్బర్, నోట్‌బుక్కుల మీద జీఎస్టీ ఎందుకు వేశారు? ఇలాంటివి చాలా ఉన్నాయి" అన్నది లక్ష్మి.

వెంకన్న ఏదో చెప్పబోయాడు.

"ఆగండి! గతపదేళ్ళలో రూ.లక్ష కోట్ల అప్పు చేశారు! ఇందులో రైతులు, కార్మికుల కోసం ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా? ఇదే కాలంలో అంబానీలు, ఆదానీలు మొ॥ వారు బ్యాంకులకు, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన రూ.12 లక్షల కోట్ల అప్పులు రద్దు చేశారు! అప్పుడెవరినీ అడగలేదు! సలహాలు తీసుకోలేదు! మరిప్పుడు ఆలోచించుతున్నారు! ఇది చాలదా? మీరు రైతుల వైపా, ఆదానీల వైపా అని అర్థం చేసుకోవటానికి" అన్నది లక్ష్మి.

వెంకన్న తల దించుకున్నాడు.

"సరే గాని! భోజనం ఎలా ఉంది!" అడిగింది లక్ష్మి.

"నీ వంటకి పేరు పెట్టగలనా? అద్భుతం!" అన్నాడు వెంకన్న.

"ఆ అద్భుతం నా చేతిది కాదు! ఆరుగాలం శ్రమించిన నా రైతన్నది! ఇది గుర్తు పెట్టుకోండి!" అన్నది లక్ష్మి.

– ఉషా కిరణ్

44 కార్మిక చట్టాలు ఒక్క దెబ్బతో రద్దు చేసి, లేబర్ కోడ్స్ అంటూ కొత్త చట్టం చేస్తిరి. పాత క్రిమినల్ చట్టాలు బుల్డోజ్ చేసి, న్యాయ సంహిత అంటూ నోరు తిరగని చట్టం తెస్తిరి. మోటార్ వెహికల్ యాక్టు, కొత్త విద్యాచట్టం అంటూ రాష్ట్రాలకు సంబంధించిన అంశాల మీద కూడా మీరే పెత్తనం చేసి, కొత్త చట్టాలు చేసినపుడు టైము కావాలని అన్న వారిని బయటికి గెంటేసి మరీ చట్టాలు చేసిన మీరు, రైతన్న కోసం చట్టం చేయటానికి ఎందుకు సిద్ధం కావటం లేదో చెప్పండి!

హరీశ్..క్షమాపణ చెప్పు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సాగునీటిరంగం ప్రాజెక్టుల నిర్మాణంపై హరీశ్‌రావు మొండి వాదనలకు, తొండి వాదనలకు పోకుండా చేసిన తప్పులకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎవరి ఒత్తిడి వల్ల అలా చేశారో సిట్టింగ్ జడ్జి విచారణలో హరీశ్‌రావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చి ఒప్పుకోవాలనీ, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని సూచించారు. సాగునీటిపారుదల రంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం జరిగిన చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. గోదావరి బేసిన్‌లో ప్రాజెక్టుల నిర్మాణంపై ఐదుగురు రిటైర్డ్ ఇంజినీర్లతో ఆనాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఒక కమిటీ వేయగా అది 14 పేజీలతో నివేదిక ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన తప్పులకు క్షమాపణలు చెప్పి సహకరిస్తే హరీశ్‌రావుకు గౌరవం ఉండేదన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్‌ఎస్ సభ్యులు పడరాని పాట్లు పడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్ల విషయంలో జరిగిన అన్యాయం వల్లనే ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం జరిగిందన్నారు. తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిసమయంలో పొన్నం ప్రభాకర్, రాజగోపాల్‌రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, సిరిసిల్ల రాజయ్య, తదితర తెలంగాణ ఎంపీలు పెప్పర్‌స్ప్రే దాడిని తిప్పికొట్టి గట్టిగా మాట్లాడారని గుర్తుచేశారు. ఆ సమయంలో కేసీఆర్ అసలు సభలో ఉన్నాడా? అని ప్రశ్నించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు అడ్డంకులను తొలగించేందుకు మహారాష్ట్ర సీఎంతో అప్పటి సీఎం చర్చించారని తెలిపారు. 2012 లో స్టాండింగ్, కో-ఆర్డినేషన్ కమిటీలను వేశారన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కడితే మహారాష్ట్రకు చెందిన 1850 ఎకరాల పట్టా భూములు, 150 మీటర్ల ఎత్తులో కడితే 1250 ఎకరాలు మాత్రమే ముంపునకు గురయ్యేదని కమిటీ తేల్చి చెప్పిన విషయాలను వివరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం విననిపక్షంలో కనీసం 150 మీటర్ల ఎత్తులోనైనా సరేగానీ తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాజెక్టు కట్టాలనీ, లేనిపక్షంలో అప్పటిదాకా ఖర్చుపెట్టిన డబ్బులన్నీ వృథా అవుతాయని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ రెండు విషయాల్లో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలాగైనా ఒప్పించాలని సీఎం కేసీఆర్‌కు చెప్పినా పెడచెవిన పెట్టారని విమర్శించారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ పుర్రెలో పురుగుపుట్టిందన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్‌కు ఏ దేవుడు కలలోకి వచ్చి చెప్పారో తెలియదని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ వద్ద నిర్మిస్తే నిరుపయోగమని ఐదుగురు ఇంజినీర్ల కమిటీ తేల్చిచెప్పిందన్నారు. ఆ ఐదుగురు ఇంజినీర్లు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వారని గుర్తుచేశారు. అలాంటి వారు ఇచ్చిన రిపోర్టును తొక్కిపెట్టి మామాఅల్లుళ్లు రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టేందుకు, కమీషన్ల కోసం మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టారని ఆరోపించారు. కేసీఆర్, హరీశ్‌రావు కలిసి రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని కాదనీ, అది ఒక కళంకంగా మిగిలిపోయిందని విమర్శించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పాల్సిందిపోయి.. నిస్సిగ్గుగా సభలో నిలబడి మమ్మల్ని ప్రశ్నిస్తారా? ప్రాజెక్టులు నిలువునా పగిలిపోతుంటే క్షమాపణలు చెప్పకుండా ఇంకా వాదిస్తారా? అని నిలదీశారు. కాళేశ్వరం పాపాలకు మీరిద్దరే బాధ్యులని విమర్శించారు. కాగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలను హరీశ్‌రావు తప్పుబట్టడం సరిగాదన్నారు. వారిద్దరి వల్ల చేవెళ్ల, తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు అన్యాయం జరుగుతున్నదనీ, రంగారెడ్డి జిల్లాకు నీళ్ల కోసం ధర్నాలు, దీక్షలు చేసిన సబితా ఇంద్రారెడ్డి అక్క హరీశ్‌రావు మాట్లాడుతుంటే మౌనంగా కూర్చొని సమర్థించటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఆ బడిలో చేరగానే సిలబస్ మారిపోతుందనీ, వాళ్ల ఒత్తిడితో కడియం శ్రీహరి తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడుతున్నారని అన్నారు.

తలాతోక లేని తీర్మానంతో

కులగణన ఎలా చేస్తారు

- చట్టబద్ధత కల్పించాలి
- కాంగ్రెస్ పార్టీది బీసీ వ్యతిరేక విధానం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదనా చారి, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎలా చేస్తారు? ఏ సంస్థ ద్వారా చేయిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని తెలిపారు. బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్‌లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని అన్నారు. ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందనీ, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్‌కు కూడా చట్టబద్ధత కల్పించాలనీ, వారికి ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలని సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, తాడూరి శ్రీనివాస్, రాజారాం యాదవ్, ఆలకుంట్ల హరి, కోల శ్రీనివాస్, ఆర్వీ మహేందర్, విజేందర్ సాగర్, ఏల్చల దత్తాత్రయ, గీతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఎస్ఏకు బ్యారేజీలు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదని ఆయన తెలిపారు. అయితే ప్రాజెక్ట్ వ్యయంలో 60 శాతం నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాసనసభలో సభ్యులకు వివరించారు. ఇదే అంశంపై జరిగిన చర్చలో బీఆర్‌ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో తమకు కూడా పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చే అవకాశం కల్పించి ఉంటే, ప్రజలకు అర్థమయ్యేరీతిలో ప్రాజెక్టుల గురించి వివరించి ఉండేవాళ్లమని అన్నారు. రాష్ట్రానికి నష్టం జరగాలని మాజీ సీఎం కే చంద్రశేఖరరావు ఏనాడూ ఆలోచించలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులపై జరిగిన పలు చర్చల్లో తాను నిశ్శబ్ద శ్రోతగా ఉన్నాననీ, అందువల్ల తనకూ వాటిపై కొంత అవగాహన ఉన్నదని చెప్పారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో 50 శాతం నీటి వాటా వస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. ప్రాజెక్టుల వల్ల పెరిగిన పంట దిగుబడి కండ్లముందే ఉందనీ, అసలు ఏమీ కాలేదని మీరెలా చెప్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకొని, గడచిన 9 ఏండ్లలో రాష్ట్రవ్యాప్తంగా అధికవర్షపాతం నమోదైందనీ, దానివల్ల భూగర్భజలాలతో పాటు సాగు కూడా పెరిగిందని వివరించారు. మేడిగడ్డ పనికిరాదని ఏ నిపుణులూ రిపోర్టు ఇవ్వలేదనీ. అన్నారం, సుందిళ్ల కూడా కూలుతున్నాయని ప్రచారం చేయడం సరికాదని అన్నారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు, పల్లారాజేశ్వర్‌రెడ్డి మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం ఇదే అంశంపై ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, పాయల్ శంకర్, మదన్‌మోహన్ రావు, బీ మధుసూదన్‌రెడ్డి, మందుల సామేల్, డాక్టర్ సంజీవరెడ్డి, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆది శ్రీనివాసులు, గండ్ర సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభను నిరవధికంగా వాయిదా వేశారు.

మనిషిని మనిషికి దగ్గర చేసే సాహిత్యం రావాలి

గొప్ప సమాజం ద్వారానే గొప్ప సాహిత్యం పుట్టుక

- పద్మశ్రీ, మాజీ వీసీ ప్రొ.కొలకలూరి ఇనాక్
- ఘనంగా ముగిసిన తెలుగు సాహిత్య మహాసభ



నవతెలంగాణ-ఓయు

మనిషిని మనిషిగా దగ్గర చేసే సాహిత్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పద్మశ్రీ, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ.కొలకలూరి ఇనాక్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఓయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో మూడ్రోజులు జరిగిన తెలుగు సాహిత్య మహాసభ -2024 ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన ప్రసంగించారు. గొప్ప సమాజం ఉంటే గొప్ప సాహిత్యం సిద్ధిస్తుందని, సాహిత్యం ద్వారా అన్ని రకాల అసమానతలు తొలగి పోతాయని చెప్పారు. సాహిత్యం సమాజానికి వెలుగు ఇవ్వాల్సున్నారు. ఇలాంటి సాహిత్య మహాసభలకు కన్వీనర్‌గా ఉన్న చింతకింది కాశీం ఒక అసాధారణమైన ప్రొఫెసర్ అని ఆచార్య కొలకలూరి ఇనాక్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రావడంలో పాట నిర్వహించిన పాత్ర అద్భుతమని చెప్పారు. గొప్ప సాహిత్యమేదీ అహంకారంతో ఉండదన్నారు.

తెలుగు లిటరరీ కాంగ్రెస్ ఏర్పాటుకు వందేండ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వేదిక కావడం ఎంతో ఆనందంగా ఉందని కన్వీనర్ ప్రొ. సి.కాశీం అన్నారు. సగటు మనిషిని ఆవిష్కరించిన జానపద సాహిత్యంపై ఎంతో పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ఆచార్య జయధీర్ తిరుమలరావు అన్నారు. ఆచార్య సి.కాశీం అధ్యక్షతన జరిగిన పరిశోధనా విపంచి సమావేశంలో జయధీర్ తిరుమలరావు తన పరిశోధనా ప్రయాణాన్ని వివరించారు. ఆనాటి సామాజిక ఉద్యమాలే తన పరిశోధనకు మూల ధాతువును అందించాయని అభిప్రాయపడ్డారు.

తెలుగు లిటరరీ కాంగ్రెస్ భావనను దేశవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందని పులికొండ సుబ్బాచారి అభిప్రాయపడ్డారు. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలను మౌఖిక సాహిత్యంతో జమిలిగా అధ్యయనం చేస్తేనే అది సమగ్రమవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితోనే ఇతర తెలుగు ప్రాంతాలు తమ విసంతృత సాహిత్యాలపై పరిశోధనలు చేస్తున్నాయని డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కమిషన్ ఇచ్చిన చైతన్యంతో 1980లో కాలంలో ఉత్పత్తి కులాల సాహిత్యంపై పరిశోధనలు చేయడం ప్రారంభమైందని డా.సంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అనంతరం దేశంలోని అన్ని తెలుగు శాఖలకు అధ్యక్షులుగా ఉన్న 25 మంది ఆచార్యులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. తెలుగు భాషా సాహిత్యం- గమనం, గమ్యం అనే అంశంపై జరిగిన ఈ సమావేశం తెలుగు సాహిత్య చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆచార్య గుండెడప్పు కనకయ్య మాట్లాడుతూ.. తెలుగు కనుమరుగవుతుందనే మాటలన్నీ అవాస్తవాలని చెబుతూ తెలుగు భాష ఉనికి పట్ల ఒక ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.చింతా గణేష్, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మినారాయణ, ప్రముఖ కవి తొమ్మంగి వేణుగోపాల్ పాల్గొని మహాసభలు జరిగిన విధానాన్ని అభినందించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. పలువురు శ్రమ జీవులను ఘనంగా సన్మానించారు. డిగ్రీ, గురుకుల, జూనియర్ కళాశాలు, పాఠశాలల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు పాల్గొని ఈ సాహిత్య మహాసభలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పులికొండ సుబ్బాచారి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, నిఖిలేశ్వర్, తెలకపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు : సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మేడారం జాతర నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జాతరకు ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారనీ, జాతర ప్రారంభం కాగానే భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేడారానికి వచ్చే ప్రతీ ఒక్కరు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా అమ్మవార్ల దర్శనం పూర్తి చేసుకుని సంతోషంతో తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విస్తృత స్థాయిలో పోలీస్ బందోబస్తును, చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో సుమారు 4,800 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆరు వేల బస్సులను మేడారానికి నడుపుతున్నామనీ, మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18వ నుంచి 26 వరకు బస్సులను నడుపుతున్నామనీ, ఇందుకు దాదాపు 9,000 బస్ డ్రైవర్లను నియమించామని వివరించారు. జాతరలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామనీ, ఇందుకుగాను ప్రత్యేకంగా 4000మంది పారిశుధ్య కార్మికులను నియమించామని తెలిపారు. మేడారాన్ని మొత్తం 8 జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. 5,600 మరుగుదొడ్లను ఏర్పాటు చేయటంతో పాటు వాటి నిర్వహణకు వెయ్యి మందిని నియమించామని తెలిపారు. జాతర సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఏవిధమైన అంతరాయం కలుగకుండా ప్రత్యేకంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. మేడారం గద్దెలను దర్శించుకునే వారికి క్యూ-లైన్ల ఏర్పాటు పూర్తయిందనీ, అక్కడ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జాతర వివరాలను అందించడానికి మేడారంలో ప్రత్యేకంగా మీడియా సెంటర్‌తో పాటు ఫోటో ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జాతరలో ఏవిధమైన ఆహార కల్తీ కాకుండా ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలను పరీక్షించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించామన్నారు. జాతర సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించేందుకు గాను ప్రత్యేకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను హైదరాబాద్ నుంచి నియమిస్తున్నామని వెల్లడించారు. జాతరకు హాజరయ్యే ప్రతీ ఒక్కరు ప్రభుత్వం సూచించే నియమ, నిబంధనలను పాటించి జాతర సజావుగా జరిగేలా సహకరించాలని సీఎస్ విజ్ఞప్తి చేశారు. టెలి కాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, ఎండోమెంట్స్, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ముఖ్య కార్యదర్శులు శ్రీనివాస రాజు, సందీప్ కుమార్ సుల్తానియా, రిజ్వీ, వాణీ ప్రసాద్, , ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, క్రిస్టినా జెడ్ చోంగ్తు, శరత్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హన్మంతరావు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, పంచాయత్ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, ఎక్సైజ్ కమీషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్లు, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, వరంగల్, జిల్లా ఎస్పీలు ములుగు, టూరిజం ఎండీ రమేష్ నాయుడు, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్షన్‌బాయ్ మాట్లాడితే వినాలా?

- హరీశ్‌రావు ప్రసంగంపై మంత్రి కోమటిరెడ్డి
- ఆ మాటల్ని తొలగిస్తాం : స్పీకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'సాగునీటిరంగంపై సభలో కలెక్షన్‌బాయ్ మాట్లాడితే మేం వినాలా?' అంటూ మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ సభ్యులు హరీశ్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎదురుదాడికి దిగారు. సాగునీటిపారుదల రంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ టన్నెల నుంచి 30 టీఎంసీ నీళ్లు కేటాయించారనీ, 2013 వరకు ఎస్‌ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని 2.5 కిలోమీటర్ల మేర తవ్వామని తెలిపారు. మిషన్ల రిపేర్లు, వరదల వల్ల ఆ తర్వాత పనులు ఆగిపోయాయని తెలిపారు. 2013లో సూర్యాపేట బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ..నల్లగొండ జిల్లాలోని ఇద్దరు పొడుగు మంత్రుల వల్ల పని కావడం లేదనీ, తాము అధికారంలోకి వచ్చాక కుర్చీ వేసుకుని సొరంగ మార్గం పనులు చేస్తామని చెప్పిన సంగతిని ప్రస్తావించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లలో 10 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని ఎందుకు పూర్తిచేయలేదని నిలదీశారు.అది పూర్తయితే రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ వచ్చేదికాదనీ, పోతిరెడ్డిపాడు నుంచి ఎక్కువ నీళ్లు తరలించుకుపోయే వీలుండేది కాదని చెప్పారు. నల్లగొండ జిల్లాలో బ్రహ్మణవెల్లెంలలో గల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు రూ.200 కోట్లు ఖర్చుచేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చునన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సీఎం, మంత్రుల చుట్టూ తిరిగినా నిధులు కేటాయించేందుకు వారికి చేతులు రాలేదని విమర్శించారు. పిలాయిపల్లి కాల్వ పనులను రూ.300 కోట్లతో పిలిచిన టెండర్లను గత ప్రభుత్వంలోని ఐదుగురు ఎమ్మెల్యేలు పంచుకున్నారనీ, పనులు పూర్తికాలేదని చెప్పారు. హరీశ్‌రావు కేవలం పోస్ట్‌మ్యాన్ అనీ, కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బుల మూటలను మోసే మనిషి అని విమర్శించారు. కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ మాజీ సీఎం కేసీఆర్‌నే అని ఎద్దేవా చేశారు. మంత్రి వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ సభ్యులు హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్‌గారూ..రోజూ మంత్రి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. శాసనసభలో ఆరోపణలు చేయడం తగదన్నారు. ఆ మాటల్ని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు. మంత్రి వ్యాఖ్యలను విత్‌డ్రా చేస్తున్నట్టు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

వందేండ్ల ప్రాజెక్టు మూడేండ్లలోనే కుంగింది

(మొదటిపేజీ తరువాయి)

అవినీతివల్లే మేడిగడ్డ దెబ్బతిందని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడా ఇంత అవినీతి జరగలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర నీటిపారుదల రంగంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సర్కారు శాసనసభలో శ్వేతపత్రాన్ని శనివారం ప్రవేశపెట్టింది. ఉదయం సభ ప్రారంభమైన కాగానే నీటిపారుదల శాఖ మంత్రి ప్రసంగిస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తలపెట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా కుంగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన అంశంలో నిమిషం నిడివి గల వీడియోను అసెంబ్లీలో విడుదల చేయడంతోపాటూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభమైన సభలో మంత్రి ఉత్తమ్ దాదాపు గంటా 45 నిమిషాలపాటు పీపీటీ చూపిస్తూనే శ్వేతపత్రంపై మాట్లాడారు కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ ఎంతో ముఖ్యమైంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ద్వారా గత ప్రభుత్వం 19 లక్షల ఎకరాలకు నీరిచ్చే ఆలోచన చేసింది. కుంగిన బ్యారేజీ పిల్లర్ 20 కింద నుంచి పైవరకు పగుళ్లను వీడియో ద్వారా శాసనసభ్యులు, రాష్ట్ర ప్రజలకు చూపించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిపై మంత్రి నిప్పులుచెరిగారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఇంతటి అవినీతి ఎక్కడా లేదు

మేడిగడ్డ కీలక బ్యారేజీ అని మంత్రి చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ)తో మాట్లాడుతున్నాం. స్వతంత్ర భారతంలో సాగునీటి రంగంలో ఇంత పెద్ద అవినీతి ఎక్కడా జరగలేదు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌నే సభ ముందు పెట్టాం. "మీరు తప్పుకుంటే బాగు చేస్తాం. కట్టింది మీరే, ఈ పరిస్థితి కారణమే మీరు.. ఇంకా మీకు అర్హత ఉందా?" అని ప్రశ్నించారు. ప్రాజెక్టులో నాణ్యతా లోపం ఉందని ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చింది. ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ఎక్కడా పరిశీలన జరగలేదు. కాగ్ రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని' మంత్రి స్పష్టం చేశారు.గత ప్రభుత్వ నిర్వాహకం, అవినీతి కారణంగా మేడిగడ్డ ఈస్థితిలో ఉంది..రూ.1800 కోట్లతో టెండర్లు పిలిచారు.ఆ తర్వాత అంచనా వ్యయం రూ.4500 కోట్లకు తీసుకెళ్లారు..అంటే ఎంత అవినీతి జరిగిందో అర్థమవుతున్నది. స్వతంత్ర భారతదేశంలో ఈ తరహా అవినీతి జరగలేదు. ఇకపై జరగబోయేది లేదు..గత ఏడాది అక్టోబరు 21న మేడిగడ్డ కుంగితే..మేం అధికారంలోకి వచ్చేవరకు ఏ ఒక్కరోజు కూడా మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయంపై స్పందించలేదు..ప్రాజెక్టులపై సలహాలు, సూచనలు ఇచ్చే అధికారం నేషనల్ డ్యామ సేఫ్టీ అథారిటీకి ఉంది. ప్రణాళిక, పర్యవేక్షణ లోపం, కారణంగానే మేడిగడ్డ దెబ్బతిందని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్యానించారు.

అన్నారం బ్యారేజ్‌లోనూ లీకేజీ..

అన్నారం బ్యారేజ్‌లో శుక్రవారం (16.2.) నుంచి లీక్ మొదలైంది. ఈ బ్యారేజ్ కూడా కుంగేలా ఉంది. ఎన్‌డీఎస్‌ఏ అధికారులను కూడా పిలిపించాం. బ్యారేజ్‌లో నీటిని కొంతమేర ఖాళీ చేయాలని ఎన్‌డీఎస్‌ఏ అధికారులు సూచించినట్టు తెలిపారు. అన్నారం బ్యారేజీకి కూడా ప్రమాదం ఉందని ఎన్‌డీఎస్‌ఏ అధికారులు చెప్పారన్నారు.

కాళేశ్వరం ఆర్థికంగా నిరుపయోగం

కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆర్థికంగా పూర్తిగా నిరుపయోగమని మంత్రి చెప్పారు. 2019 జూన్ 19న కేసీఆర్ బ్యారేజ్‌ను ప్రారంభించారనీ, ప్రారంభించినప్పటి నుంచి నిర్వాహణ పట్టించుకోలేదు. రాష్ట్ర అవసరాలకు మొత్తం 160 మిలియన్ యూనిట్లు కరెంటు అవసరమైతే, ఒక్క కాళేశ్వరానికికే 203 మిలియన్ యూనిట్లు కావాలి. కరెంట్ ఖర్చే ఏడాదికి రూ.10,374 కోట్లు అవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.81వేల కోట్లకు సీడబ్ల్యూసీ ఆమోదం ఇచ్చిందనీ, కానీ రూ.1.47 లక్షల కోట్లకు వ్యయం పెరిగింది. ఇవాల్టి లెక్కల ప్రకారం ప్రాజెక్ట్ పూర్తికి రూ.2 లక్షల కోట్లు అవసరం. ప్రతీ రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే అని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు లబ్ధి చేశారని కాగ్ నివేదిక తప్పుబట్టిందని చెప్పారు.

మల్లన్న సాగర్‌పై

ఎలాంటి సర్వే చేయకుండానే మల్లన్నసాగర్ నిర్మించారు. చిన్నపాటి ప్రకంపనలు వచ్చినా మల్లన్నసాగర్‌కు ప్రమాదమే. ఆ పరిధిలోని ప్రజలకు ప్రమాదం ఉందని కాగ్ హెచ్చరించింది. నిజాంసాగర్ నిర్మించి వందేండ్లయినా పటిష్ఠంగానే ఉంది. మన సాగునీటి అవసరాలు సాగర్, శ్రీరాంసాగర్‌తో తీరుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్ట్ మన విద్యుత్ అవసరాలను తీరుస్తుందని మంత్రి వివరించారు.

బాధ్యులను వదలం

మీరు తప్పుకుంటే బాగు చేస్తామంటున్నారు..కట్టింది మీరే..ఈ పరిస్థితికి కారణమే మీరు..ఇంకా మీకు అర్హత ఉందా ? అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులో నాణ్యతా లోపం ఉందని ఎన్డీఎస్ఏ కూడా చెప్పింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎక్కడా పరిశీలన జరగలేదు..కాగ్ రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని మంత్రి చెప్పారు.

కృష్ణాజలాల్లోనూ అన్యాయం

తెలంగాణకు న్యాయపరంగా కృష్ణానదీ జలాల్లో 68 శాతం వాటా రావాల్సి ఉందనీ, కానీ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒప్పుకున్నది కేవలం 38 శాతం నీటికేనని మంత్రి చెప్పారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించేందుకు బీఆర్‌ఎస్ సర్కారు ఒప్పుకుంది. తెలంగాణకు 290 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్ర ప్రభుత్వానిఇ బీఆర్‌ఎస్ లిఖిత పూర్వకంగా అంగీకరించింది గత ప్రభుత్వం ఏపీకి 512 టీఎంసీల పంపిణీకి సంతకాలు చేసిందనీ, కృష్ణా జలాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే తెలంగాణకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా జరగలేదని వ్యాఖ్యానించారు

'రవాణా'లో భారీగా బదిలీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రవాణాశాఖలో భారీగా బదిలీలు జరిగాయి. సుదీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఒకేసారి 150 మంది మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్లు (ఎమ్‌వీఐ), 23 మంది ప్రాంతీయ రవాణా అధికారులు (ఆర్టీఓ), ఏడుగురు డీటీసీలను బదిలీ చేశారు. అందరికీ వేర్వేరుగా బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఉద్యోగులు తక్షణం విధుల్లో చేరాలని ఆదేశించారు.

శ్వేతపత్రం.. సత్యదూరం

- తప్పులు చేయలే భయపడం
- చేసినట్టు నిరూపిస్తే చర్యలకు సిద్ధం
- ప్రభుత్వం మీది ఏ విచారణ అయినా చేసుకోండి
- మేడిగడ్డలో పునరుద్ధరణ పనులు చేయండి : బీఆర్‌ఎస్ సభ్యులు టీ. హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటిపారుదల రంగంపై ప్రవేశపెట్టిన శ్వేతపత్రం సత్యదూరంగా ఉందనీ, సభ్యులకు ఇచ్చిన పుస్తకం తప్పుల తడకగా ఉందని బీఆర్‌ఎస్ సభ్యులు తన్నీరు హరీశ్‌రావు చెప్పారు. తాము తప్పు చేయలేదనీ, భయపడే సమస్యే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం మీదనీ, ఏ విచారణ అయినా చేసుకోండి అని సవాల్ విసిరారు. తప్పుచేసినట్టు తేలితే చర్యలు తీసుకోవచ్చునన్నారు. శనివారం అసెంబ్లీలో నీటిపారుదల రంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. తన ప్రసంగానికి మంత్రులు, సీఎం అడ్డుతగలటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో మధ్యమధ్యలో అంతరాయం కలుగకుండా చూడాలని స్పీకర్‌ను చేతులెత్తి వేడుకున్నారు. శ్వేతపత్రంలో అన్నీ అబద్ధాలే ఉన్నాయన్నారు. మంత్రి చెప్పినట్టు మిడ్‌మానేరు ఉమ్మడి రాష్ట్రంలో పూర్తికాలేదనీ, తమ ప్రభుత్వం వచ్చాక రూ.775 కోట్లు వెచ్చించి పూర్తిచేశామని చెప్పారు. ప్రాజెక్టుల ఖర్చు, ఆయకట్టుపై ఒక్కో పేజీలో ఒక్కో విధంగా చెప్పారని విమర్శించారు. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్‌పై కేంద్రానికి తాము ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు. కేఆర్ఎంబీకి అప్పగించాలని గెజిట్ ఇస్తే తాము సవాల్ చేయలేదని పేర్కొనడం సరిగాదనీ, దాన్ని వ్యతిరేకిస్తూ అపెక్స్ కౌన్సిల్‌కు రిఫర్ చేయాలని చెప్పామని తెలిపారు. మంత్రి చెప్పినట్టుగా కేఆర్ఎమ్‌బీకి ప్రాజెక్టులను తాము అప్పగించలేదన్నారు. 50:50 రేషియో కోసం తాము కొట్లాడలేదని చెప్పడం శుద్ధ అబద్ధమని చెప్పారు. రాష్ట్ర విభజన నుంచి కోరుతూనే ఉన్నామనీ, న్యాయమైన వాటా కోసం ట్రిబ్యునల్ వేయాలని డిమాండ్ చేస్తూనే వచ్చామని వివరించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నాలుగు సార్లు శంకుస్థాపన చేయడం దేశ చరిత్రలో ఎక్కడా లేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టుకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వడాన్ని సైతం కాగ్ తప్పుపట్టిన విషయాన్ని ఎత్తిచూపారు. ఆ ప్రాజెక్టు కోసం కేసీఆర్ సబ్‌కమిటీ వేశారనీ, అందులో తుమ్మల నాగేశ్వరరావు కూడా ఉన్నారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టును మార్చాలనుకోలేదనీ, ఏడేండ్లలో ఎలాంటి ప్రాజెక్టు అనుమతులను సాధించలేదని విమర్శించారు. దానికి జాతీయ హోదా ఇవ్వాలని పట్టుబట్టిన విషయాన్ని ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు సాధ్యంకాదనీ, ఖర్చు వృథా చేసుకోవద్దని అప్పటి మహారాష్ట్ర సీఎం ఏపీ సీఎంకు లేఖరాశారని గుర్తుచేశారు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, ఏపీలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ కనీసం అగ్రిమెంట్ కూడా పూర్తిచేయలేకపోయిన విషయాన్ని ఎత్తిచూపారు. మహారాష్ట్రతో ఒప్పందంలో చేసుకోవడంలో విఫలమైనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జలాశయాలు కట్టే సామర్థ్యం ఆ ప్రాంతంలో లేదని సీడబ్ల్యూసీ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో బీడుభూములు దర్శనమిచ్చేవనీ, నీటి ఘోస, వివక్ష, ఆర్థిక దోపిడీని ప్రశ్నిస్తూ పాటలు రాయని కవి లేడని చెప్పారు. గద్దర్, అందెశ్రీ, జయరాజు పాడిన పాటలను వినిపించారు. ఉమ్మడిపాలనలో పొలాలకు నీళ్లు రాలేదు..మా పాలనలో పొలాలకు నీళ్లు అందాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద తక్కువ ఆయకట్టు వచ్చిందని తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందాయని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రిపోర్టులోనే ఉందన్నారు. ఒక ప్రాజెక్టు కింద ఆయకట్టు స్థిరీకరణకు కొన్నేండ్లు పడుతుందని చెబుతూ..ఎస్సారెస్పీ, నాగార్జునసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, దేవాదుల ప్రాజెక్టుల కింది ఆయకట్టు గురించి వివరించారు. కాగ్ నివేదిక మీద కాంగ్రెస్ మాట్లాడితే సెల్ఫ్ గోల్ చేసుకోవడమేనని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి కింద ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు అందించేలా పనులు మొదలు పెట్టామన్నారు.

మేడిగడ్డపై కావాలనే తాత్సారం

మేడిగడ్డ బ్యారేజ్‌కు కావాలనే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. మొత్తం కూలేదాకా వేచిచూసి రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉందనే అనుమానం కలుగుతున్నదని చెప్పారు. అలా చేయకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేయాలని డిమాండ్ చేశారు. తప్పులు ఎవరు చేసి శిక్ష వేస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనూ కడెం ప్రాజెక్టు మొదటి ఫిల్లింగ్‌కే కొట్టుకుపోయిందనీ, దేవాదుల పైపులు పటాకుల్లా పేలాయనీ, సింగూర్ డ్యామ్, ఎల్లంపల్లి, పుట్టంగండి గేట్లు, డయాఫ్రమ్‌లు కొట్టుకువడం, పైపులు పగిలిపోవడం వంటి విషయాలను ప్రస్తావించారు. మిషన్ కాకతీయ వల్ల 15 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందనీ, భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. పదేండ్ల తమ పాలనలో మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ కింద, 17.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు క్రియేట్ చేశామన్నారు. 31.50 లక్షల ఎకరాలు స్థిరీకరణ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 35 పనులు మంజూరు చేస్తే ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తికాలేదని విమర్శించారు. తెలంగాణ కృష్ణా నది నుంచి 299 టీఎంసీలు కాదు..600 టీఎంసీలు తెచ్చుకునే అవకాశముందని చెప్పారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,400	▲	110
22 క్యారెట్లు	57,200	▲	100
కిలో వెండి	78,000	▲	1000



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	124
రిటైల్ (లైవ్)	రూ.	146
స్కిన్‌తో	రూ.	212
స్కిన్‌లెస్	రూ.	241

బీఏసీ నిర్ణయాలకు అనుగుణంగానే సభ..

- అసెంబ్లీని తప్పుదోవపట్టించిన బీఆర్ఎస్...
- శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సభా వ్యవహారాల కమిటీ (బీఏసీ)లో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగానే అసెంబ్లీ సమావేశాలు కొనసాగాయని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అనేక విషయాల్లో సభను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిందని ఆయన విమర్శించారు. అసెంబ్లీ నిరవధిక వాయిదా అనంతరం శనివారం రాత్రి ఆయన అక్కడి కమిటీ హాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పార్టీల వారీగా సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించామని చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు 8.43 గంటలు, బీఆర్ఎస్ 8.41 గంటలు, బీజేపీ 3.48 గంటలు, ఎంఐఎం సభ్యులు 5 గంటలు, సీపీఐ సభ్యుడు 2.55 గంటలపాటు వివిధ అంశాలపై ప్రసంగించారని వివరించారు. శాసన మండలిలో 11.05 గంటలపాటు కార్యకలాపాలు కొనసాగాయని ఆయన వెల్లడించారు. కృష్ణా జలాలకు సంబంధించి సీఎం రేవంత్ గానీ, మంత్రులుగానీ కేఆర్ఎంబీ అధికారులను ఎప్పుడూ కలవలేదని శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయినా మాజీ సీఎం కేసీఆర్ నల్లగొండ సభలో తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని విమర్శించారు. ఆయన అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి విలువైన సూచనలు, సలహాలను ఇస్తారని తాము భావించామని అన్నారు. నల్లగొండ సభకు వెళ్లిన కేసీఆర్‌కు అసెంబ్లీకి రావటానికి వచ్చిన ఇబ్బందేంటని ప్రశ్నించారు.

ఁసీఎం రేవంత్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మేడిగడ్డ సభకు వెళితే.. ఆయన పరుష పదజాలంతో దూషించటం శోచనీయమని అన్నారు. కేసీఆర్ వ్యవహారశైలి ఇలాగే ఉంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదంటూ హెచ్చరించారు. తమ పార్టీ మాత్రం కచ్చితంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదికనుబట్టి పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ఎంతటి అవినీతికి పాల్పడిందనే విషయం బట్టబయలైందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని వివిధ రంగాల పరిస్థితిని తెలిపేందుకే శ్వేతపత్రాలను విడుదల చేశామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుల ప్రసంగాలను తాము అడ్డుకోలేదనీ, వారు సత్యదూరమైన మాటలు మాట్లాడితే సవరించామని చెప్పారు. కేఆర్ఎంబీపై చర్చలో పాల్గొనకుండా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పారిపోయారంటూ ఎద్దేవా చేశారు. నిపుణుల సూచన తర్వాతే మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లకు మరమ్మతులు చేపడతామని వివరించారు. విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ... 40 ఏండ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తోన్న కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా తెలంగాణ పునర్ నిర్మాణంలో ప్రధాన పాత్రను పోషించాలనీ, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

70 కేజీల కేక్‌తో సంబురాలు

- తెలంగాణ భవన్‌లో ఘనంగా కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదినోత్సవాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు 70 కిలోల కేకును కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పత్రాలు, వికలాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. తలసాని సాయి నిర్మాణంలో బందూక్ లక్ష్మణ్ దర్శకత్వంలో రూపొందించిన 'అతడే ఒక చరిత్ర' డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాతలను కేటీఆర్ అభినందించారు.

బహ్రెయిన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు బహ్రెయిన్‌లోని అందాలస్ గార్డెన్ లో జరిగాయి. ఈ మేరకు ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలిపారు. అక్కడి సభ్యులంతా కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు చెన్నమనేని రాజేందర్, ఉత్కం కిరణ్ గౌడ్, చిలుకూరి రాజలింగం, మరుపాక దేవయ్య, మారం పల్లి తరుణ్, తిప్పారవేణి శ్రీనివాస్, వల్లపు రవీందర్ తదితరులు హాజరయ్యారు.

కేసీఆర్‌కు గవర్నర్ శుభాకాంక్షలు

బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు గవర్నర్ తమిళిసై సౌందరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రతినిధి తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం, శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం లేఖ అందజేశారు.

బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో వేడుకలు

ప్రతిపక్ష నేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఎమ్మెల్యేలు శనివారం బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

హరీశ్..ఆత్మసాక్షి ఉంటే రాజీనామా చేయండి

- మంత్రి జూపల్లి సవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హరీశ్‌రావుకు వంద శాతం నిజాయితీ ఉన్నా, ఆత్మసాక్షి ఉన్నా వెంటనే రాజీనామా చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. శనివారం శాసనసభలో సాగునీటిరంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా ట్రిబ్యునల్ అవార్డు నీళ్లను పంచుతుందని ఉందన్నారు. 299 టీఎంసీలకు ఒప్పుకోవడానికి కేసీఆర్‌కు ఎవరు అధికారం ఇచ్చారనీ, ఏం కొంపలు మునిగిపోతున్నాయని అంగీకరిస్తూ సంతకం చేశారని నిలదీశారు. గతంలో కర్నాటక ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఎస్-బ్లాక్ ప్రకారం అలాట్‌మెంట్ చేస్తారని తేల్చిచెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫండమెంట్ తప్పులు చేస్తూ తెలంగాణకు తీరని అన్యాయం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా అవినీతి జరగలేదని హరీశ్‌రావు చెప్పడం సబబు కాదన్నారు. అవినీతి జరిగిందో లేదో ఆత్మసాక్షిగా చెప్పాలని ప్రశ్నించారు. నీటిపారుదల రంగంలో రూ.1.8 లక్షల కోట్లతో 300 టెండర్లు పిలిచారనీ, ప్రతి టెండర్‌దారుడూ ఒక శాతం, అంత కంటె తక్కువ లెస్‌కే ఎలా కాంట్రాక్టులు పొందారని ప్రశ్నించారు. కల్వకుర్తి-నంద్యాల హైవే రోడ్డు పనులు 38 శాతం లెస్‌తో జరుగుతున్నాయనీ, ఇక్కడ ఒక శాతం లెస్‌కే ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ విషయంలో లోగుట్టు పెరుమాండ్లకే ఎరుక అన్నట్టుగా మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావుకే అంతా తెలుసని అన్నారు. అవినీతి జరగలేదని రుజువు చేయాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సమాధానం చెప్పకుండా ఎలా తప్పించుకుంటారని నిలదీశారు. రాజీనామా చేస్తానని హరీశ్‌రావు గట్టిగా చెప్పినంత మాత్రాన అబద్దాలు నిజాలు కావన్నారు.

రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు పూర్తి

- నివాళులు అర్పించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య భర్త, కవి.. నవ్య ప్రింటింగ్ ప్రెస్ యజమాని రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు స్వగ్రామంలో శనివారం ముగిశాయి. ఆయన అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందిన విషయం విదితమే. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని నేరడలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు రామకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సందర్శించి నివాళులర్పించారు. వామపక్ష ఉద్యమంలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని నిలిచిన నాయకులు రామకృష్ణారెడ్డి అని కొనియాడారు. అనంతరం రామకృష్ణారెడ్డి భార్య సంధ్యను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు బండి రమేష్, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, కాంగ్రెస్ నాయకుడు దుబ్బాక నర్సింహ్మారెడ్డి, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సుభద్ర, ఏపీ రాష్ట్ర నాయకులు పద్మ, సీపీఐన్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, గోవర్ధన్, చిట్టిపాక వెంకటేశ్వర్లు, అనురాధ, అమర్, మధు, సాగర్ ఉన్నారు.

రామకృష్ణారెడ్డి గొప్ప ప్రగతిశీల వాది..
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు

ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య భర్త, కవి, నవ్య ప్రింటింగ్ ప్రెస్ యజమాని రామకృష్ణారెడ్డి గొప్ప ప్రగతిశీల వాదని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతి అభ్యుదయ శక్తులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్నీ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వామపక్ష ఉద్యమంలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని నిలిచిన నాయకులు రామకృష్ణారెడ్డి అని నున్నా ఈ సందర్భంగా గుర్తుచేశారు.


ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల ఆత్మహత్య

నవతెలంగాణ- కీసర

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటన మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్థానికు లు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని ఆర్‌ఎల్‌నగర్ కాలనీలో నివసించే రాగుల సురేష్ కుమార్(45) రాగుల సంధ్య(40) భార్యాభర్తలు. సురేష్ కుమార్ కీసర మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో మొబైల్ షాప్ నడుపుతున్నాడు. వారికి ఇద్దరు పిల్లలున్నారు. క్రెడిట్ కార్డు బిల్లు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ క్రమంలో సురేష్‌కుమార్ ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయాడు. సంధ్య విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు కీసర సీఐ వెంకటయ్య తెలిపారు.

వాటర్ సంపులో పడి.. ఇద్దరు చిన్నారుల మృతి

- బాలాజీనగర్‌లో విషాదం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీ నగర్‌లో ఇద్దరు చిన్నారులు నీటి సంపులో పడి మృతి చెందడంతో విషాదం చోటుచేసుకుంది. ఏనుమాముల పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తాండూరుకు చెందిన కరుణం బలేశ్వరి, రవికుమార్ దంపతులు.. తమ పిల్లలు శౌర్య తేజ (4), తేజస్విని(2)తో కలిసి మేడారం జాతర సందర్శన కోసం శుక్రవారం బయలుదేరారు. ప్రయాణంలో అలసిపోవడంతో బాలేశ్వరి తన కుటుంబంతో సహా శుక్రవారం సాయంత్రం తన తల్లి గారి ఊరైన బాలాజీ నగర్‌కు చేరుకున్నారు. ప్రయాణంతో అలిసిపోయిన దంపతులు నిద్రపోయా రు. కాగా, శనివారం మేడారం జాతరకు వెళ్లవలసి ఉండగా తల్లిదండ్రులు నిద్రలేచి చూడగా పిల్లలు కనిపించకపోవడంతో అంతా వెతికి చుట్టుపక్కల వారిని అడిగారు. చివరకు ఇంటి ముందున్న నీటి సంపులో చూడగా పిల్లలిద్దరూ విగత జీవులుగా కనిపించడంతో వారి రోదనలు మిన్నంటాయి. తల్లిదండ్రులిద్దరూ గాఢ నిద్రలో ఉండి పిల్లలను ఎవరూ పట్టించుకోవడంతో వారు ఆడుకుంటూ సంపులో పడినట్టుగా స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. కాగా, సమాచారం అందుకున్న ఏనుమాముల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారుల మృతదేహాలను బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.

మహిళా వికలాంగుల సాధికారత కోసం ఉద్యమం

మార్చి 23,24 తేదీల్లో రాష్ట్ర సదస్సు

- ఈ నెల 21-28 వరకు ఎన్‌పీఆర్‌డీ వార్షికోత్సవ వారోత్సవాలు
- వాడవాడల్లో జెండా ఆవిష్కరణలు, రక్తదాన శిబిరాలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా వికలాంగుల సాధికారత, విద్యా స్వయం ఉపాధి, ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య తెలిపారు. మార్చి 23,24తేదీల్లో హైదరాబాద్ లో మహిళా వికలాంగుల తొలి సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లోని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యక్షులు జెర్కొని రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ మహిళా వికలాంగుల స్థితిగతులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించే లక్ష్యంతో 1975 నుంచి ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నదని గుర్తు చేశారు. మహిళలు, మహిళా వికలాంగులపై వేధింపులు, లైంగిక దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్న అంశాలను అమలు చేయటం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది మహిళా వికలాంగులున్నారని తెలిపారు. ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందం పత్రంలోని ఆర్టికల్ 3,6లలో మహిళా వికలాంగుల హక్కులు పొందుపరచినా అమలు కావటం లేదని పేర్కొన్నారు. మహిళా వికలాంగుల్లో వివాహం కానీ వారి సంఖ్య సాధారణ మహిళలతో పోల్చితే నాలుగు రెట్లు అధికంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతి అనే సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైందని గుర్తు చేశారు. మహిళా మానసిక వికలాంగులు 70శాతం లైంగిక దూరాక్రమణకు గురవుతున్నారన్నారు. గృహహింస చట్టంలోని సెక్షన్ 3(బి),(డి)మహిళా వికలాంగులు వినియోగించుకోవడం లేదని తెలిపారు. వారి హక్కులు, రక్షణ కోసం ఎన్‌పీఆర్‌డీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. మహిళా వికలాంగులపై వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులను వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. పెండ్లి కానీ మహిళా వికలాంగులకు ప్రభుత్వమే హోమ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్‌డీ ఏర్పడి 14ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 21నుంచి 28వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ నెల 21న అన్ని వాడల్లో సంఘం జెండాలు ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం, రక్త దాన శిబిరాలు, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పి బాలేశ్వర్, జె దశరథ్, వి ఉపేందర్, రాష్ట్ర కమిటి సభ్యులు కె లలిత, ఎ భుజంగరెడ్డి, ఎ లింగయ్య, ఎ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో రిగ్గింగ్‌కు నిరసనగా ప్రతిపక్షంలో కూర్చోవాలని పీటీఐ నిర్ణయం

ఇస్లామాబాద్: ఇటీవల జరిగిన పాకిస్తాన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించినా పార్లమెంట్‌లో ప్రతిపక్షంలో కూర్చోవాలని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో జరిగిన రిగ్గింగ్‌కు నిరసనగా పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆ పార్టీ నాయకులు అలీ సయిఫ్ రాత్రి ప్రకటించారు. "ఒక వేళ ఓట్లు, సీట్లను తారుమారు చేయకుంటే మా పార్టీకి కనీసం 180 స్థానాలొచ్చి ఉండేవి. మమ్మల్ని మోసం చేశారు. అందుకే ప్రతిపక్షంలో కూర్చో వాలని నిర్ణయించాం" అని తెలిపారు. ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నా యని ఆరోపిస్తూ పిటిఐ దేశవ్యాప్త నిరసనలు కూడా ప్రారంభించింది.

పంజాబ్ ముఖ్యమంత్రిగా నవాజ్ షరీఫ్ కుమార్తె ?

మరోవైపు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పరచడానికి చేతులు కలిపిన పిఎంఎల్-ఎన్, పిపి మధ్య శుక్రవారం జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈ రెండు పార్టీలు కలిసి నవాజ్ షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తన సోదరుడు షెహబాజ్ కోసం ప్రధానమంత్రి పదవిని రికార్డు స్థాయిలో నాలుగోసారి త్యాగం చేసినందుకు నవాజ్ షరీఫ్‌కు పాకిస్తాన్ సైన్యం రెండు ఆఫర్లు ఇచ్చింది. మంత్రివర్గంలో ముఖ్యమైన పదవిని తీసుకోవాలని లేదా నవాజ్ షరీఫ్ కుమార్తె మర్యాం నవాజ్‌కు పంజాబ్ ముఖ్యమంత్రి పదవి తీసుకోవాలని ఆఫర్ ఇచ్చింది. ఇదే జరిగితే పాకిస్తాన్‌లో తొలి మహిళా ముఖ్యమంత్రిగా మర్యాం నవాజ్ రికార్డు సృష్టిస్తారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సెల్, ల్యాప్‌టాప్ దొంగల ముఠా అరెస్టు

రూ.10 లక్షల విలువైన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం : రైల్వే ఎస్పీ షేక్ సలీమా

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల చోరీకి పాల్పడుతున్న దొంగల ముఠాను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.10 లక్షల విలువైన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనపర్చుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ షేక్ సలీమా శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక టీమ్ పోలీసులు శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్.1లో నిలుచున్న రైలులో అనుమానాస్పద స్థితిలో ప్రయాణిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

వారిని విచారించగా.. తరచుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లను, ల్యాప్‌టాప్‌లను, ఇతర విలువైన వస్తువులను కాజేసే దొంగల ముఠాగా తేలింది. దీంతో చైతన్య, రిజ్వాన్, పాటిల్, బాలు, మాణిక్యం, రాజు అనే ఈ ఆరుగురు దొంగల ముఠాను అరెస్ట్ చేశారు. వీరి దగ్గరి నుంచి 67 సెల్‌ఫోన్లు, ఒక విలువైన ల్యాప్‌టాప్‌తో పాటు రూ.10 వేల నగదును స్వాధీనపర్చుకున్నారు. నెమ్మదిగా కదులుతున్న రైలులో ఫుట్‌పాత్‌పై నిలబడి సెల్‌ఫోన్ మాట్లాడుతున్నవారిని దాడి చేసి, వారు కింద పడిపోగానే సెల్‌ఫోన్లు లాక్కొని పారిపోవటం ఈ దొంగల ముఠా నేర విధానమని ఎస్పీ సలీమా తెలిపారు.

అలాగే, సికింద్రాబాద్ రైళ్లలో కొద్ది దూరం ప్రయాణిస్తు అమాయకంగా కనిపించే ప్రయాణికుల నుంచి కూడా వీరు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను లాక్కోవటం, ఎత్తుకుపోవటం ఈ ముఠా మరొక నేర విధానమని ఆమె వివరించారు. మొత్తమ్మీద, గతేడాది కాలంగా ఈ ముఠా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను కేంద్రంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నదని తెలిపారు. ఇలాంటి ముఠాల పట్ల ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలనీ, ఫుట్‌పాత్‌లపై నిల్చొని సెల్‌ఫోన్లను మాట్లాడవద్దని ఆమె ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఈ దొంగల ముఠా మహారాష్ట్రకు చెందినవారు.

సరళాసాగర్‌ను రెండో రామేశ్వరరావు నిర్మించారు

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సరళాసాగర్ ప్రాజెక్టు నిర్మించింది వనపర్తి రాజులు, నిజాం రాజులు కాదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. పూర్వం వనపర్తి సంస్థానాన్ని పరిపాలించిన రాజుల్లో ఒకడైన రెండోవ రామేశ్వరరావు కాలంలో సరళాదేవి పేరు మీదుగా ఒక చెరువులా నిర్మించారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని నిర్మాణం కోసం ఆయన ఇంజినీర్లను అమెరికాలోని కాలిఫోర్నియాకు పంపించి అధ్యయనం చేసిన తర్వాత శంకరమ్మపేటలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టారని తెలిపారు.

రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు ఎవరు కట్టించ్రో కూడా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రికి తెలి యక పోవడం విచారకరమని పేర్కొన్నారు. శాసనసభ సాక్షిగా అబద్దాలు ప్రచారం చేయడం మంత్రులకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్న అవగాహనకు ఇది నిదర్శనమని ఎద్దేవా చేశారు.

ప్రాజెక్టులకు అప్పులే ఆధారం

- బడ్జెట్ నుంచి తక్కువ రుణాలే దిక్కు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చుకోవడం రకరకాల్లో పద్దతుల్లో జరుగుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకలా, ఆ తర్వాత మరోలా సాగింది. అంటే 2014 కు ముందు రాష్ట్ర బడ్జెట్ నుంచి సాగునీటి ప్రాజెక్టులకు అధికంగా కేటాయించేవారు. ఇప్పుడది తక్కువైంది. ఎక్కువగా అప్పుల ద్వారా ఇస్తున్నారు. బడ్జెట్ నుంచి నిధుల శాతం వాటా ప్రాజెక్టులకు 100 శాతం నుంచి 47 శాతానికి తగ్గింది. అలాగే. రుణాల నుంచి నిధుల శాతం వాటా 2014లో సున్నా శాతం నుంచి 39 శాతానికి పెరిగింది. భారీ ప్రాజెక్టులకు అధికంగా నిధులు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. గత పదేండ్ల కాలంలో భారీ ప్రాజెక్టులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారు. వాటి ప్రయోజనంతోపాటు మూల ధన వ్యయం కూడా ఎక్కువే . ప్రధాన , మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు పెరగ్గా, మధ్యతరహా, చిన్న నీటి వనరుల ప్రాజెక్టులకు తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన సమాచారం ప్రకారం 2014, జూన్ ఒకటి వరకు బడ్జెట్ ద్వారా భారీ ప్రాజెక్టుకు 81.4 శాతం , మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5.3 శాతం, మైనర్ ఇరిగేషన్‌కు 8.5 శాతం, ఇతరాలకు 4.9 శాతంగా ఉండేది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో భారీ నీటిపారుదలకు 58.1 శాతం, మీడియం 1.5 శాతం, మైనర్ ఇరిగేషన్‌కు 34.1 శతం, ఇతరాలకు 6.4 శాతం నిధులిచ్చారు. ఇదిలావుండగా ఇవే నిధులు 2024-24 ఏడాదిలో భారీ ప్రాజెక్టులకు రూ.73.0 శాతం, మధ్యతరహా ప్రాజెక్టులకు 3.3 శాతం, మైనర్‌కు -8.41 శాతం, ఇతరాలకు -17.98 శాతం నిధులు కేటాయించారు.

భారీ ప్రాజెక్టులకు నిధుల వివరాలు(రూ.కోట్లల్లో)

ఏడాది	బడ్జెట్	రుణం	మొత్తం	శాతం రాష్ట్రంవాటా	శాతం లోన్‌షేర్
2014 వరకు	45,827	0	45,827	100	0
2014-15	4506	0	4506	100	0
2015-16	6346	0	6348	100	0
2016-17	11275	484	11760	96	4
2017-18	10988	10802	21790	50	50
2018-19	7822	21938	29760	26	74
2019-20	8375	14531	22906	37	63
2020-21	6976	10754	17731	39	61
2021-22	12,025	16697	28722	42	58
2022-23	7724	8883	16627	47	53
2023-24	8473	0	8473	-	-
2014-24	84,532	84,090	1,68,623	50	50
మొత్తం 2024	1,30,359	84,090	2,14,450	61	39

లిక్కర్ స్కాంకు ఆధ్యులు వైసీపీ, బీఆర్ఎస్ నాయకులు

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లిక్కర్ స్కాం ఆధ్యులు వైసిపి, బిఆర్ఎస్ నాయకులని, కానీ వారు మాత్రం జైల్లో ఉండరని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. శనివారం ఏపి, తెలంగాణ భవన్ వద్ద నారాయణ మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్- బిజెపికి సయోధ్య ఉందని, అందుకే కవిత అరెస్టు కాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు సిబిఐతో విచారణ ఎందుకు జరపలేదో బిజెపి నేతలు సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం కెసిఆర్‌ను కాపాడేందుకే సిబిఐతో విచారణ అంశాన్ని బిజెపి తెరమీదకు తీసుకొస్తుందని ఆరోపించారు.

కాళేశ్వరం అవినీతి బయటకు తీసుకొచ్చే ఉద్దేశ్యం బిజెపికి లేదని అన్నారు. అలాగే, ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నామని, రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేసేందుకే ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా మోడీ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు ఏవీ అమలు కావడం లేదని, అదానికి ఇచ్చిన గ్యారెంటీ మాత్రమే అమలు అయిందని తెలిపారు. మోడీ మళ్ళీ గెలిస్తే రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తారని, సెక్యులరిజం ఉండదని విమర్శించారు. కేజ్రీవాల్ వంటి నాయకులను సిబిఐ, ఇడి సంస్థలను ప్రయోగించి హింసిస్తున్నారని దుయ్యబట్టారు. రూ.100 కోట్ల అవినీతి ఆరోపణలు ఉంటేనే సిసోడియాను జైల్లో వేసిన మోడీ, వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్న జగన్ ను ఎందుకు వదిలేశారని విమర్శించారు. ధరల పెరుగుదల, ఉద్యోగాల కల్పన, రైతుల స్థితిగతులపై బిజెపి జాతీయ సమ్మేళనంలో చర్చిస్తారా? అని ప్రశ్నించారు. ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఓడిపోతారనే భయంతోనే రామ జపం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు రైతులు ఆందోళనలో ఉంటే మరోవైపు మోడీ దేవాలయాలు ప్రారంభిస్తూ పల్లకి సేవలో ఉన్నారని దుయ్యబట్టారు.

యాదయ్యకు నివాళులు



నవతెలంగాణ- నాగోల్

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అగ్నికి ఆహుతైన తెలంగాణ అమరవీరుడు కీ.శే. సిరిపురం యాదయ్య జయంతిని వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని కొత్తపేట సరూర్ నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, బేర బాల కిషన్, దయాకర్, రాఘవేంద్ర గుప్తా, అరవింద్ కుమార్, టీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ, సీఐలను కలిసిన సురేంద్రనాథ్ యాదవ్



నవతెలంగాణ- నాగోల్

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ పోలీస్‌స్టేషన్ సీఐ పరశురాములను బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ నాగోలు డివిజన్‌లోని ఆయా కాలనీలలో గస్తీని పెంచాలన్నారు. చైన్‌స్నాచింగ్ చోరీలను, యువత చెడు అలవాట్లకు లోన్ కాకుండా అరికట్టాలని కోరారు.



'థియేటర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ - ఎల్బీనగర్

సినియా థియేటర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అన్నారు. తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలో సంపూర్ణ సుష్మ థియేటర్‌లో మేనేజర్స్ కార్మికులతో కలిసి సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లారావుతో కలిసి శనివారం ఎల్లయ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా థియేటర్ల కార్మికులకు కనీస వేతనం రూ. 26,000, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి సంస్థ ఐడి కార్డు ఇవ్వాలని కోరారు. క్రమం తప్పకుండా ఇంక్రిమెంట్ బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లేబర్ హాలిడేస్, వీక్లీ ఆఫ్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా తదితర అంశాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ థియేటర్లో కనీసం ఆరుగురు ప్రొజెక్టర్ ఆపరేటర్లు నియమించాలి కోరారు. మల్టీప్లెక్స్ థియేటర్లో ఒక షిఫ్ట్‌కు ఇద్దరు చొప్పున ఆపరేటర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ థియేటర్ మేనేజర్ గోపాల్, సంపూర్ణ థియేటర్ మేనేజర్ హనుమంతరావు, వెంకటేష్ మహేష్ రాజు, యూసఫ్, ఈశ్వర్, భాను, జంగయ్య బాధూర్, శ్రీకాంత్, మురళి, ప్రకాష్, నవీన్, రాజు, వెంకట్, అప్పారావు, నందు, వెంకటయ్య పాల్గొన్నారు.

గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ - సంతోష్ నగర్

గుడిసెవాసులందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఛాయాదేవి అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గ ఐఎస్‌సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మొహమ్మద్ అధ్యక్షతన శనివారం నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నియోజకవర్గ గుడిసెవాసులకు ఇండ్ల పట్టాలు, మౌలిక సదుపాయాలు, భోగస్ సొసైటీలపై కఠిన చర్యలు, సింగరేణికాలనీ రౌద్రీ సొసైటీ అక్రమ కట్టడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఛాయాదేవి మాట్లాడుతూ సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, సరళ దేవి, ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు. వారికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఆధార్, ఓటర్, ఐడీ, రేషన్‌కార్డు ఇతర సంబంధిత ఆధారాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, అమలు చేయలేదని విస్మరించారు.

2007లో మాజీ సీఎం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సింగరేణి కాలనీలో బాంబే కోటర్స్ 56 బిల్డింగులు 1792 ఇండ్లు నిర్మించి ఇచ్చారని చేశారు. పరిశుభ్రత, పరిరక్షణ, డ్రైనేజీ వ్యవస్థ గందరగోళం ఉందన్నారు. సింగరేణి కాలనీలో రౌద్రి సొసైటీ వారు చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, సీపీఐ హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి కమటం యాదగిరి, సీపీఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్, సీపీఐ హైదరాబాద్ ఎక్స్‌క్యూటివ్ మెంబర్ యస్. చంద్రమోహన్, నాయకులు అమీన, రూప్సింగ్, అంజయ్య, వర్య.దశరథ్ నాయక్, నర్సింగ్, రాజు, పాండు, విక్రమ్, సద్దాం, వంశీ, చందు నాయక్, కేస్య నాయక్, దశరథ్నాయక్, రేణుక, విజయ్, నాగరాజ్, చంద్రయ్య, వెంకటేష్, యాదయ్య, భారతి, కమిళీ, మహబూబ్, జబ్బర్, లతీఫ్, కార్తిక్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ నగర్‌ను రెగ్యులరైజ్ చేయాలి'

నవతెలంగాణ - చైతన్యపురి

ఎన్టీఆర్ నగర్‌ను రెగ్యులరైజ్ చేయాలని ప్రోగ్రెసివ్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 ఏండ్లుగా ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటున్న కానీ ప్రభుత్వాలు రెగ్యులజేషన్ సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో మాజీ సీఎం కేసీఆర్ ఎన్టీఆర్ నగర్‌కు వచ్చి 45 రోజుల్లోనే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్టీఆర్ నగర్ రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని అధికార కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి సోమేశ్వరరావు, ప్రతినిధులు పాల్గొన్నారు.



వేడుక బ్యాంకెట్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో డాక్టర్ రాం ప్రసాద్, డాక్టర్ ఎంఎస్ రాజు ఏర్పాటు చేసిన వేడుక బ్యాంకెట్ హాల్, రక్షిత హీరో షోరూంను శనివారం కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ దయానంద్ గుప్త, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, శంకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు కరుణానిధి, వేముల నర్సింహ, సినీ నటులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు లబ్ది : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - నాగోల్

సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌కు చెందిన రహేనే సుల్తానాకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఒక లక్ష రూపాయల విలువ గల చెక్కు మంజూరు అయింది. ఈ మేరకు ఎమ్మెల్యే ఆ చెక్కును బాధిత అన్న మహ్మద్ కలీల్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, బంటి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికితీయాలి'



నవతెలంగాణ-హస్తినాపురం

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీయాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్‌లోని వేద ప్రైవేటు పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంకల్పు శుక్లా మాట్లాడుతూ సుమారు 50 రకాల ప్రాజెక్టులను సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దీపా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణ రాయబారం ఘట్టం

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ సహాయ సహకారంతో ఆర్కేపురం డివిజన్ అల్కాపురిలోని రోడ్ నెంబర్ 11లో శృంగేరి శంకరమఠంలో ఆదివారం శ్రీకృష్ణ రాయబారం ఘట్టం ఉంటుందని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణుడిగా నారాయణస్వామి, దుర్యోధనుడుగా బాల నాగేశ్వరరావు, కర్ణుడిగా మల్లాది వెంకటరమణ, వి.కర్ణుడిగా రామ్మోహన్రావు, విదురుడిగా పొత్తూరి సుబ్బారావు, ధృతరాష్ట్రుడిగా నర్సింగరావు, గాంధారిగా సావిత్రి, భీష్ముడిగా రామచంద్రరావు, ద్రోణుడిగా లింగారెడ్డి, అశ్వద్ధామగా పులిగడ్డ మంగపతిరావు తారాగణంలో ఈ ఘట్ట ఉంటుందని తెలిపారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘట్టాన్ని వీక్షించాలని కోరారు.

అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న

- ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా



నవతెలంగాణ - చైతన్యపురి

అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి కాచం సత్యనారాయణ గుప్తా జన్మదినం సందర్భంగా చైతన్యపురిలో ఇండియన్ రెడ్ క్రాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసినవారు అవుతామని అన్నారు. అనంతరం కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, కాచం సాయి, రాంనరేష్, పరమేష్, దాము మహేందర్ యాదవ్, చిన్న గౌడ్, వీ3 న్యూస్ సభ్యులు, కాచం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లోని ఫణిగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఏటా నిర్వహించే జాతర ఏర్పాట్లను కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నది ఒడ్డున ఉన్న సుమారు 1000 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏటా నిర్వహించే జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇనిస్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ ఇనిస్పెక్టర్ రత్న సాయి, రామ్‌కి ఇంచార్జ్ రవి, జవాన్ గణేష్ రెడ్డి, జాతర నిర్వాహకులు కృష్ణారెడ్డి, ప్రభు, రాకేష్, బీజేపీ నాయకులు కమాల్ జి, గోపీనాథ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను స్థానిక కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఉయ్యాల నవీన్ గౌడ్ శనివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు.

'అంకుర' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





నవతెలంగాణ- సీటీబ్యూరో

నాగోల్ ఆనంద్ నగర్‌లోని పేజీ స్కూల్లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు అంకుర హాస్పిటల్ కో ఫౌండర్, అంకుర హాస్పిటల్ ఎల్బీనగర్ బ్రాంచ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టీ. శ్రీనిధి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆరోగ్య విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న కాలంతో పాటు రోగాలు రకరకాలుగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. వాటిని తట్టుకోవడానికి పిల్లలు సిద్ధంగా ఉండాలంటే ఆటలు, శారీరక శ్రమ, సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. పిల్లలు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. పిల్లలు తీసుకునే ఆహారంలో పోషకాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మా హాస్పిటల్ నందు ఈ కార్డు తీసుకొని వచ్చిన విద్యార్థులకు 50 శాతం స్పీచ్ థెరపీ, 30శాతం డిస్కౌంట్ అన్ పీడియాట్రిక్ ఇన్వెస్టిగేషన్‌లో రాయితీ ఇవ్వబడుతుందన్నారు. మొదటిసారి వచ్చిన వారికి ప్రిడియాటిక్ కన్సల్టేషన్ ఒకటి ఫ్రీగా అందిస్తున్నామన్నారు. అనంతరం పిల్లలకు వైద్య పరీక్షలు చేసి సలహాలు, సూచనలు చేశారు. పేజీ స్కూల్ చైర్మన్ నవీన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ప్రస్తుతం సంపాదించిన సంపాదనలో వైద్యానికి అధిక శాతం ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, డాక్టర్లు నవ్య, అజయ్ కులకర్ణి, జైహిర్, మార్కెటింగ్ సిబ్బంది మహిపాల్ రెడ్డి, నాగరాజు, రవితేజ, శ్రీకాంత్, శిల్ప, సునీత, పార్వతి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని జీఎస్‌ఆర్ ఆసుపత్రిలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామా స్వప్న సురేందర్ రెడ్డి, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, కుర్మగూడ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు ఆమంచి లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్ నగర్

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి మూడుగుళ్ల చౌరస్తాలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎంసీ ఫ్లోర్ లీడర్ సుర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, బద్రమోని రమేష్, శ్రీనివాస్ రాజ్, ఆర్ తూఫాన్ రెడ్డి, పి.సంతోష్ కుమార్, పి.మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, సుభాష్, పరమేష్, జ్యోతి, రాధా, పరిమిల, రమేష్, హరి, మల్లేష్, ప్రసూన్, శ్రీకర్, నవీన్, భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

సంతోష్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీని టవాస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట కేసీఆర్ జన్మదినం సందర్భంగా 2021లో నాటిన మొక్క.. నేడు చెట్టుగా మారిందని గుర్తుచేసుకున్నారు. ఆయన వెంట స్థానికులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.





నవతెలంగాణ - మీర్‌పేట్

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ లలిత నగర్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జటవాత్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రాజాక్, నాయకులు దీప్ లాల్ చౌహన్, సిద్దాల అంజయ్య, సునీతా బాల్ రాజ్, నాగరాజు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



బంగారు షాపు చోరీ నిందితుల అరెస్ట్



నవతెలంగాణ -సంతోష్ నగర్

బంగారు నగల షాపులో పట్టపగలే చోరీ చేసిన ముగ్గురు నిందితులను 16 గంటల్లోనే అరెస్ట్ చేశారు. సైదాబాద్‌లోని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ దారావత్ జానకి వివరాలు వెల్లడించారు. ముంబైకి చెందిన నజీమ్ అజీజ్ కోటాడియా, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన షౌకత్ రైనీ(రాపిడో రైడర్), వారిస్‌లు రాపిడో రైడర్లుగా పనిచేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి, ఈజీగా డబ్బులు సంపాదించాలనే దురాశతో ఈ ముగ్గురు కలిసి అక్బర్బాగ్ చౌరస్తాలోని కిస్వా జ్యూవెలర్స్ షాపులో బుధవారం మధ్యాహ్నం చోరీకి పాల్పడ్డారు. నజీమ్ అజీజ్ కోటాడియా కత్తితో షాజీ ఉర్ రెహ్మాన్ పై దాడిచేసి, నగలతో ఉడాయించారు. గాయపడ్డ షాజీ ఉర్ రెహ్మాన్ తండ్రి ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. నిందితులు తమ ద్విచక్ర వాహనాలపై అబిడ్స్ లోని తాజ్ హోటల్‌కు చేరుకొని, అక్కడే వాహనాలు పార్కింగ్ చేసి సికింద్రాబాద్ వైపు వెళ్లారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.24లక్షలు విలువజేసే 330. 84 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చాదర్‌ఘాట్ క్రైం పోలీసులను డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు, సౌత్-ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ జి. మనోహర్, మలక్ పేట్ డివిజన్ ఏసీపీ శ్యామ్ సుందర్, సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇనిస్పెక్టర్ సైదాబాబు, చాదర్ ఘాట్ ఇనిస్పెక్టర్ ప్రకాశ్ రెడ్డి, డీఐ సంజీవ్ పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తాం

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలోని 14 వార్డు రామకృష్ణ నగర్ కాలనీ లో మున్సిపాలిటీ నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు చైర్మెన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు . ప్రజలకు అవసరమున్న చోట మున్సిపల్ నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు . కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైన్ షాపు ముందు ధర్నా



నవతెలంగాణ-బోడుప్పల్

జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లా డుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్వీ అపార్టుమెంట్ అనుకోని ఉన్న ప్రాంతాల్లో సిందురా వైన్ షాపు ను ఏర్పాటు చేశారని దాని వలన అక్కడ నివాసం ఉంటున్న ప్రజలతో పాటు అటుగా వెళ్ళే విద్యార్థులకు, ప్రయాణికులకు కూడా ఇబ్బందులు వస్తాయన్నారు. దీనిపై అధికారులు మరోసారి పునారాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్ నాయకులు హరీష్, రాజు, సాయి కాలనీ వాసులు సౌజన్య, శ్రీలత, మానస, చందన, శంకర్ రెడ్డి, కళ్యాణ్, పరమేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడండి

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-శామీర్ పేట:

రక్తదానం చేసి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడాలని రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ కంటం కృష్ణారెడ్డి అన్నారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలియబాద్ మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని ఆయన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అలియబద్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శామీర్ పేట, ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, వైయస్ గౌడ్, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, మజీద్ పూర్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు సరసం ఆశోక్ రెడ్డి, మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నేమురి విష్ణువర్ధన్ గౌడ్, టి. భిక్షపతి, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత జిల్లా శంకర్ గుప్తా మృతి


- ఘనంగా నివాళులర్పించిన నాయకులు



నవతెలంగాణ-నేరేడ్ మెట్:

మల్కాజిగిరి నియోజక వర్గం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరి శ్రీ జిల్లా శంకర్ గుప్తా అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మరణించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మల్కాజ్గిరి నియోజక వర్గానికి చెందిన నాయ కులు పార్టీలక తీతంగా నివాళులర్పించారు. శనివారం నాయకులు మృతుడి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిని నరసిం హ గౌడ్, చిట్టిబాబు, చిత్రాల సంతోష్ సాగర్, పితాని సత్యనారా యణ, నరేష్ ముదిరాజ్, రియాజ్, రవీందర్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అభయ హస్తం 6 గ్యారెంటీలను ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర స్థలం వరకు సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (సంత్ స్వామి) సైకిల్ యాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐ, పిఆర్ కమిషనర్ హన్మంతరావు ప్రత్యేక సంచికను, ఐ పిఆర్ జెడీలు జగన్, శ్రీనివాస్, డిడీలు మధుసూదన్, హష్మీ తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతి రెండేళ్లకో సారి జరిగే మేడారం జాతరకు తప్పకుండా సైకిల్ యాత్ర చేస్తున్నానని గౌరీశంకర్ వెల్లడించారు. మానవత్వంతో ఆలోచించే ప్రజా ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు పరచడానికి పూనుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టుల సహకారంతో తాను ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నానన్నారు. మేడారం సైకిల్ యాత్ర విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) తదితరులను కలిసి వివరించినట్లు గౌరీశంకర్ తెలిపారు. ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (సంత్ స్వామి) కోరారు.

శానిటేషన్ కార్మికుల కోసం చేపడుతున్న పథకాలపై సమీక్ష

- వివిధ విషయాలను నేరుగా కార్మికులను అడిగి తెలుసుకున్న చెర్మెన్
- జీహెచ్ఎంసీని సందర్శించిన జాతీయ సఫాయి కర్మచారి చైర్మెన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల కోసం చేపడుతున్న పథకాల అమలును జాతీయ కర్మచారి చైర్మెన్ వెంకటేషన్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ వివిధ విభాగాలలో శానిటేషన్ వర్కర్స్, సఫాయి కర్మచారి అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా శానిటేషన్ వర్కర్స్‌కు ప్రభుత్వం అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ఏడుగురు సభ్యులతో గ్రూప్ ఏర్పాటు చేసినట్లు ఒక్కొక్క గ్రూప్‌కు ఒక లీడర్ ఏర్పాటు చేసినట్లు 3 గ్రూపులకు ఒక ఎస్.ఎఫ్.ఏ ఉంటారని నిర్థీత వ్యవధిలో వేతనం చెల్లిస్తున్నమన్నారు. ఉదయం 5 నుండి 6 గంటల వరకు హాజరు కావడానికి సమయం ఇచ్చినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే రూ.8 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వేంకటేశన్ మాట్లాడుతూ మీ కోసం మీ సమస్యల పరిష్కారానికి వచ్చినట్లు తెలిపారు. చైర్మెన్ కార్మికులతో ఈ.ఎస్.ఐ నంబర్ తెలుసా అని అడిగారు. కొందరు లేదని చెప్పడంతో కమిషనర్ కలుగజేసుకుని కార్మికుల ఐ.డీ కార్డులోనే నెంబర్ ఉంటుందని వివరించారు. మీరు ఎవరి కైనా లంచం ఇస్తున్నారా అని చైర్మన్ అడుగగా ఇవ్వడం లేదని కార్మికులు తెలిపారు. ఈ.ఎస్.ఐ కార్డుతో హాస్పిటల్ కు వెళితే ఈ.ఎస్.ఐ నంబర్ చూపిస్తే ట్రీట్మెంట్ చేస్తారని కమిషనర్ వివరించారు.

మెడికల్ క్యాంపు ఎన్ని రోజుల కొకసారి ఏర్పాటు చేస్తున్నారంటూ చైర్మన్ కార్మికులకు అడిగారు గత సంవత్సరం ఏర్పాటు చేసినట్లు కార్మికులు తెలిపారు. బస్తీ దవాఖానల్లో మూడు నెలల కొకసారి క్యాన్సర్ పై ప్రతి సర్కిల్‌లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ వివరించారు. ఇప్పటి వరకు 5 వేల మందికి చెక్అప్ చేసినట్లు కమిషనర్ వివరిం చారు. ఈ ఎస్ ఐ నంబర్ తెలియ జేస్తూ కార్మికుల ఫోన్ నెంబర్ కు పంపాలని చైర్మన్ కమిషనర్‌ను కోరగా రెండు రోజుల్లో మెసేజ్ పంపించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నెలకు ఎన్ని రోజులు పనిచేస్తున్నారని చైర్మన్ అడుగుగా 24 నుండి 26 రోజులు పని చేస్తున్నామని కార్మికులు తెలిపారు. కార్మికులకు యూనిఫాం ఇస్తున్నారా అని అడిగారు. సంవత్సరానికి ఒక బ్యాగ్ కిట్ లో రెయిన్ కోర్టు, సబ్బులు, మాస్కులు, గ్లౌస్ లు బ్యాగ్ కిట్ లో ఇస్తున్నరని కార్మికులు చైర్మన్‌కు తెలిపారు. లీడర్లు గాని ఎస్.ఎఫ్. ఏలుగాని లైంగిక వేధింపులకు గురి చేస్తే ఎవ్వరికీ తెలియజేస్తారన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ ఆఫీస్‌లో మహిళా అధికా రులు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళకు అవగాహన కోసం నోటీసు బోర్డులపై మొబైల్, ఫోన్ నెం బర్‌లు ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. చదువుకున్న వారికి ఎస్.ఎఫ్.ఏ, లేదా ఆఫీస్ డ్యూటీ ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా కార్మికులు చాలా దూరం నుండి వస్తున్నామని, ఉదయం 6 గంటల వరకు రాని పక్షంలో గైర్హాజరు వేస్తున్నారని, అందుకు కార్మికులకు వేతనాలు కూడా ఎక్కువ రావడం లేదని చైర్మన్‌కు వివరించారు. కార్మికులకు అవసరం అయినప్పుడు ప్రైవేట్ లోన్లు ఎక్కువ వడ్డీ తో తీసుకుంటున్నారని, తక్కువ వడ్డీతో కార్మికులకు రుణాలు ఇప్పించాలని కోరారు. సఫాయి కర్మచారి అసోసియేషన్ ప్రతినిధులు బి.ఓ.టి టాయిలెట్ శుభ్రత కాంట్రాక్ట్ ఇవ్వడం లేదని అంతేకాకుండా సులభ్ కాంట్రాక్ట్ కూడా ఇవ్వాలని, అట్టి కాంట్రాక్ట్ రీ-కాల్ చేసి మేత కానీ కార్మికులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని చైర్మన్ ను కోరారు. అంతేకాకుండా జాతీయ మేతకాని వాల్మీకి స్మశాన వాటిక నిర్మాణానికి 79 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ రోనాల్డ్ రోస్, అడిషనల్ కమిషనర్లు ఉపేందర్ రెడ్డి, సరోజ, జోనల్ కమిషనర్లు వెంకటేష్ దోత్రె, అభిలాష అభినవ్, వెంకన్న, రవి కిరణ్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబు, ఎస్.బీ.ఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన సర్వే తీర్మానం హర్షనీయం



నవతెలంగాణ-నేరేడ్ మెట్:

తెలంగాణ అంతటా సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం హర్షనీయమని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్య క్షుడు, కంటెస్టెంట్ కార్పొరేటర్ మోమిన్ బాషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన జరిపేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా శనివారం ఆయన జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలదండతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసన సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే సేవలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జవహర్ నగర్

రోజువారి పనికి వెళ్తున్నానని ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దొబ్బల లక్ష్మయ్య తన కుటుంబంతో సహా యాప్రాల్ లో నివాసముంటున్నాడు. అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారని, కొడుకు శ్రీకాంత్, (20) వృత్తి రీత్యా సెంట్రింగ్ పని చేస్తున్నాడని తెలిపారు. శుక్రవారం ఉదయం పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన అతను రాత్రి వరకు ఇంటికి రాలేదు. అతనికి ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్ వస్తుందని, చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికిన ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉప్పల్ ఆర్టీవోగా ఎన్.వాణి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల ఆర్టీవో ఎన్ వాణి నియమితులు అయ్యారు. కామారెడ్డిలో విధులు నిర్వహిస్తున్న ఎన్ వాణి. బదిలీ లలో భాగంగా ఉప్పల్‌కి బదిలీ అయ్యారు. ఉప్పల ఆర్టీవోగా నిధులు విధులు నిర్వహి స్తున్న పుల్లెంల రవీందర్ గౌడ్ నాగోల్ ఆర్టీవోగా బదిలీ అయ్యారు.

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జవహర్ నగర్

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కులగణన చేపట్టాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఆమోదింపజేసిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నీహారిక గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన నిర్ణయం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్



నవతెలంగాణ-మేడ్చల్

బీసీ కుల గణన చేపడతామని రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టి సభ ఏకగ్రీవ ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ పిలుపుమేరకు శుక్రవారం మేడ్చల్ పారిశ్రామిక వాడలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ కుల గణన చేపడుతామని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా నాయకులు ఆర్.మల్లారెడ్డి,యాటవెళ్లి హన్మంత్ రెడ్డి,మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నడికొప్పు శంకర్,మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మున్సిపల్ అడహక్ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్ గౌడ్,భూషణం,బిపిటి రాజు,సల్ల వెంకటేష్, పంజగారి ఆంజనేయులు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై అసెంబ్లీ తీర్మానం పట్ల హర్షం





నవతెలంగాణ- కాప్రా

సైనిక్ పురి చౌరస్తాలో పూలే విగ్రహానికి, ఇసిఐఎల్ చౌరస్తాలో పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేడ్చల్ జిల్లా యస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, అంజిరెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ శేషు, సీనియర్ నాయకులు ధనపాల్ రెడ్డి, బాజీ బాషా, ఆడెపు శ్రీనివాస్, నాగరాజు ,తోటకూర శ్రీకాంత్, రాజు, పెద్ది నాగరాజు ,యాదగిరి, శ్యామ్, షాబుద్దీన్ అమీన్ బాషా ,శ్రీకాంత్, టిల్లు, విటల్, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో సంబరాలు

రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-కీసర

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. కీసర మండలం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధు లు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి ,కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం ప్రతాప్ సింగారంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలతో పాటు అధికారులు, మేడ్చల్ నియోజవర్గం, ఉప్పల్ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కేకుకట్ చేసి, శాలువాలతో, గజమాలలతో సత్కరించారు. కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు



తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిది : మాజీ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ ది ప్రత్యేక ముద్ర ఉందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టారన్నారు.

మేయర్ వెంకట్ రెడ్డి ఔదార్యం...

అనంతరం అనారోగ్య కారణంగా కుడి కాలు కోల్పోయిన మాట్ల క్రాంతి కుమార్, భార్య రేణుక పిల్లలు మౌనిక,మానస లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనో ధైర్యం కల్పించడంతో పాటు కుటుంబం ఆర్థికంగా నిలదక్కుకునే విధంగా చిరు వ్యాపారం ప్రారంభించుకోవడానికి అవసరమైన నగదు రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున సహకారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పాటు అవసరమైన అన్ని సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన సందర్భంగా డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాధిక చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి కేసీఆర్‌కి లాంగ్ లివ్ కేసీఆర్ అంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బండారి నీలం రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, సీనియర్ నాయకులు షేర్ మణెమ్మ బేతాళ బాలరాజు మహిళా అధ్యక్షురాలు శిరీష రెడ్డి, రమాదేవి, దుర్గా సత్తమ్మ సింగారపు మనమ్మ పద్మ, లక్ష్మీనారాయణ, మురళి పంతులు రమేష్ చారి తదితరులు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదినం

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవ వేడుకలు నాచారం వైజయంతి టాకీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-2లో కేకు కట్టింగ్ చేసి సంబరాలు చేసుకున్న స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈసందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ కేసీఆర్ పుట్టినరోజు పార్టీ శ్రేణులతో కార్యకర్తలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ విద్యార్థి, విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధు ముదిరాజ్, వసంతరావు, మల్లేష్, చారి , బాలయ్య గౌడ్, రమేష్, శివాజీ, నర్సింహా, కోటిరెడ్డి, బాల్ నర్సింహా, బోదాసు రవి, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, టిల్లు, నవీన్, నరేష్, నర్సింహా, భీషేర్, వెంకన్న, కిషోర్, రాజ్ కుమార్, భూపాల్ రెడ్డి, ఆర్ కె రెడ్డి, అజయ్, కుమార్, జయపాల్, సాయి కుమార్, రామకృష్ణ, నరేందర్, అనిల్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు జ్యోతి, భవాని తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి, బాణాసంచార కాల్చి సంబరాలు చేసుకున్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ అధ్యక్షులు పాలే నర్సింగ్ రావు ,ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య నాయకులు అందరూ కలిసి మొక్కలు నాటి, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు లాంగ్ లీవ్ ,లాంగ్ లీవ్ , కేసిఆర్ అని నాదాలతో చిల్కానగర్ చౌరస్తా హెూరెత్తించారు.

కేసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీఆర్టీయూ ఆటో యూనియన్ మున్సిపల్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలోమన్నె గోపాల్, మీరిదొడ్డి శ్రీనివాస్,బండమీది రాజు,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ 70వ జయంతి వేడుకలు.

నవతెలంగాణ-జవహర్ నగర్

మాజీ సీఎం కేసీఆర్ 70వ జయంతి వేడుకలను ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదర్శ వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు బాల్ రెడ్డి, రాహుల్ కదం, అనుగుతల నాగరాజు, పాల్గొన్నారు.

వికలాంగుల కాలనీలో బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో

కేసీఆర్ జన్మదినం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా వికలాంగుల కాలనీ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ మహేందర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఎం మంజుల, రవి, ఉపాధ్యక్షులు దివాకర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కే.కిషోర్, టీవీ. శ్రీను, కే. వెంకటేష్ కిరణ్ బాలస్వామి, సురేష్, బాల మురళి, భాగ్యలక్ష్మి, మానస, లావణ్య, గీత, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ శనివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరి కిరణ్ ఆకుల, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి నాగిరెడ్డి, కోశాధికారిగా బి విజయభాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్సుగా ఎస్.చందు, వినోద్ కుమార్, పి.రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజిరెడ్డి, ఎన్ జగదీష్. ఎస్డి అప్సర్. కే శ్రీనివాస్. సంతోషి. బి రవి ఎన్నికయ్యారు.

9

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన ఇతర పార్టీల నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఆకర్షణీయ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 23వ డివిజన్‌కు చెందిన నాయకులు మందాలపు రమేష్, గోలి శ్రీనివాసరావు, వెంకట్రావు వారి మిత్రమండలి, 22వ డివిజన్ నుంచి మురళి వివిధ డివిజన్ నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కమ్యూనిస్టుగా జీవించడం గొప్ప



సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ సభ్యత్వ పునరుద్ధరణ సమావేశం శనివారం షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా, సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూర్జువా పార్టీలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్య వస్తాయని, ఆయా పార్టీల నాయకులు ఇన్సూరెన్స్ పేరు చెప్పి సభ్యత్వం చెప్పిస్తాయని అన్నారు. కానీ సీపీఐ పార్టీ మాత్రం ఎలాంటి ఆశలు చూపకుండా కచ్చితంగా లేవి కట్టితేనే సభ్యత్వం ఇస్తుందని అలాంటి నియమ నిబద్ధత కలిగి సభ్యత్వం తీసుకోవడం చాలా గొప్ప అని అలాంటి పార్టీ కార్యకర్తలుగా కొనసాగడం గర్వ పడాల్సిన విషయమని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీజేపీ మతం దేవుడు పేరు తప్ప నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని కానీ, ప్రజలకు భారమవుతున్న టాక్స్‌ను తగ్గిస్తామని కానీ, ఉద్యోగం కల్పిస్తామని కానీ చెప్పకుండా కేవలం రాముడు, మతం పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తీసివేసి, సనాతన ధర్మం పేరిట ప్రజలను బానిసలుగా చూసే ప్రమాదం పొంచి ఉందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడానికి సీపీఐ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము, శాఖ సభ్యులు జార్జ్, సుంకిరెడ్డి, నర్సింహారెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, గురప్ప, కరుణాకర్, శేఖర్, సత్తిరెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్ బస్తీలో ఆగని భూఆక్రమణలు

- అసోసియేషన్ పేరుతో స్థలాలు స్వాహా
- 13 ఎకరాల భూములు కబ్జా పట్టించుకోని సంబంధిత అధికారులు, స్థానికుల ఆగ్రహం
- కబ్జా చేసి, అమ్మేస్తున్న స్థానిక నాయకులు ఇదేమిటని అడిగే వారిపై దాడులు, కేసులు ప్లాట్లుగా చేసి స్థలాలు విక్రయాలు

దొంగలు దొంగలు కలసి ఊళ్ళు పంచుకున్న చందంగా తిలాపాపం తలాపిరికెడు అన్న చందంగా బస్తీ అసోసియేషన్ సంఘం సభ్యులు ఇంద్రానగర్ భూములను పంచుకుని ప్లాట్లుగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొందరు చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు అందులో ప్రజాప్రతినిధులుతో పాటు మరికొంతమంది పాత్రధారులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ పరిధిలోని ఐడీపీఎల్ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. స్థానిక బీఆర్ఎస్ శాసనసభ్యుడి అనుచరుడు, అసోసియేషన్ ముసుగులో అక్కడ అంతా ఆయన కనుసన్నల్లోనే నడుస్తోంది. ఆయన చెప్పిందే వేదం, ఆయన మాటే శాసనం ఆయనపై బిగ్‌బాస్ ఉన్నా, ఇంద్రానగర్ లో అక్కడ " గోవు " దే పెత్తనమని అంటున్నారు.

నవతెలంగాణ - బాలానగర్

నిలువ నీడలేని నిరుపేదలకు దక్కాల్సిన భూములను కొందరు ప్రజాప్రతినిధుల అనుచరులు ఒకటై బరితెగించి దోచుకుంటుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పేదవాడికి సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడిగి కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. కాగా కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ఐడీపీఎల్ భూములను అసోసియేషన్ ముసుగులో కొందరు కబ్జాలకు గురవుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారుల వంతవుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా స్థానిక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల, అనుచరుల ఆగడాలు ఆగడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే బాలానగర్ డివిజన్ పరిధిలోని ఐడీపీఎల్ స్థలంలో గత 50 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఇందిరానగర్ లో గుడిసెలు వేసుకుని స్థిరపడ్డారు. వారిని గుర్తించిన ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వం రేషన్ కార్డులు, ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు పంపిణీ చేసినప్పటికీ స్థానికంగా ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వడంలేదని వారు వాపోతున్నారు. గతంలో దివంగ నేత పీజేఆర్ హయాంలో స్థానికంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించినప్పటికీ అనంతరం ఏ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఇందిరానగర్ వాసులు వాపోతున్నారు.



అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లు

ఆవు చేను మేస్తే దూడ గట్టున మేసిన అన్న చందంగా స్థానిక బీఆర్ఎస్ నాయకుడు, అసోసియేషన్ అధ్యక్షుడు 55 గజాలలో వేసుకున్న గుడిసెలను అభివృద్ధి పేరుతో 40 గజాలలో తిరిగి కట్టుకోవాలని ఆదేశాలు ఇస్తూ ప్లాట్లుగా చేసి రూ. 10 లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారని, అభివృద్ధి పేరుతో ఇంటికి రూ. 10 వేల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని, చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లుగా పార్టీ పేరు చెబుతూ కాలనీలో ప్లాట్లు కబ్జా చేసుకుని పదేసి ఇండ్లు నిర్మించుకుని వాటిని కిరాయికి ఇస్తున్నారని తెలుస్తోంది. స్థానిక నాయకుడిగా చలామణి అవుతూ ఈ కబ్జాల పర్వంలో కీలకపాత్ర పోషిస్తున్నాడని ఇంద్రానగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 4 సంవత్సరాల వ్యవధిలో 13 ఎకరాల స్థలం స్మశానవాటిక ను మరో రామకృష్ణుడు చదునుచేసి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా? ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని, ఇట్టి విషయాలపై సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఇంద్ర నగర్‌లోని స్మశాన వాటిక బొందలను తొలగించి ప్లాట్లగా మారుస్తున్నారని, గతంలో స్మశాన వాటికలో కట్టుకున్న బొందలను కూల్చడంతో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని దీంతో దిక్కు తోచని పరిస్థితుల్లో స్థానిక ప్రజలు ఉన్నారని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ తెలిపారు. ప్రస్తుతం ఇంద్రా నగర్ బస్తీ ఎలక్షన్లు జరిగి ఏండ్లు గడుస్తున్న ఇప్పటికి బస్తీ ఎలక్షన్లు జరగక పోవడం విడ్డూరంగా ఉందని, దీని వెనుక అధికార పార్టీ ప్రతినిధుల హస్తం ఉన్నట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హస్తం ఉన్నట్లు చెన్నయ్య, సత్యం యాదవ్, ప్రకాష్, శివ, రాజు, తెలిపారు.

ఎం.వీ యాక్ట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల్ని ఆదుకోవాలి
- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎం.వి యాక్ట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్ డ్రైవర్ల ఆధ్వర్యంలో నూతనంగా సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా సీఐటీయూ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని, జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎం.వి యాక్ట్ చట్టం వల్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతు కుటుంబ పోషణ భారంగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రభుత్వ బస్సులలో ఉచిత ప్రయాణంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆటో స్టాండ్స్ సరిగా లేకపోవడం వలన రోడ్డు పక్కన ఆపి ప్రయాణికుల్ని ఎక్కించుకోవడం వలన నో పార్కింగ్ పేరుతో ట్రాఫిక్ చాలనలు వేల రూపాయలు కట్టవలసి వస్తుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పర్మినెంట్ ఆటో స్టాండ్స్ నిర్మించాలని ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఆటోలు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ యాదగిరి, సందీప్‌లు పాల్గొన్నారు. డ్రైవర్స్‌కు యూనియన్ ఐడీ కార్డ్స్ సీరియల్ నెంబర్‌తో కూడిన స్టిక్కర్స్ యూనిఫార్మ్ అందజేసి మాట్లాడుతూ.. డ్రైవర్లు అత్యంత క్రమశిక్షణతో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రజలకు మిగతా వాహనదారులకు ఇబ్బందిలు కలగకుండా పార్కింగ్ చేసుకోవాలని కోరారు. అనంతరం మార్కెట్ ఆటో డ్రైవర్స్ యాదగిరి, సందీప్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు అంజయ్య దేవదానం, ఆటో యూనియన్ నాయకులు ఎస్కే ఖలీల్, శ్రీనివాస్, జహీర్, కాజా వెంకట్ రాజు, యూసుఫ్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు పరిష్కారం



- గాజులరామారం ఉప కమిషనర్ మల్లయ్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు సహకరిస్తేనే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈ మేరకు శనివారం డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా డివిజన్ అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జి.ప్రభాకర్, రేపన్ గిరిబాబు, దూడల పాపయ్య గౌడ్, పేర్తి విటల్ ముదిరాజ్, చుండూరు దాసు, ఎర్ర లక్ష్మయ్య, ఈ.వెంకటేష్, సిద్దయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ కారణజన్ముడు కాదు..కాల యముడు

- డాక్టర్ పిడమర్తి రవి



నవతెలంగాణ-బాలానగర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడు కాదు అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను బలి తీసుకున్న కాల యముడు అని తెలంగాణ విద్యార్థి జేఏసీ మాజీ చైర్మెన్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. హైదరాబాద్‌లోని లకిడికపూల్ సెంట్రల్ కోర్టు హోటల్లో నిర్వహించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 250 గజాల ఇంటి స్థలం, ఇతర సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉత్తర భారతదేశం నుంచి వలస వచ్చిన వలసదారులు తెలంగాణ రాష్ట్రాన్ని కల్తీమయం చేశారని ఈ కల్తీ కోరల నుంచి రాష్ట్రాన్ని రక్షించేందుకు ఉద్యమకారులు సంపూర్ణ తెలంగాణ కోసం మరొక ఉద్యమానికి శ్రీకారం చుట్టాలనీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలు, నీళ్ల తినే ఆహారం అంతా కల్తీమయం అయిపోయిందని తద్వారా ఈ ప్రాంతానికి చెందినవారు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు ఉత్తరాది వలసదారుల వల్ల ఉపాధి లేక తీవ్రంగా నష్టపోతున్నారని" అన్నారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి రవి, గజ్జలకాంతం, బూధాల బాబురావు, ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను పోరాడి సాధించాలి



- టీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడి హక్కులను సాధించుకోవాలని టీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్ అన్నారు. కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమ్య గ్రౌండ్ నుంచి జేఎన్టీయూ మీదుగా ఐదవ ఫేస్, కమ్యూనిటీ పార్కు వరకు పెద్ద ఎత్తున ర్యాలీ జరిపి, సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు ఉస్మానియా యూనివర్శిటీ గిరిజన జేఏసీ నాయకులు డాక్టర్.కొర్ర ఈశ్వర్ లాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కె. కృష్ణా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తున్న తరుణంలో వాటిని కాపాడుకునేందుకు సేవాలాల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా సంచారం చేస్తూ జీవనం సాగిస్తున్న బంజారాలను తండాలను ఏర్పాటు చేసుకుని స్థిరవ్యవసాయం చేయడం ద్వారానే అభివృద్ధి చెందుతారని చైతన్యం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి కావస్తున్నా గిరిజన శాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం గిరిజనులను అవమాన పరచడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు జర్పలా శివ, ఆర్.చిరంజీవి, ఉపాధ్యక్షులు కే.కృష్ణ నాయక్, కూకట్‌పల్లి మండల నాయకులు ఆర్.శ్రీను, పి.గోపాల్, ఎ.లక్ష్మి పాల్గొన్నారు.

నందనం దివాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు, నందనం దివాకర్ 54వ జన్మదిన వేడుకలు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్‌లోని, పంచశీల కాలనీలో గల ఆయన నివాసం వద్ద, రంగారెడ్డినగర్‌లోని బీజేపీ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ శ్రేణుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచశీల కాలనీకి చెందిన పారిశ్రామికవేత్తలు, కాలనీవాసులు కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు జింకల వెంకటేష్ ముదిరాజ్, వెంకట సూర్యనారాయణ, సంజయ్ కుమార్, కండే రావు, మల్లారెడ్డి, అనిల్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రేణుక చౌదరికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాజ్యసభ సభ్యురాలిగా, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి ఎన్నికైన సందర్భంగా శనివారం వారి నివాసంలో కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర్ రావు, చంద్రమౌళి, వేంకటేశ్వర్ రావులు కలిసి శాలవాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుకా చౌదరిను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపిక చేసిన సందర్భంగా రేణుకా చౌదరి ని వారి నివాసంలో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ కలసి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, ఇతర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్‌కే దక్కుతుంది

- కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, అలాగే 25 వేల ఉద్యోగాలు విడుదల చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి ఆధ్వర్యంలో ఏ బ్లాక్ , బి బ్లాక్ ప్రెసిడెంట్లు, అన్ని డివిజన్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ లీడర్స్, మహిళా నాయకురాలు, సీనియర్ లీడర్స్, యూత్ కాంగ్రెస్ లీడర్ పలుగురు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడం హర్షణీయమని కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి అన్నారు. శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాణ, సంచా కాలుస్తూ సంబరాలు జరుపుకుని సీట్లు పంచిపెట్టారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడతామని తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఆమోదించిన సందర్భంగా వేలాది మంది నిరుద్యోగుల్లో ఆశలు చిగరించాయని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎ బ్లాక్ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, ప్రసన్న కుమార్, సీనియర్ నాయకుడు రఘు, ఎర్రవల్లి అశోకాచారి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిటకోరు కృష్ణ, అరుణ్, నరేష్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడారం సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అభయ హస్తం 6 గ్యారెంటీలను ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుంచి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర స్థలం వరకు సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ (సంత్ స్వామి) సైకిల్ యాత్ర శనివారం చేపట్టినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఐ పిఆర్ కమిషనర్ హన్మంత రావు ప్రత్యేక సంచికను, ఐపిఆర్ జెడీలు జగన్, శ్రీనివాస్, డీడీలు మధుసూదన్, హష్మీ తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతి రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతరకు తప్పకుండా సైకిల్ యాత్ర చేస్తున్నానని గౌరీశంకర్ వెల్లడించారు. మానవత్వంతో ఆలోచించే ప్రజా ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు పరచడానికి పూనుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టుల సహకారంతో తాను ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నానన్నారు. మేడారం సైకిల్ యాత్ర విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) తదితరులను కలిసి వివరించినట్లు గౌరీశంకర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ కోరారు.

దుండిగల్ చిన్నదామర్ చెరువును సందర్శించిన కమిటీ బృందం



నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో ముఖ్యంగా నగర శివారు ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ ద్వారా భూముల విలువ పెరగడంతో అక్రమణ దారులు కుంటలు, చెరువులు తెర లేపడంతో అనేక ప్రాంతాలలో ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో భూములు అన్యాక్రాంత అయిన నేపథ్యంలో.... ఎట్టకేలకు హై కోర్ట్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని చెరువుల సంరక్షణ వాటి అభివృద్ధి పురోగతిని పరిశీలించేందుకు డిప్యూటీ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి.శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలోని కమిటీ బృందం మల్కాజిగిరి ఆర్‌డిఓ శ్యాం ప్రకాష్, ఇరిగేషన్ డీఈ డి.శ్రీనివాస్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణతో కలసి శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్‌లోని చిన్నదామర చెరువును సందర్శించారు. రాష్ట్రంలోని చెరువులు సంరక్షణ వాటి అభివృద్ధిలో భాగంగా ఫిర్యాదులు అందడంతో డబ్ల్యూపి నంబర్ 14728/07 ద్వారా హై కోర్ట్ ఆదేశాలతో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హెచ్‌ఎండీఏ పరిధిలోని 13 చెరువుల సంరక్షణకు శ్రీకారం చుట్టారు. గత రెండు రోజులుగా హెచ్‌ఎండీఏ పరిధిలోని ఆయా చెరువులను పరిశీలించిన బృందం శనివారం దుండిగల్ లోని సర్వే నంబర్ 405 లోని చిన్నదామర చెరువును పరిశీలించి స్థానికంగా ఉండే కళాశాల రూపంలో చెరువు శిఖం ఎంక్రోచ్ మెంట్ అయినట్లు తేల్చారు. చెరువుల అభివృద్ధి, సంరక్షణతోపాటు ఎఫ్‌టిఎల్, భఫర్ జోన్‌లు అన్యాక్రాంతం కాకుండా హద్దుల ఏర్పాటు మొదలైన అంశాలను పరిగణలోకి తీసున్న బృందం అక్రమనలపై చర్యలు తీసుకోవాలి. వివిధ అంశాలను పరిశీలించి హై కోర్ట్ ఆదేశాల కోసం నివేదికను కోర్టుకు సమర్పించే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. తదుపరి హైకోర్టు ఆదేశాలతో ఎవరైతే కబ్జా చేశారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.



ఆల్విన్ కాలని డివిజన్ తులసి నగర్‌లో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవస్థానంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గవర్నమెంట్‌లో మహిళలకు మరింత మంచి జరగాలని, రాష్ట్రం అభివృద్ధి కావాలని కోరుకుంటూ ఆమె పూజలు చేయించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు పసుపు, కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోపి, శ్రీనివాస్, రమేష్, రాజు, యశ్వంత్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ
సీతాఫలమండీలోని ఏంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మ దిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుళ్ళ పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్లు సామాల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మీశ్రీనివాస్, కంది శైలజ, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ - ముషీరాబాద్
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఫీవర్ ఆస్పత్రిలో బీఆర్ఎస్ నాయకుడు నాగేష్ ముదిరాజ్ రోగ్లుకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంబండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కార్పొరేటర్ విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్
సంబండ వర్గాలకు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సమగ్ర కులగణన బిల్లు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన శుభ సందర్భంలో మింట్ కాంపౌండ్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు,డివిజన్ల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకు లు, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ డివిజన్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు





నవతెలంగాణ-జూబ్లీహిల్స్
తెలంగాణ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్‌లో కేక్‌కట్ చేసి అనంతరం అన్నదానం చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో పుట్టినరోజు వేడుక జరుపుకోవాలనికోరారు . ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు సంజీవ్, నాయకులు జావీద్ అజీమ్, గంటా మల్లేష్, కృష్ణకుమార్, సయ్యద్ రసూల్, సర్దార్, అఫ్సర్, యాదగిరి, వార్డు సభ్యుడు రాము, తదితరులు పాల్గొన్నారు.

బోరబండ డివిజన్‌లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం బోరబండ డివిజన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలి సి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలకు అన్నదానం చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు యస్.విజయ్ కుమార్, వినాయక నగర్ ప్రెసిడెంట్ ఆనంద్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ విజయ్ సింహ, అమర్, రవీందర్, ప్రవీణ్ , వెంకటేష్,అనిల్ ,భరత్ , జంగం అన్నగారు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

సీఎం రేవంత్‌రెడ్డి ఫలితాలు ప్రకటించి ఆదుకోవాలి

- పీటీఓ అగ్నిమాపక శాఖ డ్రైవర్స్ అభ్యర్థులు



నవతెలంగాణ-బంజారా హిల్స్
పోలీసు రవాణాసంస్థ (పీటీఓ) డ్రైవర్లు, అగ్నిమాపక శాఖలో ఫైర్ డ్రైవర్ల నియామకాల కోసం జరిగిన పరీక్ష ఫలితాలు వెల్లడించి తమను ఆదుకోవాలని పీ.టి.ఓ, అగ్నిమాపక శాఖ డ్రైవర్స్ అభ్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ లో భాగంగా నియామకం జరగాల్సి ఉండగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో శ్రమించి పరీక్షలు రాసి ఒక్క సంవత్సర కాలం నుండి ఫలితాల కొరకు వేచి చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఫలితాలు ప్రకటించకుండా తచ్చారం చేసిందని, అభ్యర్థులు వాపోయారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావించామన్నారు. ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో సైతం వినతి పత్రం అందించామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో తమ ఫలితాలను ప్రకటించి ప్రస్తుతం నియామకమైన కానిస్టేబుల్ తో పాటు తమకు ట్రైనింగ్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.

గతంలోని ఉద్యమకాలరును పట్టించుకోని కేసీఆర్



- ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్
గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదనీ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం, ఓయూ జేఏసీ చైర్మెన్ పిడమర్తి రవిలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సెం ట్రల్ కోర్టు హెూటల్లో ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలం గాణ ఉద్యమకారులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఉద్యోగ, సామాజిక వేత్తలు, ప్రజాసంఘాలనేతలు, ఉద్యమకారులను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం గజ్జలకాంతం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వడం, 25వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమనీ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసి తరపున ధన్యవాదాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 నుండి 23 వరకు తెలంగాణ ఉద్యమకారులను అణిచి వేశారనీ నోరు మూసివేశారనీ ప్రశ్నిస్తే కేసులు పెట్టారనీ గుర్తు చేశారు. తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన కేసీఆర్ ఎప్పుడో ఉద్యమద్రోహి అయ్యాడన్నారు. తెలంగాణ ఉద్యమకారులను పక్కకు పెట్టి ఉద్యమ ద్రోహులను చేరదీశా రనీ పిడమర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకటస్వామి, ఒరుగంటి వెంకటేష్ గౌడ్,భైరి నరేష్,బీసీ సతన్న, ఓయూ, కేయు విద్యార్థులు, 33 జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

20న ఉజ్జయిని మహంకాళి ఆలయంలో కుంకుమార్చన

- ఆలయ ఈవో మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్
సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహ ంకాళి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా ఈనెల 20న కుంకుమార్చన నిర్వహించ నున్నామని ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి వెల్లడించారు. 20 నుండి మొదలుకొని 24 వరకు 5రోజుల పాటు రోజుకో అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆలయ ట్రస్ట్ సభ్యులతో కలిసి అయన మాట్లాడారు. 20న కూరగాయలతో, 21డ్రైఫ్రూట్స్, 22తో 108 చీరలతో, 23.గాజులు 24 స్వీట్స్‌తో అలంకరణ ఉంటుందన్నారు.

గుర్తింపు లేని శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- గుర్తింపు లేని పాఠశాలల జాబితాను విద్యాశాఖ అధికారులు విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్



నవతెలంగాణ-ఓయూ
విద్యాశాఖ గుర్తింపు, అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తూ,2024 విద్య సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేపడుతున్న హబ్సిగూడ స్ట్రీట్ నెం8లో గల శ్రీ చైతన్య పాఠశాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువ జన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీచైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించగా, ఉప్పల్ మండల విద్యాశాఖాధికారి శశిధర్ పాఠశాలను పర్యవేక్షణ చేసి తరగతులు, అడ్మిషన్లు జరుగుతున్న గదులను సీజ్ చేసి, పాఠశాల ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసి, నిబంధనలను బేఖాతరు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని చెబుతూ, కార్పొరేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలం చెందారని వారు ఆరోపించారు. ఈ శ్రీచైతన్య పాఠశాల 2023 విద్యాసంవత్సరం లో ప్రారంభమైతే నేటికీ పూర్తి స్థాయి అనుమతులు లేకుండా 8,9,10 తరగతుల ను నిర్వహిస్తూ ధన దాహానికి విద్యార్థులను వారి తల్లిదండ్రులను దగా చేస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆకర్షణీయమైన విద్యాశాఖ గుర్తింపు లేని సీవో, కోస్పార్క్, టెక్నో వంటి కోర్సుల ప్రవేశపెట్టి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గుర్తింపు లేని పాఠశాలల జాబితాను విడుదల చేసి, తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని వారు సూచించారు. అదే విధముగా గతంలో మండలాధికారి ఈ పాఠశాల తరగతి ని సీజ్ చేస్తే, అక్రమంగా ఆ తాళాన్ని పగులగొట్టి తరగతులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ నిరుద్యోగ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు భీమ్‌రావునాయక్, ఏఐవైఎఫ్ నేతలు అజీమ్ పాషా,కార్తీక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మండల విద్యాశాకాధికారి శశిధర్ వివరణ

ఈ శ్రీచైతన్య పాఠశాలకు 8,9,10 తరగతులకు అనుమతులు లేవని, గతంలోనే పాఠశాల ప్రిన్సిపాల్‌కు నోటీసు ఇచ్చినా యాజమాన్యం యథేచ్ఛగా తరగతులు, అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తమ నివేదికలో స్పష్టం అయిందని, ఈ పాఠశాలలో 2024 విద్య సంవత్సరానికి విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పించొద్దని వారు సూచించారు.

మార్నింగ్ వాక్ విత్ మల్క కొమురయ్య



నవతెలంగాణ-కంటోన్మెంట్
క్రీడాకారులు వాకర్ల సమస్యలు తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ విత్ మల్క అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పల్లవి ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ నాయకులు మల్క కొమరయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మార్నింగ్ వాకర్స్ కలిసి నడిచారు.మల్కాజ్‌గిరి పార్ల మెంట్ పరిధి ఈస్ట్ మారేడ్ పల్లి టీచర్స్ కాలనీలోగల, వెస్ట్‌మారేడ్ పల్లిలో నెహ్రూ పార్క్ లలో వాకర్స్‌తో కలిసి నడిచి అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పై వారి అభిప్రాయాలను తెలుసుకొని ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన పథకాలపై వారితో చర్చించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మల్క కొమరయ్య మాట్లాడారు. బీజేపీ పార్టీ నుండి మల్కాజ్ గిరి బరిలో ఉంటానని మోడీ నాయకత్వంలో ప్రజాసేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

అన్ని సంక్షేమ కార్యక్రమలు కొనసాగించాలి

- సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సూచన
- పలువురు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ
గత ప్రభుత్వం పేద ప్రజల అవసరాలను గుర్తించి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ వంటి వివిధ పథకాలను ప్రవేశ పెట్టిందని, వాటిని అదే విధంగా కొనసాగించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించి 89 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను సీతాఫలమండీ క్యాంపు కార్యాలయంలో పద్మారావుగౌడ్ శనివారం సుమారు రూ.72 లక్షల విలువచేసే చెక్కులను పద్మారావు గౌడ్ పంపిణీ చేశారు. ఆయన పంపిణీ చేశారు. మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి సంబంధించి చేసిన హామీలు నెరవేర్చాలని, సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో నిరంతరం తాము ప్రజలకు అండగా నిలుస్తున్నామని, సీతాఫలమండీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే పద్ధతిని పద్ధతిని పాటిస్తున్నామరు. కార్యకర్తలకు, ప్రజలకు తాము అండగా నిలుస్తామని, ఏ అవసరానికైనా ప్రజలు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని పద్మారావు గౌడ్ సూచించారు. మారేడుపల్లి ఎంఆర్‌ఓ పద్మ సుందరి, ముషీరాబాద్ ఎంఆర్ఓ వెంకట లక్ష్మీ, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- కౌశిక్ రెడ్డిని హెచ్చరించిన అఖిల భారత గౌడ సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్
బీసీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించ బోమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అఖిల భారత గౌడ సంఘం హెచ్చరించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తు న్న ట్లు చెప్పారు. శనివారం హెూటల్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు పీరం శివ నాగేశ్వరరావుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన్మోహన్ గౌడ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల లత మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60రోజులు కాకముందే బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అధికా రులకు దూరమై అహంభావంతో బడుగు బలహీన వర్గాల నేతలను దూషిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగా ఉద్యమంలో పొన్నం కీలకంగా వ్యవహరించిన విషయాన్ని మరిచి విమర్శలు చేస్తారా అంటూ ధ్వజమెత్తారు. బీసీ నేతను విమర్శించే స్థాయి మీద అంటూ నిలదీశారు. భ్రమల నుంచి బయటపడి ప్రజాస్వామ్య విధంగా ఎన్నికైన నేతలను అవమానించడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా పాడి పద్ధతి మార్చుకోకపోతే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు ఆయన సొంత నియోజకవర్గంలో కూడా తిరగనివ్వ మంటూ హెచ్చరించారు.

ఆరా తీసేందుకు వెళితే దాడికి యత్నం



- హీరా గ్రూప్ నౌ హీరా షేక్..

నవతెలంగాణ-బంజారాహిల్స్
ఇంట్లో అక్రమంగా ఉండటమే కాక తప్పుడు ఫిర్యాదుతో కేసులు నమోదు చేయించారని బండ్ల గణేష్ ఆగడాలపై మహిళ ఎంపవర్మెంట్ పార్టీ అధ్యక్షురాలు నౌహీరా షేక్ డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం బంజారాహిల్స్ లోని ఆమె పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు జాన్‌మాతో కలిసి ఆమె మాట్లాడారు. తన ఇంట్లో అద్దెకు ఉంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్న సమాచారంతో జూబ్లీహిల్స్ లోని బండ్ల గణేష్ ఉంటున్న ఇంటికి వెళితే తనపై దాడికి యత్నించడమే కాక తప్పుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేయించాలని ఆమె తెలిపారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్10 లోని నౌహీరా గ్రూప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడారు. 2021లో బండ్ల గణేష్ తన ఇంటిని రెంటల్ అగ్రిమెంట్ ద్వారా అద్దెకు తీసుకున్నారని , సద రు ఇంటికి చెల్లించాల్సిన అద్దె కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ క్రమంలో బండ్ల గణేష్ అరెస్టు అంటూ టీవీ ఛానల్ ద్వారా తెలుసుకున్న తాను శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర సమయంలో ఇంటికి వెళ్లగా మొదట సాదరంగా ఆహ్వానించడానికి తీసుకెళ్లి త మ పట్ల అసభ్యంగా ప్రవర్తించారని వాపోయారు. దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించారన్నారు.ఆ సమయం లోనే తాను టీపీసీసీలో కీలక వ్యక్తిని అని, తనను ఎవరు ఏమి చేయలేరు అంటూ వివిధ పార్టీల నేతలకు ఫోన్లు చేస్తూ తమను భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఉన్నప్పుడే అక్కడికి వచ్చిన పోలీస్ అధికారులు తమను బలవంతంగా పోలీస్ స్టేషన్ తీసుకె ళ్లారని, తప్పుడు ఫిర్యాదు మేరకు కేవలం రెండు గంటలనే తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు తమపై దా డికి ప్రయత్నించారని తన ఇంట్లో అక్రమంగా ఉంటున్నా డని రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు చెందిన నాయకుల పేర్లు చెబుతూ భయభ్రాంతులకు గురి చేశారని ఫిర్యాదు చేసిన స్వీకరించలేదని ఆరోపించారు. తమను విచారణ పేరుతో పోలీసులు ఇబ్బందులకు గురి చేశారని వాపో యారు. బండ్ల గణేష్‌తో తమకు ప్రాణహాని ఉందని, తమ న్ తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆ పార్టీ నాయకుడు జాన్ మాస్క ఆరోపించారు. ఇప్పటికే ఈ విష యమై రాష్ట్ర డీజీపీ రవి గుప్తాకు ఫిర్యాదు చేశామన్నారు. బండ్ల ఆగడాలపై న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయిస్తామని తెలిపారు. బండ్ల గణేష్ తిరిగి సాయంత్రం తనకు ఫోన్ నేను తెలిసి తప్పు చేయలేదమ్మా, నా ప్రాణం పోయినా తప్పు చేయను ఈ ఇల్లు నీది మీ ఇంట్లో నేను రెంటుకు ఉంటున్నానని తెలిపాడు. మహిళా ఎంపవర్మెంట్ మెంట్ పార్టీ స్థాపించిన నాటి నుంచి తనపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నాయని ఆరోపిం చారు. ఇలాంటి పరిణామాలను తాను ముందుగానే ఎదుర్కొన్నానని న్యాయ స్థానాలపై పూర్తి నమ్మకం భరోసా తనకు ఉందని చట్టం ఎవరికి చుట్టం కాదని వివరించారు.

పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-ఓయూ
మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బి ఆర్ఎస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి తుంగ బాలు మాట్లా డారు. ఉద్యోగాల నిమిత్తం పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం యాదాద్రి "శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండారి వీరబాబు, బీఆర్ఎస్వి నాయకులు కొంపల్లి నరేష్, గుంటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-ఓయూ
నాగేందర్‌రావు కొదాటి అవినాష్ బాలెమ్ల ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో తెలంగాణ అభివృద్ధి గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కల ప్రదర్శించిన విజేతలకు శనివారం సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పూజ, రెండవ బహుమతి దినేష్, మూడో బహుమతి పవన్ కుమార్‌లకు ముఖ్య అతిథిగా టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస బహుమతులు ప్రదానం చేశారు. వారు మాట్లాడు తూ కెసిఆర్ నూరేళ్ల జీవించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు స్వామి యాదవ్, జంగం అవినాష్, ప్రధాన కార్యదర్శులు చటారి దశరథ్ ,మేకల రవి, పాల్గొన్నారు.

కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-బంజారాహిల్స్
ఖైరతాబాద్ నియో జకవర్గంలో వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో శనివారం గౌరీశంకర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ మన్నే కవితరెడ్డి, షేక్‌పేట్ తహసీల్దార్ అనితరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ యాదయ్యలు 12 మందికి కళ్యాణ లక్ష్మి, 24 మందికి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజే శారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలు అందజేసే బాధ్యతను అధికారుల సహకారంతో పాలకు లుగా తమపై ఉందన్నారు.ఈ అవకాశం ఇచ్చి న ప్రజ లకు ఎల్లవేళ అండగా ఉంటూ అన్ని రకాల సహాయ సహకా రాలు అందిస్తానన్నారు. వెంకటేశ్వర కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ ని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించి భాగస్వాములయ్యారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి సమాజ హితం కోసం పాటుపడుదాం



నవతెలంగాణ-బంజారా హిల్స్
ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తాను సమాజ హితం కోసం పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రజా సేవలో ఉన్న పోలీసు అధికారులు ప్రతిజ్ఞ చేస్తూ తెలిపారు. శని వారం పంచగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పంజాగుట్ట ప్రధాన రహదారి వద్ద పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వివిధ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క అధికారి ప్రజలకు విస్తృత స్థాయిలో ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఎన్ని రకాలు రహదారులపై ప్రయాణి స్తున్నప్పుడు వాహన చోదకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనం తోలుతున్నప్పుడు ఎటువంటి కార్యకలాపాలు చేయాలో చేయకూడదో ఈ విషయాన్ని తెలియపరచే విధంగా రోజులు నిర్వహించే ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ఏసీపీ నాగేశ్వర రావు, ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్‌ఖాన్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించేవారిని గమనించ డానికి సిద్ధంగా ఉన్నామని, మైనర్లయిన, మేజర్లయిన మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. హెల్మెట్,సెల్ ఫోన్‌లో సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం,లైసెన్స్ లేకుండా,తక్కువ వయస్సు అధిక వేగంతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించడానికి

పాలపిట్ట సైక్లింగ్ పార్కు ఎస్టీపీ సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

కొత్తగూడలోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో జలమండలి నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఎండీ సుదర్శన్ రెడ్డి, సీఎం సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి ఆయనకు ఎస్టీపీ నిర్మాణానికి సంబంధించిన సమాచారం వివరించారు. ఎస్టీపీ పనితీరు, నిర్మాణ దశలు, అందులో వాడే టెక్నాలజీ, మురుగు శుద్ధి ప్రక్రియలను సవివరంగా తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే ఎస్టీపీ నిర్మాణ పనులను పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని ఎండీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం పద్మజ, జీఎం తిప్పన్న, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలి

- రోజ్ బడ్స్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నట్లు రోజ్ బడ్స్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం సికింద్రాబాద్‌లోని హరిహర కళ భవన్‌లో బాగ్ అంబర్ పేట్, మల్లికార్జుననగర్‌లోని రోజ్ బడ్స్ పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ శ్రీకాంత్ రెడ్డితో పాటు కె.రూపారెడ్డి, కె.కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, స్పోర్ట్స్ తో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చునన్నారు. విద్యార్థులతో ప్రణవాలయం, శివతాండవం, మైకేల్ జాన్సన్, ఇండియన్ సోల్జర్స్, నేను నా దేశం వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సబితా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సందడిగా టీఎస్ఎఫ్ఏ-2023 అవార్డ్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీ-హబ్‌లో జరిగిన టీఎస్ఎఫ్ఏ డిజిటల్ అవార్డ్స్-2023ను ప్రముఖ జ్యోతిష్యులు వేణుస్వామి, సినిమాటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీజీ.విందతో కలసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవాన్ని జ్యోతి ప్రజ్వల్వ చేసి ఆరంభిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తరపున యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్స్ అవార్డులను ప్రధానం చేయడంతో పాటు టీఎస్ఎఫ్ఏ - 2024 (తెలుగు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్) పోస్టంను కూడా ఆవిష్కరించారు. అనంతరం వేణుస్వామి మాట్లాడుతూ మీడియా మాధ్యమాలతోపాటు సోషల్ మీడియాకూ ఎంతో క్రేజ్ పెరిగింద న్నారు. ఎంటర్టైటైన్‌మెంట్, కామెడీ, టాలెంట్ వంటి వివిధ రంగాల్లో స్టోరీ మేకింగ్ ఇలా.. ఎన్నో విషయాల్లో ఇప్పుడు యుట్యూబ్, ఇన్స్టా ప్లాట్ ఫామ్స్‌ల్లో నేటి యువత స్టార్స్‌గా ఎదగడంతో పాటు, స్వయం ఉపాధి కూడా పొందు తున్నారన్నారు. తమదైన శైలిలో యూ ట్యూబ్, ఇన్స్టాలో అభిమానాన్ని చూరగొంటున్న ఈ స్టార్స్‌ను మరింత ప్రోత్సాహం అందించేందుకు కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత శ్రీనివాస్ మర్రి 6వ ఎడిషన్ అవార్డు లను అందించడం అభినందనీయమన్నారు. శ్రీనివాస్ మర్రి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడున్నా.. నెటిజన్ల అభిమానాన్ని చూరగొం టున్న యూట్యూబ్, ఇన్స్టా ఇన్ ఫ్లుయెన్సర్లకు వివిధ క్యాటగిరిలో అవార్డులకు ఎంపిక చేశామన్నారు. త్వరలో తెలుగు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ - 2024 కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు.

సీ అండ్ డీ వ్యర్థాల రీసైక్లింగ్ చేయడం బాగుంది



జీహెచ్ఎంసీని సందర్శించిన అండమాన్ నికోబార్ పోర్ట్ బ్లైయిర్ మున్సిపల్ బందం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా అమలుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. అండమాన్ నికోబార్ పోర్ట్ బ్లైయిర్ మున్సిపల్ బందృం శానిటేషన్ బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేసేందుకు శనివారం హైదరా బాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధ్యయనానికి వచ్చిన బందృంతో కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా దృష్టి సారించామని తెలిపారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగర అభివృద్ధికి చేపట్టిన ఆయా కార్యక్రమాలను సంబంధిత అధికారులు పోర్ట్ బ్లైయిర్ మున్సిపల్ కౌన్సిల్ బందానికి వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, సేగ్రిగేషన్, సీ అండ్ డీ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్స్, వేస్ట్ రీసైక్లింగ్ మెటీరియల్, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారీ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ప్రతి రోజు స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. ప్యారా నగర్‌లో మరొక డంపు యార్డు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి) రెండు ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా ఏర్పడిన సీ అండ్ డీ వ్యర్థాలను ఎప్పటి కప్పుడు రీసైక్లింగ్ చేయడానికి నగరం నలువైపులా ఏర్పాటు చేసినట్లు వారికి వివరించారు. నగర అభివద్ధికి రాష్ట్ర ప్రభు త్వ సహకారంతో ఫ్లైఓవర్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపా యాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు పైన వివరించారు. అన్నపూర్ణ పథకం, ఆధునిక వైకుంఠదామా లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ తదితర మౌలిక సదుపా యాలను వివరించారు. హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని పోర్ట్ బ్లైయిర్ కౌన్సిల్ బందం కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ.ఎన్.సీ జియా ఉద్దీన్, సీ.ఈ దేవానంద్, అడిషనల్ కమిషనర్ సరోజ, డాక్టర్ సునంద, పోర్ట్ బ్లైయిర్ కౌన్సిల్ టీం కో-ఆర్డినేటర్ కె.గణేషన్, వైస్ చైర్ పర్సన్ టి.పద్మనాభంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

'క్రియేటివ్ స్క్వేర్' ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్క్రీన్లు, డిజిటల్ కంటెంట్ యుగంలో పిల్లల ఆరోగ్యకరమైన వ్యక్తిత్వ నిర్మాణానికి సరదాగా ఆట ఆధారిత అభ్యాస ప్రాంతం 'క్రియేటివ్ స్క్వేర్' ను చైల్డ్ సైకాలజిస్ట్ శ్రీదేవి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ స్క్రీన్‌లు, డిజిటల్ కంటెంట్ యుగంలో, పిల్లల ఆరోగ్యకరమైన వ్యక్తిత్వ నిర్మాణానికి స్థలం చాలా అవసరమన్నారు. తాను 43 ఏండ్లుగా చైల్డ్ సైకాలజిస్ట్‌గా పని చేస్తున్నట్టు తెలిపారు. చాలా మంది పిల్లలు వ్యక్తిత్వం, ఎదుగుదల, ఆరోగ్య రుగ్మతుల్లో చాలా తేడాలు ఉన్నాయని తెలిపారు. శ్రీదేవి ప్రసాద్ బాల్య విద్యా రంగంలో చేసిన కృషికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా సత్కరించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం శంకర్ ఫౌండేషన్ పేరుతో స్థాపించిన ఎన్జీవోతో, భిన్నత్వం లేని పిల్లల అవసరాలను తీర్చడం అనేది ఖాజాగూడలోని క్రియేటివ్ స్క్వేర్ అనే వ్యక్తిత్వ నిర్మాణానికి సరదాగా ఆట ఆధారిత అభ్యాస ప్రాంతం ఏర్పాటు చేసేలాగా చేసిందని తెలిపారు. ఇప్పటి పిల్లలు ఎలక్ట్రానిక్ స్క్రీన్స్ (మొబైల్ ఫోన్స్) చూస్తూనే ఉండటం, ఏ పని చేయాల న్న బద్ధకంగా చాలా సేపు ఎలక్ట్రానిక్ స్క్రీన్స్‌కి అతుక్కుని పోతున్నారని తెలి పారు. ఆట స్థలం జీవశాస్త్ర ప్రదర్శనతో ప్రారంభమవుతుందని, ఇది రెయిన్ ఫారెస్ట్ పల్లాడియం భారీ సహజ వినోదం, జతచేసిన అక్వేరియంతో ప్రారంభ మవుతుందని తెలిపారు. కుందేళ్ళు, గినియా పందులు, తాబేళ్లు, ముళ్ల పందులతో పెంపుడు జంతువులు ఉండే ప్రదేశంలోకి వెళుతుందని, రేసింగ్ కార్లు, పర్వతాలను అధిరోహించడం, పిల్లల స్థూల మోటారు భవనంపై దష్టి సారించే సహాయక ట్రామ్‌పోలిన్‌లతో ఆట ప్రాంతం సైన్స్ ఏరియాలోకి దారి తీస్తుందని తెలిపారు. వెలుగుతున్న బోర్డులు, అయస్కాంత ఇసుక, పిల్లల వేళ్ల చక్కటి మోటో భవనంలో సహాయపడతాయని తెలిపారు. పెద్ద రైలు నిర్మాణ ప్రాంతం, అయస్కాంత గోడను కలిగి ఉన్నది, ఇది ఎలాంటి పరిమితులు లేకుండా పిల్లల ఆవిష్కరణ, సజనాత్మకతను విస్తరించడంలో సహాయపడుతుందని వివరించారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: NARSAPUR
I.A.NO.407 OF 2023
IN
O.S. No.130 OF 2023

BETWEEN:
Mrs.Zuleka Bee @ ZulekhaBegum ...Petitioner/Plaintiff
AND
Azeem.Mohiuddin& OTHERS ...Respondents/Defendants

To
Smt.Samim Sultana,W/o.Maqdoom Moiuddin, Aged about: 59 years, Occ: House hold R/o.H.No.13-5-376, P.O.Kulsumpura, Hyderbad. ...Respondents/Defendant. 4

Please take notice that the above I.A.NO.407 OF 2023 IN O.S.No. 130 OF 2023 is filed by the Petitioner/Plaintiff against you and others for SUIT FOR DECLARATION CANCELLATION OF SALE DEED NO.3321 **DATED 3/11/1988** and above IA for injunction for not alienate suit schedule property and the same is posted for your appearance **on 12-3-2024**, kindly make it convenient to appear either in person or through an advocate in the above said court **at 10-30 A.M** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
SMT.D.MANJU DHANALAXMI, SAIRAM ANUSHA, ADVOCATES
LIG 154, ABOVE USHODAYA SUPER MARKET, HOUSING

జనరల్ నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S.16/2023

ఇంద్ల విజయలక్ష్మి ..... వాది
Vs
దేవిరెడ్డి రామగోపాల రెడ్డి @ రామగోపాల్ మరియు ఇంకొందరు .... ప్రతివాది

To:
5వ ప్రతివాది
దేవిరెడ్డి సంధ్య, W/o. సాయి, R/o. 3-5-90/3, ప్లాట్ నెంబర్ 755, రోడ్డు నెంబర్. 42, కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.

పై నంబరు లో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా, నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ఈ నవతెలంగాణ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 26-02-2024 న ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియచేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఒంగోలు
తేది 15.02.2024

ఇట్లు
పంగులూరి గోవిందయ్య
Reg. No 943/1987
అడ్వకేట్ ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO. 497 OF 2015
IN
I.A.NO.244 OF 2015

BETWEEN:
P.Srisailam ...Petitioner/Plaintiff
And
A.Narsing Rao & others ...Respondents/Defendants

To,
D1. Anumula Narsing Rao S/o. A.Satyanarayana R/o.H.No.6-6-465/3/4, Gandhinagar, Hyderabad.
D3.S.Dattatreyulu S/o.S.Anjanna, R/o.H.No.6-6-465/3/4, Bansilalpet, Gandhinagar, Hyderabad. ...R1 & R3/D1 & D3

Please take notice that the above named Petitioner/Plaintiff P.Srisailam has filed the above said suit for **Declaration and Injunction** in respect of All that the open Plot No. 193 admeasuring 365 sq.yards in Survey Nos.644, 645, 646 consisting of a room and compound wall with gate, situated at Turkayamjal Village, Abdullahpurmet Revenue Mandal, Erstwhile Hayathnagar Revenue Mandal, formerly under Turkayamjal Grampanchayath and now under Turkayamjal Municipality, Ranga Reddy District and bounded by:-**North:** Plot No.194; **South:**40' wide road; **East:** 40 wide road; **West:** Plot No.192

That the above case is posted **to 27/02/2024,** before the above Hon'ble court and if you are having any claim over the relief claimed in the suit, you may appear on the above mentioned date, before the above mentioned court **at 10:30 A.M**, either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law.

(BY ORDER OF THE COURT)
SD/-
T. ASHOK REDDY
E.VENUGOPAL
ADVOCATES
to Plaintiff, A-33, S.B.H. Colony, Saidabad, Hyderabad.
Phone: 9848870359

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: NARSAPUR
O.S. No. 130 OF 2023

BETWEEN:
Mrs.Zuleka Bee @ ZulekhaBegum ...Plaintiff
AND
Azeem.Mohiuddin & OTHERS ...Defendants

To
Smt.Samim Sultana W/o.Maqdoom Moiuddin, Aged about: 59 years, Occ: House hold R/o. H.No.13-5-376, P.O. Kulsumpura, Hyderbad. ...Defendant. 4

Please take notice that the above suit is filed by the Plaintiff against you and others for **SUIT FOR DECLARATION CANCELLATION OF SALE DEED NO.3321 DATED 3/11/1988** and the same is posted for your appearance **on 12-3-2024,** kindly make it convenient to appear either in person or through an advocate in the above said court **at 10-30 A.M** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
SMT.D.MANJU DHANA LAXMI, SAIRAM ANUSHA, ADVOCATES
LIG 154, ABOVE USHODAYA SUPER MARKET, HOUSING BOARD, MOULALI,

---

CHANGE OF NAME

Name:**Komanduri Anjali Devi D/o Komanduri Ramachandra Charyulu**
H.No.17-2-258/A/1, sailal thota, Kurmaguda Saidabad, Saidabad, Hyderabad, Telangana 500059
After marriage
New Name: **Nadivada Anjali W/o Nadivada Rambabu**

జనరల్ నోటీసు
ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
EP 52/2018
IN
O.S.85/2010

పాలుబోయిన రాధిక మరియు ఇంకొందరు ... DHRs/వాదులు
వర్సెస్
కూనం రాఘవ రెడ్డి ...JDR/ప్రతివాది

To
JDR
కూనం రాఘవ రెడ్డి, S/O. సుబ్బారెడ్డి, R/o.H. No. 6-3-596/89/1. సర్వేపల్లి హౌస్, నవీన్ నగర్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004.

పై నంబరు లో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినను, నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు నవతెలంగాణ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 05-03-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఒంగోలు
తేది 14.02.2024

ఇట్లు
పంగులూరి గోవిందయ్య
Reg. No 943/1987
అడ్వకేట్, ఒంగోలు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
I.A.NO. OF 2024
IN
O.S.NO. 3285 OF 2022

BETWEEN:
E.Aparna ...Petitioner/Plaintiff
And
Mohd. Azeemuddin & another ...Respondents/Defendants

To,
Syed Asad Ullah Bukhari,S/o.Syed Giyas Bukhari, Aged about 30 years, Occ : Business R/o.17-02-629, Madannapet, Santhosh Nagar Charminar, Yakuthpura, Hyderabad ...Defendant No.2

Take notice that the Plaintiff herein filed a suit for consequential relief of perpetual injunction against both of you i.e., Defendants. The above suit is posted **on 28-02-2024 at 10:30 A.M.** for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of house property bearing Plot No.11, to an extent of 295 Sq.Yards., HIB-B, Santhosh Nagar, Phase-III, Saidabad, Hyderabad, and bounded by:
NORTH : 30' Wide Road
SOUTH : Plot No10 HIB-B 10
EAST : 60' Wide Road
WEST : Plot No.12 HIG-B 12

//BY ORDER OF THE COURT//
M.RAMESHWAR RAO
G.BADRU
ADVOCATES,
Plot No.60, Sector-A Opp.Road No.18, Vinayaka Hills, Almasguda, R.R.District, Hyderabad-500112
Mobile No.93472 31051
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE II ADDL.JR.CIVIL JUDGE, MDCL-MLKG DISTRICT. AT: L.B. NAGAR
O.S.No.1011 of 2022

Between :
S.Ganga Ratnamma & Another ...Plaintiffs
And
Varala Janga Reddy & Another ...Defendants

To
D-1. Varala Jangareddy S/o Narsi Reddy, Age: 47 years, Occ: Business, R/o.H.No.5-5-102/19 Vanasthali Hills, Vanasthalipuram, R.R.Dist

This is to inform to the Defendant No.1 that in the above said O.S. No.1011 of 2022 due to avoiding the receipt of the summons issued by this Hon'ble Court several times, this Hon'ble Court vide its order **dt. 29-01-2024** has directed the Counsel for the Plaintiffs to give Paper Publication by way of Substituted Service by fixing the date of hearing **on 05-03-2024.** Therefore you are hereby requested to appear in person or through your counsel in the above said O.S.No.1011 of 2022 **on 05-03-2024 at 10.30 am.** Before the Hon'ble II Addl. Junior civil Judge, Medchel - Malkajgiri District Courts, At L.B.Nagar, R.R.Dist, Telangana State or else the matter will be decided on ex-parte.

//BY ORDER OF THE COURT//
M/s.T.SATYANARAYANA
Y.Phanindhar
Advocates
Off : Plot No. 25, Gokul Enclave–II, Hastinapuram (North), R.R.District. Hyderabad-79. Cell:98484 75335
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE

General Public hereby informed that my client **BARLA VIDYA WATI alias REDDIPALLI VIDYA WATI,** Wife of **REDDIPALLI SAI RAM,** Daughter of **LATEBARLA GOWRAIAH**, Resident of H.No.16-9-683/A, old Malakpet, Hyderabad, 500036, Telangana State, is the absolute owner and peaceful possessor of the **PLOT NO.981/1, ADMEASURING AN AREA OF 200 SQUARE YARDS OR ITS EQUIVALENT TO167.22 SQUARE METERS, IN SURVEY NO.54, SITUATED AT PASMAMLA VILLAGE, ABDULLAPURMET REVENUE MANDAL(formerly Hayathnagar Revenue Mandal), RANGA REDDY DISTRICT, UNDER PEDDA AMBERPET MUNICIPALITY** (formerly Pasmamla Gramapanchayat) and bounded by **NORTH :** Plot No.981, **SOUTH :** PLOT NO.982, **EAST** : 33'-0" WIDE ROAD, **WEST** : PLOTNO.973 AND 974 (aforesaid property shall be referred as schedule property) by Virtue of Registered Sale **Deed, Vide Document No.5076 OF 2005, Book-I, Dated: 30/06/2005,** Registered in the office of the Sub-Registrar, Pedda Amberpet Ranga Reddy District.

It is represented by my client, that the following original document i.e., Registered Sale **Deed, Vide Document No.5076 OF 2005, Book-I, Dated: 30/06/2005**, Registered in the office of the Sub-Registrar, Pedda Amberpet Ranga Reddy District, for the purpose of Xerox, while moving in around Kuntloor road the above said document **(5076 of 2005)** was lost and it is not traceable in spite of best efforts and it is lost beyond recovery.

In case any Person(s) or claimant has come into possession of the said original document, the same be restored to us within **15 days** from the date of publication of this notice, failing it will be presumed that the above said property is free from encumbrances and any claim in respect thereof against my client will proceed further and complete the transaction. No further objections will be entertained and it shall be Null and Void and ineffective and shall be deemed to have been waived.

KOTLA SUDHAKAR
Advocate & Legal Advisor
H.No.7-3-23, Mallikarjuna Nagar, Sagar ring Road, Hydeabad-500079, Mobile No.9390626508

IN THE HIGH COURT OF TELANGANA AT : HYDERABAD
A.S.No.363 OF 2023

Between :
Katipaka Venkataiah ..Appellant
And
Katipaka Venkataiah & others ..Respondents

To,
R-1. Katipaka Venkataiah S/o Masaiah, R/o. Chinthapally Gudem, Ibrahimpatnam Mandal Ranga Reddy District.
R-2. Katipaka Ramesh S/o Narsaiah, R/o. Turkayamjal Gate, Hayathnagar Mandal Ranga Reddy District.
R-3. Pathipati Narsimha Rao S/o Somaiah R/o. H.No.1-5-669/202, Plot No. 8, New Maruti Nagar, Kothapet, Hyderabad.
R-4. Pathipati Sri Devi W/o Narsimha Rao, R/o H.No.1-5-669/202, Plot No. 8, New Maruti Nagar, Kothapet, Hyderabad.
R-5. Bykam Ramulu S/o Chinna Hanmaiah,R/o Mallareddy Pally village,Chintapally Mandal, Nalgonda District.
R-6.Katipaka Venkataiah, S/o Ramulu,R/o.Mallareddy Pally village,Chintapally Mandal,Nalgonda District.
R-7. Katipaka Saidaiah S/o Ramulu, R/o. Mallareddy Pally village, Chintapally Mandal,Nalgonda District.
R-8. Katipaka Bharathamma W/o Yellaiah R/o Mallareddy Pally village, Chintapally Mandal,Nalgonda District.
R-9. Katipaka Bharathaiah S/o Durgaiah, R/o Mallareddy Pally village, Chintapally Mandal,Nalgonda District.
R-10. Katipaka Venkataiah S/o Ramulu, R/o Mallareddy Pally village, Chintapally Mandal,Nalgonda District.
R-15. Vaskula Laxmamma W/o Chinna Muthaiah, R/o. Mallareddy Pally village, Chintapally Mandal, Nalgonda District.
R-16. Kurupala Dharma Reddy S/o. Narayan Reddy, R/o Mallareddy Pally village, Chintapally Mandal,Nalgonda District.
R-17. Kurpala Venkat Reddy S/o Narayan Reddy, R/o Mallareddy Pally village, Chintapally Mandal, Nalgonda District.
R-18. Katepaka Anjaiah, S/o Late Katipaka Ramaiah,R/o Mallareddy pally village, Chinthapally Mandal Nalgonda District.
R-19. Katepaka Krishnaiah, S/o Late Katipaka Ramaiah, R/o Mallareddy pally village, Chinthapally Mandal Nalgonda District.
R-20. Smt. Mudigonda Anjamma, W/o Ramaiah,R/o Homanthalalpally village, Chinthapally mandal ,Nalgonda District.
R-21. Smt. Nalla Alivelu, W/o Laxmaiah, R/o Ghanapuram (Dindi) Atchampet Mandal Nagakurnool District.
R-22. Smt. Krishnamma, W/o Mallaiah,R/o Harijanapuram village, Chinthapally Mandal, Nalgonda District.
R-23. Smt. Skylab, W/o Venkataiah R/o Laxmanapuram Village, Nampally Mandal Nalgonda District.
R-24. Katepaka Mysaiah, S/o Late Venkatramaiah, R/o. Andugula (v) of Madgula mandal,Nagarkurnool District.
R-25. Katepaka Krishnaiah, S/o Late Venkatramaiah R/o Mallreddy pally village, Chinthapally mandal ,Nalgonda district.
R-26. Jakkula Sathaynarayana S/o Chandraiah,R/o Mallreddypally village, Chinthapally mandal, Nalgonda district.
R-27. Jakkula Narsimha S/o Late Chandraiah R/o Mallreddypally village, Chinthapally mandal, Nalgonda district.
R-28. Jakkula Sinu, S/o Chandraiah R/o Mallreddypally village, Chinthapally mandal,Nalgonda district.
R-29. Saidamma D/o Chandraiah, R/o Mallreddypally village, Chinthapally mandal,Nalgonda district.

Take notice that the appellant herein filed the above appeal being aggrieved by the Judgment and decree of the Prl. District Judge at Nalgonda passed in O.S.No.121 of 2017 dated 13-03-2023. The above appeal is posted on 26-02-2024 at 10:30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

// BY ORDER OF THE COURT //
PONNAM ASHOK GOUD
Advocate,
Flat No.101, First floor, Legend Apartments, Panjagutta, Hyderabad.
Counsel for Plaintiff.

PUBLIC NOTICE

The general public hereby informed that **A.VENKATESWARA RAO S/o.SATYANARAYANA**, aged about 29 years, Occ: Employee, Resident of House No.1-100/3, Masjid Road, Hydernagar, Kukatpally, Hyderabad., has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad., by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within **seven days**, failing which the loan amount shall be sanctioned **A. VENKATESWARA RAO S/O. SATYANARAYANA**, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Flat No.104 on First Floor on Plot No.5, in **"SAI GIRI RESIDENCY",** having built up area 606 Sft, together With Undivided Share of Land admeasuring 23 Sq.Yds, Out of total extent of 266.66 Sq.Yds, Situated in Sy.No.5 and 6, Situated at Madeenaguda Village, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District., and bounded by:

BOUNDARIES FOR Flat No.104 on First Floor:
NORTH: Open to Sky
SOUTH: Flat No.103.
EAST: Open to Sky.
WEST: Corridor

BOUNDARIES FOR Entire Land:
NORTH: Neighbours Land
SOUTH: 25' Wide Road.
EAST: Plot No.4.
WEST: Open Place With Village Road

VENKATESHWAR RAO
ADVOCATE
#5-3-29, Ramalayam Temple, kukatpally Hyderabad-72.
Cell:8519985749,939109356

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 94 OF 2024.

BETWEEN:
Arroju Mallaiah Chary & another ...Plaintiffs
And
The Tahsildar Hayathnagar Mandal &another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Smt. Arroju Sugunamma, W/o. Arroju Mallaiah Chary and consequently to declare them as absolute owners and peaceful possessors of the suit schedule property. The above suit is posted **to 04-03-2024.** You are hereby summoned to appear before the Hon'ble Court **on 04-03-2024, at about 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the part and parcel of the Residential House bearing Municipal Door No.4-8-110/SN/1 3NP, constructed on Plot No.13 (Northern Part), admeasuring 95 Sq.yds., or 79.42 Sq.mtrs., having Ground Floor plinth area of 529 Sft., and First Floor plinth area of 529 Sft., in all 1058 Sft., in Sy.No.228/1, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by: **NORTH :** Neighbours Land **SOUTH :** Plot No.13, Southern Part, **EAST :** 30' Wide Road **WEST :** Plot No.36 and Road

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
ADVOCATE &ASSOCIATES
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr.Chand Pasha, S/o.Mohd.Yousuf,** aged about 58 years, Occ: Business, R/o.H.No.8-15-96/15, Sharma Colony, Near Omer shah Masjid, Shastri Puram, Rajendra Nagar Circle,, Ranga Reddy District- 500077, Telangana, and **2) Mrs.Raziya Begum, W/o Mr.Khattal Hussain**, aged about 50 years, Occ: Housewife, R/o H.No.8-15-31/3/1, Near Railwasy Gate, Shastri Puram, Rajendra Nagar Circle,, Ranga Reddy District-500077, Telangana, have approached M/s.Shriram Finance Ltd, **Chikkadapally Branch** Hyderabad for depositing his title deeds under Sale Deed vide **Doc.No. 5558/2017, Dt:-10-07-2017** by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **1) Mr.Chand Pasha, S/o Mohd. Yousuf, and 2)Mrs.Raziya Begum, W/o Mr.Khattal Hussain**, have approached M/s Shriram Finance Ltd, **Chikkadapally Branch** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing Municipal No.8-1-32/49/P, on Plot No.4 9/Part, in Sy.No.10, under Ward & Block No.8-15, admeasuring 100.00 Sq.Yds or 83.6.Sq.Mtrs, builtup area 100.00 Sft., ACC Roof, situated at Balakrishna Puram, Mailardev Pally Village, GHMC Rajendra Nagar Circle, Ranga Reddy District. Telangana state and bounded as follows:
North: Part of Plot No.49
South: House No.8-15-48/61/4 & Plot no.48
East: 20'0 Wide Road
West: Neighbour's Property

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate
C-701, Skyline & Sterling Residency,Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM -XVII ADDITIONAL METROPOLITAN MAGISTRATE COURT, AT: MAHESHWARAM
O.S.NO.31 OF 2024

BETWEEN:
1.Kovva alias Kurnamoni Vanaja, W/o Late Kovva Agamaiah alias Kurnamoni Agamaiah, Age 47 yrs, Occ: House wife,Resident of H.No .1-11, Thukkuguda Village, Maheshwaram Mandal,R.R.Dist,501359.
2.Kovva alias Kurnamoni Sandeep S/o Late Kovva Agamaiah alias Kurnamoni Agamaiah,Age 30yrs, Occ: Business,Resident of H.No.1-11, Thukkuguda Village, Maheshwaram Mandal,R.R.Dist, 501359.
3.Kovva alias Kurnamoni Dilip, S/o Late Kovva Agamaiah alias Kurnamoni Agamaiah, Age 27yrs, Occ: Business, Resident of H.No.1-11, Thukkuguda Village,Maheshwaram Mandal, R.R.Dist, 501359.
4.Kovva (alias Kurnamoni) Sahithi alias Mucha Sahithi (aftermarriage) D/o Late Kovva Agamaiah alias Kurnamoni Agamaiah, W/o. Mucha Siddarth, Age 24yrs, Occ: House wife, Resident of H.No.22-59, Kanukunta Village, Ramachandra puram Mandal, behind RC Puram PS Sanga Reddy District, 502032. ...Plaintiffs
AND
1.State of Telangana, Rep.by The Tahsildar, Kandukur Revenue Mandal,R.R.Dist,Telangana State.
2.All Concerned ...Defendants

Whereas the above named Plaintiffs filed the above suit for Declaration, to declare the Plaintiffs are legal heirs of deceased namely Late **Kovva Agamaiah alias Kurnamoni Agamaiah** and the matter is posted for the any claims/ objections from all concern. Hence if any person(s) is/are having any claims/objections they may appear before this Hon'ble Court **on 04-03-2024 at 10:30** either in person or through an Advocate, duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in Ex parte.

NOTICE SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the open land bearing Plot No.23, admeasuring 180 Square yards or its equivalent to 150.50 Square meters, in Survey No.518/Part, Situated at S.V.GREEN PARK, Kandukur Village and Grampanchayath, Kandukur Revenue Mandal, Ranga Reddy District and bounded by: **NORTH :** Plot No.24.
SOUTH : Plot No.22.
EAST : Plot No.4.
WEST : 30'-0' Wide Road.

(By order of the Court)
Sd/-
KOTLA SUDHAKAR
(Advocate)
H.No.13-18-78/A/F1, Flat No.F1, Kamala Nivas Kamala Nagar, V.V Nagar Road, Gaddiannaram, Saroornagar, Hyderabad, 500060.

జనరల్ నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
IA NO 484/2023
in
O.S.16/2023

ఇంద్ల విజయలక్ష్మి ..... వాది
Vs
దేవిరెడ్డి రామగోపాల రెడ్డి @ రామగోపాల్ మరియు ఇంకొందరు .... ప్రతివాది

To:
5వ రెస్పాండెంట్
దేవిరెడ్డి సంధ్య, W/o. సాయి, R/o. 3-5-90/3, ప్లాట్ నెంబర్ 755, రోడ్డు నెంబర్. 42, కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.

పై నంబరు లో గల కేసులో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా, నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ఈ నవతెలంగాణ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 26-02-2024 న ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన కేసులో అన్నీ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియచేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఒంగోలు
తేది 15.02.2024

ఇట్లు
పంగులూరి గోవిందయ్య
Reg. No 943/1987
అడ్వకేట్ ఒంగోలు

ఘనంగా కే చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - సుల్తాన్ బజార్

మాజీ సీఎం, ఎమ్మెల్యే కె.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎ.వినోద్ కుమార్, శేఖర్ చారి, దిలీప్ గనాటే తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను కాచిగూడ లో డాక్టర్ శిరీష,ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం, కేక్ కటింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన కేసీఆర్ ను జీవితాంతం ప్రజల గుండెల్లో జీవితాంతం గుర్తు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మాదేవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, నర్సింగ్ యాదవ్, రెడ్డపాక రాము, ఆర్కే బాబు, బబ్లు సింగ్, రాజేష్ ఆంటో తదితర నాయకులు పాల్గొన్నారు.

కళారూపాలను నిత్యం మెరుగు దిద్దుకోవలసిన బాధ్యత ప్రతి కళాకారుల పై ఉంది

- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



నవతెలంగాణ-ముషీరాబాద్

కళారూపాలను నిత్యం మెరుగు దిద్దుకోవలసిన బాధ్యత ప్రతి కళాకారుల పై ఉంది అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. శనివారం తెలంగాణ బాలోత్సవం ప్రజాపాటకు నృత్య నిరాజనం అనే కార్యక్రమం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ శని రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరై మాట్లాడుతూ. చిన్నారులు ఆలపించిన దేశభక్తి గీతాలు ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే పాటలు ప్రజల్ని ఆలోచింపచేసే విధంగా ఉన్నా యన్నారు. ప్రజా పాటలను కళారూపాలుగా మలచిన నిత్య గురువులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశంలో9 నృత్యాలు ఉన్నాయని మణి పూర్ ,కథాకళి ,కూచిపూడి భరతనాట్యం, మోహిని అట్టం, ఒడిస్సి లాంటి నృత్యాలు ఉన్నాయని శాస్త్రీయ నృత్యం అంటే శాస్త్రాన్ని అనుసరించి చేసే నృత్యం అని మనిషి పుట్టిన తర్వాతనే శాస్త్రాలు పుట్టాయని అన్నారు. భరత ముని లాంటి వారు "చివరిలో ఒక మాట చెప్తాడు ఏదో నాకు తెలిసినంతవరకు చెప్పాను. చెప్పనివెవైనా ఉంటే లోకం నుంచి చూసి తెలుసుకోవాలి అంటారు ఇప్పుడు భరత ముని చెప్పిందే తెలంగాణ బాలోత్సవం ఆచరిస్తున్న దన్నారు.ఏ ప్రయోగాలు లేకుండా ఫలితాలు రావని కళారూపాలను నిత్యం మెరుగు దిద్దుకోవలసిన బాధ్యత ప్రతి కళాకా రులకు ఉంటుందని ప్రతి కళారూపం ప్రజలకు చేరువ కావాలని అన్నారు. చిన్నారుల్లో ఎంతో ప్రతిభ పాటవాలు ఉన్నాయనేది ఇప్పుడు నాకు అర్థమైంది వాళ్లకు వేదికలు కనిపిస్తే ఆకాశం అంచుల వరకు ఎగబాకుతా రన్నారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి అందరికీ సర్టిఫికెట్స్ మెమొంటోలు మె డల్స్ ను అందజేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె సుజా వతి కొవిధా సహృ దయ ఫౌండేషన్ చైర్మన్ అనూహ్య రెడ్డి, చినుకు సంస్థ పి .ఎస్ మూర్తి, తెలంగాణ బాలోత్స వం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్ సోమయ్య గురువులు రామలక్ష్మి లక్ష్మీదేవి తేజస్విని రేణుక భావన దీప్తి రమణి సిద్ధి అనుదీప్తి తదితరులు పాల్గొన్నారు.

కురుమలు రాజకీయంగా రాణించాలి

- షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ సమావేశంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-ధూల్‌పేట్

కురుమలు రాజకీయంగా రాణించాలనీ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ముస్లింజంగ్ పూల్ వంతెన వద్ద గల రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. షెపర్డ్ ఇండియా సమావేశాన్ని రాష్ట్రంలో జరుపుకోవడం శుభ పరిమాణమన్నారు. కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హర్యానాలో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం విజ్ఞప్తి చేయడం జరిగిందని ప్రభుత్వం తరపున కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజులలో కురుమ సంఘం మరింత బలోపేతం అయ్యేందుకు కురుమ యువత ముందుకు రావాలని కోరారు.

మాజీ కర్నాటక మంత్రి హెచ్ఎం రేవన్న మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రా లలో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు. కురుమలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీశైల మల్లికార్జున దేవస్థానం ప్రాంతాలలో వసతి గృహాలను నిర్మిం చేం దుకు పాటు పడ్డారని, కురుమ సంఘం భవనాన్ని బహుళ అంత స్తులలో నిర్మించిన ఘనత యెగ్గే మల్లేషంకు దక్కిందన్నారు. ఎమ్మె ల్సీ యెగ్గె మల్లేషం మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలలో దశల వారిగా కురుమ వసతి హాస్టల్ భవనాలను నిర్మి ంచి అం దులో ఆకాడమిక్ స్టడీ సర్కిల్లను ఏర్పాటు చేసి నిరుపేద కురు మలకు ఐఏఎస్, ఐపీఎస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జాతీయ సమావేశంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎహెచ్ విశ్వనాథ్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, ఉపాధ్యక్షులు రెక్కాల కొండల్రాజ్, కొలుపుల నరసింహా, కోశాధికారి కట్ట మల్లేషం, రేవల్లి ప్రకాశ్, కెజి కృష్ణ మూర్తి, ఎక్కాల కన్నా, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్ కుమార్, శివకుమార్, కాలె అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల డైరెక్టర్ల వయసు 65కు పెంచాలి



- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

నవ తెలంగాణ-అంబర్‌పేట

విద్యుత్ సంస్థల డైరెక్టర్ల వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమార స్వామి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన శనివారం కాచిగూడ అభినందన్ హెూటల్లో జరి గిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలలో డైరెక్టర్ పోస్టుల కోసం ప్రకటనలు జారీ చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేసిన జీవోల ఆధారంగా గరిష్ఠ వయస్సు పరిమితి 62గా నిబంధన పెట్టారన్నారు. 2012లో జీవో 18లో తెలిపిన ప్రకారం గరిష్ఠ వయస్సు పరిమితి 65గా ఉండేదని, 2013లో జీవో 18ని సవరిస్తూ గరిష్ఠ వయస్సును 62గా పెట్టా రని అన్నారు. అప్పుడు ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 58 సంవత్సరాలు ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచారని తెలిపారు. డైరెక్టర్ పోస్టులకు గరిష్ఠ వయస్సు పరిమితిని 62 నుంచి 65 సంవత్సరాలకు పెంచాలని ఆయన కోరారు. 50 శాతం డైరెక్టర్ పోస్టులను బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గరిష్ఠ వయస్సు పరిమితిని 65కు పెంచకుండా డైరెక్టర్ పోస్టులను భర్తీ చేసినట్లయితే బీసీ, ఓసీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి డైరెక్టర్ పోస్టుల భర్తీలో గరిష్ఠ వయస్సును 62 నుంచి 65కు పెంచి నియామకాలు చేపట్టానలి అన్నారు. డైరెక్టర్ పోస్టుల నియామకాల్లో 50 శాతం పోస్టులను బీసీలచే భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ముత్యం వెంకన్న గౌడ్, జీ.బ్రహ్మేంద్రరావు, పి.యాదగిరి, డాక్టర్ చంద్రుడు. ఆర్.సుధాకర్ రెడ్డి, సి.భానుప్రకాష్, మారం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వేణు, నీలం వెంకటేష్, వేముల రామకృష్ణ,నందగోపాల్, టి.రాజ్కుమార్, జయంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు తప్పక పాటించాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య నియమాలు తప్పక పాటించాలని ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ మోహన్ నగర్ కమ్యూనిటీ హాల్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య ఆరోగ్య సూత్రంలో భాగమైన యోగ వ్యాయామాన్ని ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా చేయాలన్నారు. ఆరోగ్య నియమాలను పాటిస్తూ ఆహ్లాదకరమైన జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవాలన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, భాస్కర్ నేత ,చైర్మన్ నర్సింగ్ రావు, కత్తి నర్సింగరావు, అలవాల సురేష్, బలవంత రాజు, జార్జ్ మహేష్ ,శివ, విద్యార్థి అరుణ్, సత్యనారాయణ బాబు ,శ్రీనివాస్, సదా ముదిరాజ్, గిడియాన్, నిర్మలా దేవి, స్రవంతి, మేరీ, లక్ష్మి, ఉమా రాణి, సుగుణ, మణి, అస్మా బేగం, కంకా మహాలక్ష్మి, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఆటో, మిని బస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనీ సీఐటీయు సౌత్ జిల్లా నాయకులు అబ్దుల్ సతార్ అన్నారు. పురాని హవేలీ ముఖరంజా స్కూల్ వద్ద తలంకుండ్ మేరీ ఆటో డ్రైవ ర్స్ యూనియన్(సీఐటీయు) కమిటీ నాయకులు బాబర్ ఖాన్, షేక్ యాకుబ్, మహమ్మద్ ఆయుబ్ ఖాన్ లతో కలిసి నూతన ఆటో, మినీ బస్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ వేశారు. ఈ కమిటీలో ముఖరంజా స్కూల్ ఆటో డ్రైవర్స్ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దిన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మహిముద్, కార్యదర్శి అబ్దుల్ గఫర్, ట్రెజరర్ సయ్యద్ ముహమ్మద్ కమాల్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అయుబ్, కమిటీ సభ్యులు సయ్యద్ నయీం, మహమ్మద్ హస్సన్ ఖాన్, సయ్యద్ తాజుద్దీన్, ఇనాయతుల్లా ఖాన్, మైసన్ బిన్ ముబారక్, అబ్దుల్ హసన్, షేక్ మజర్ అలీ, మహమ్మద్ యాసిన్, సయ్యద్ సలీం, మహమ్మద్ సలీం, ఎండి అక్బర్, మహమ్మద్ బిన్ మసూద్, ఎండి జుబేర్, ఎండి ఖాన్, తారీక్ అహ్మద్, షేక్ ఫరీద్, మహమూద్, యూసఫ్ తదితరులతో నియమించారు. ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఆటో, మినీ బస్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం తగదు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ- అంబర్‌పేట:

అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ, జమాలస్ట్రీలో శనివారం స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ కలిసి ఎమ్మెల్యే రూ. 24 లక్షల వ్యయంతో చేపటనున్న సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా జమాల్బస్తీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రఘు, ఏఈ సబిత, జలమండలి ఏఈ భావన, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్, డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, బి. కృష్ణాగౌడ్, సునిల్ బిడ్లాన్, ప్రతిభ, బీజేపీ నేతలు సుభాష్ పటేల్, హజారి బాబు, ఎస్.రవియాదవ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ డీఈపై స్థానిక ప్రజలు ఆగ్రహం

- కార్పొరేటర్ ఆగ్రహం



నవతెలంగాణ-అంబర్‌పేట

కాచిగూడ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ డీఈ పై స్థానిక ప్రజలు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల సమస్యలపై ఏదైనా చెప్పాలన్న కూడా చెప్పడానికి ప్రయత్నించిన కూడా వినరని స్థానిక ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేశారు. అదేవిధంగా గత శాసనసభ ఎన్నికల సమీపంలో ప్రధాని నరేంద్రమోదీ నగర పర్యటన సందర్భంగా కాచిగూడ చౌరస్తాలో ఉన్న స్వాతంత్ర్య సరమయోధుడు వీర సావర్కర్ విగ్రహం పెన్సింగ్ను కొంతవరకు జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. అప్పటి నుంచి వీరసావర్కర్ విగ్రహం వద్ద ప్రహరిని పెన్సింగ్ ఏర్పాటు చేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆరోపించారు. విగ్రహం వద్ద పెన్సింగ్ లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విగ్రహం వద్ద పెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఏమాత్రం పట్టించుకోక పోవడంతో శనివారం డీఈ ఎస్.రఘును జమాల్బస్తీలో కార్పొరేటర్ నిలదీశారు. ఈ నెల 26వ తేదీన వీరసావర్కర్ వర్ధంతి ఉండటంతో ఆలోపు పనులు పూర్తి చేయాలని లేకుంటే జీహెచ్ఎంసీ కార్యాలయం వద్దే బైఠాయిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అవలంభిస్తున్న నిర్లక్ష్య పు విధానాలను వెంటనే వీడాలని, లేనిపక్షంలో అవినీతి అధికారుల ఆగడాలను అరికట్టేందుకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. బీజేపీ నేతలు కన్నె రమేష్ యాదవ్, సుభాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ జనవరి సెషన్స్‌లో నారాయణ విద్యార్థుల హవా

- సక్సెస్ మీట్లో విద్యార్థులను అభినందించిన కళాశాల డీన్లు



నవతెలంగాణ- అంబర్‌పేట

నారాయణగూడ డివిజన్ పరిధిలోకి వచ్చే నల్ల కుంట నారాయణ కళాశాలల్లో చదువు తున్న విద్యా ర్థులు జేఈ ఈ మెయిన్స్ జనవరి సెషన్స్‌లో మంచి ప్రతిభ కనబరిచారు. జేఈఈ మెయిన్స్‌లో సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యా ర్థులు మంచి పర్సెంటేజ్లను సాధించారు. ఈ సందర్భంగా మంచి పర్సెం టేజ్‌లు సాధించిన విద్యార్థులతో శనివారం నల్లకుంటలోని కొండల రావు క్యాంపస్‌లో సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. కోర్ డీన్ మహ్మద్ హబీబ్, డీన్ శ్రీనివాస్రెడ్డిల ఆధ్వర్యంలో 99.9 పర్సెంటేజీ సాధించిన పది మంది విద్యార్థులు, 99 లోపు పర్సెంటేజీ సాధించిన 47 మంది విద్యార్థులను ప్రతి ఒక్కరిని ఈ సక్సెస్ మీట్లో అధ్యాపకులు అభినందించారు. అకడమిక్ హెడ్ పవన్ కుమార్ శర్మ, ఏజీఎం మల్లారెడ్డి, డీజీఎం లక్మారెడ్డి, సీనియర్ అకడమిషయన్ కొండలరావు తదితరులు కూడా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణగూడ డివిజన్ పరిధిలో ఇతర పోటీదారులు తమ దరిదాపుల్లో కూడా లేరన్నారు. గతంలో కంటే అధిక మంది ఈసారి మంచి పర్సెంటేజీలు సాధించారని చెప్పారు.

'యువత ఆత్మహత్యలకు కారణం హరీశ్‌రావే

- ద్యమకారుల వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పటు
- తెలంగాణ ద్రోహులకు రాజకీయ పదవులు కట్టబెట్టిన కేసీఆర్
- 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం ఆరోపణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు విద్యార్థులు, యువతను రెచ్చగొట్టి వారి ఆత్మ హత్యలకు కారణమయ్యారని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం లక్డీకాపూల్ లోని సెంట్రల్ కోర్టు హెూటల్ లో 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్జల కాంతం మాట్లాడుతూ గత మాజీ సీఎం కేసీఆర్ 2014 నుంచి 2023 వరకు తెలంగాణ ఉద్యమకారులను తీవ్రంగా అణిచివేసి, వారి నోరు మూయించారని, ప్రశ్నిస్తే కేసులు పెట్టారని ఆరోపించారు.గత 10 ఏళ్ల రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడిచిందని, చావు నోట్లో తలకాయ పెట్టినట్లుగా పాలన సాగిస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు.ఉద్యమకారుల వల్లనే ఆనాడు కేసీఆర్ నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు.ఉద్యమకారుల వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింద న్నారు. తెలంగాణ ద్రోహులకు రాజకీయ పదవులు కట్టబెట్టిన రోజే కేసీఆర్ ఉద్యమ ద్రోహిగా మిగిలిపోయారని ఆయన విమర్శించారు.అనంతరం ఓయూ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, అమరవీరుల కుటుంబానికి రూ.25 వేల పెన్షన్ ప్రకటనపై సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన తొలి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు.ఉద్యమకారుల పట్ల కేసీఆర్ కు గౌరవం లేదన్నారు.కేసీఆర్ ను మరోసారి అధికారంలోకి రాకుండా ఉద్యమకారులు కొట్లాడాలని సూచించారు. ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తే కేసీఆర్ తో ఏ ఒక ఉద్యమకారుడు ఉండరన్నారు.గత ఎన్నికల్లో ఓడిపోయే టికెట్ తనకు కట్టబెట్టి, తన ప్రత్యర్థి గెలవడానికి కేటీఆర్ డబ్బులు ఇచ్చారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుడు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా ఉద్యమకారులకు సరైన వేదిక దొరకలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వేదిక దొరికిందన్నారు.కేసీఆర్ తో ఉద్యమకారులు అప్రమత్తంగా ఉండాలని, ఆయన తెలంగాణ సమాజ ద్రోహి అని విమర్శించారు.తెలంగాణలో ఆయన చరిత్రను పూర్తిగా తుడిచివేయాలన్నారు.కాంగ్రెస గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు టికెట్ కేటాయించలేదని, ఆ తప్పిదం పార్లమెంట్ ఎన్నికల్లో చేయరాదని కోరారు.ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి ఉద్యమకారులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. నియో జకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ విక్టోరియా కేఫ్ ఎస్ బి ఐ చౌరస్తా వద్ద 20.75 లక్షల వ్యయంతో నూతన మంచినీటి పైప్లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలో పలు బస్తీల్లో చాలా ఏళ్లుగా మంచినీటి సరఫరాలో ప్రెషర్ సమస్య ఉందన్నారు. విడతల వారీగా లో ప్రెజర్ మంచినీటి సమస్యను పరిష్కా రానికి అత్యధిక నిధులు కేటాయించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామన్నారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, పాశం రవి, పున్న సత్యనారాయణ, ఎస్టీ ప్రేమ్, హనుమంతు, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తిక్ రెడ్డి , ఏరియా మేనేజర్ కృష్ణ మోహన్,వర్క్ సూపర్‌వైజర్ శంకర్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, రాజు,బాలకృష్ణ,సత్తి రెడ్డి ,ఆకుల సురేందర్,ప్రకాష్ యాదవ్,నవీన్ కుమార్,సురేష్, రాజేందర్, ఆనంద్ రావు, తులసి,సంయుక్త రాణి,సంధ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ప్రపంచంలో తల్లిదండ్రులు పిల్లలతో స్వయంగా పుస్తకాలు చదివించాలి

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ సందర్శన



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆధునిక యుగంలో డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదువుతూ తమ పిల్లలకు కూడా స్వయంగా పుస్తకాలు చదివించాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. దోమలగూడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ 36వ జాతీయ పుస్తక ప్రదర్శన ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై ప్రతి బుక్‌స్టాల్‌ను సందర్శించి పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ. ఆధునిక ప్రపంచంలో పెరుగుతున్న టెక్నాలజీ పెరిగిపోవడంతో పుస్తకాలు చదవడం పూర్తిగా తగ్గిందన్నారు. ప్రతి ఒక్కరు పుస్తక పట నాన్ని జీవితంలో భాగంగా అలవర్చుకోవాలన్నారు. తాము చదవడమే కాకుండా తల్లిదండ్రులు పిల్లలతో స్వయంగా పుస్తకాలు చదివించాలన్నారు. యువతి యువకులు సమాజంలో జరిగే ప్రతి సమస్యపై స్పందిస్తూ తమ పరిజ్ఞానాన్ని మరింత పెంచుకో వాలన్నారు. జీవితమే ఒక పుస్తకమని అటువంటి పుస్తకాన్ని చదువుతూ తమ జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలని ఆకాంక్షిం చారు. విజ్ఞానవంతులతోనే సమాజంలో సంస్కారం పెరిగి జీవనజ్యోతిను వెలుగుతాయని ప్రజలు తమ అమూల్యమైన సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించి సమాజ శ్రేయస్సులో పాలుపంచుకోవాలన్నారు. తాను ప్రతిరోజు రాత్రి సమయంలో 9 గంటలనుంచి 11 గంటల వరకు పుస్తక పఠనం చేస్తానని తన జీవితంతో పుస్తక ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, కార్యదర్శి ఆర్ వాసు పాల్గొన్నారు

'తెలంగాణ గాంధీ కేసీఆర్'

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ గాంధీ కేసీఆర్ అని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం హిమాయత్ నగర్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి ఉద్యమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టిన కేసీఆర్ అన్ని వర్గాలను కలుపుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం ఆవిర్భవించందన్నారు.రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

ఈ లక్షణాలను గుర్తించారా...?

మానవ శరీరంలోని వివిధ అవయవాలు ఎన్నో పనులు చేస్తుంటాయి. అన్ని వయసుల వారికి బాడీకి పోషకాలు అవసరం. ఆరోగ్య పరంగా చోటుచేసుకునే కొన్ని కొన్ని మార్పులకు, శరీరంలో కొన్ని లోపించడం కారణం కావచ్చు. అందులో బాడీ పెయిన్స్, సడెన్‌గా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు ఉంటాయి. సాధారణంగా ముసలివారు కాళ్ళనొప్పులు, చేయి నొప్పులని పట్టించుకోరు. కానీ వయసులో ఉన్నవారికీ ఈ నొప్పులు వస్తుంటే మాత్రం ఆలోచించాల్సిన విషయమే. వాటిని త్వరగా గుర్తిస్తే, సమస్యను అంతే త్వరగా పరిష్కరించుకోవచ్చు. లేదంటే పెద్ద సమస్యలకుదారి తీయవచ్చు. వీటికి సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవడం చాలా ముఖ్యం. వీటిలో ప్రధానం చెప్పుకోవలసినది కాల్షియం లోపం. దీని వల్ల శరీరంలో ఏమేమి సమస్యలు వస్తుంటాయి. కాల్షియం మెరుగుపరుచుకునేందుకు ఏమేం చేయాలో ఇప్పుడు చూద్దాం..

శరీరంలో కాల్షియం లేకపోవడం వల్ల అనేక సమస్యలొస్తాయి. ఆరోగ్యకరమైన ఎముకలు, దంతాలకి కాల్షియం చాలా ముఖ్యమైనది. చిన్నప్పట్నుంచి పాల ఉత్పత్తులు తీసుకునేవారికి ఎముకల సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువ. సాధారణంగా యుక్త వయస్సు, వృద్ధాప్యంలో మాత్రమే ఎముక సంబంధిత సమస్యలొస్తాయి. కనుక పాలతో పాటు పెరుగు, బచ్చలికూర, బ్రకోలీ, ఆకుకూరలు, కాల్షియం ఎక్కువగా ఉండే కూరగాయలు తీసుకోవాలి.

ఏర్పడే సమస్యలు

- శరీరంలో కాల్షియం లోపించడం వల్ల ఇమ్యూనిటీ సమస్య ఏర్పడుతుంది. దీని వల్ల తరచుగా వ్యాధికారక క్రిములు మన ఆరోగ్యంపై దాడి చేసి అనారోగ్యానికి గురిచేస్తాయి.
- శ్వాసకోశ, పేగుల్లో ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది.
- కాల్షియ లోపం ఉన్నవారికి రెగ్యులర్‌గా ఎముకలు, కీళ్ళ నొప్పులు వస్తాయి.
- కాల్షియం స్థాయి తక్కువగా ఉంటే రాత్రి నిద్ర సరిగ్గా పట్టకపోవడం, తద్వారా మానసిక సమస్యలుంటాయి.
- గోర్లు బలహీనంగా మారి విరిగిపోతుంటాయి.
- దంతాల నొప్పులు కూడా కాల్షియం లోపం వల్లే కావచ్చు.
- కండరాల నొప్పులకు కూడా కాల్షియం లోపం కారణమయి వుండవచ్చు.
- ఆడవారిలో కాల్షియం లోపం ఉంటే పీరియడ్స్ టైమ్‌లో వారికి నొప్పి ఎక్కువగా ఉంటుంది. బాడీలో తగినంత కాల్షియం ఉంటే నొప్పి తగ్గుతుంది. కానీ, కాల్షియం తక్కువగా ఉంటే అధిక రక్తస్రావం, నొప్పి ఎక్కువగా ఉంటుంది.
- మహిళల్లో గర్భాశయం సరైన పెరుగుదల, అండాశయాల హార్మోన్ ఉత్పత్తిలో కాల్షియం కీ రోల్ పోషిస్తుంది.

కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు

పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువ కాల్షియం ఉన్న ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

- పాలు, పాల పదార్థాలలో అధికంగా కాల్షియం ఉంటుంది. అందువల్ల వాటిని రోజూవారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.



- మనం అప్పుడప్పుడు చపాతీల రూపంలో తీసుకునే గోధుమ పిండిలోనూ కాల్షియం మోతాదు ఉంటుంది.
- ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్, క్యాప్సికం, బ్రకోలి వంటి కూరగాయలు రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.
- ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా పాలకూరలో కాల్షియం మోతాదు ఎక్కువగా ఉంటుంది.
- కిస్‌మిస్, బాదం, జీడిపప్పు వంటి డ్రైఫ్రూట్స్‌లోనూ కాల్షియం ఉంటుంది.
- రోజుకొక ఉడకబెట్టిన గుడ్డు తినాలని గవర్నమెంటే సూచిస్తుంది.
- లివర్, బోన్‌లెస్ చికెన్‌లోనూ కాల్షియం మోతాదు ఎక్కువగా ఉంటుంది.
- చేపలు తినడం వల్ల కాల్షియం పుష్కలంగా అందుతుంది.



నా గూడెం ప్రజలు గుర్తొచ్చారు

పచ్చి బాలింత... పురిటి నొప్పుల బాధ తీరనే లేదు. బిడ్డకు జన్మనివ్వడమంటే మహిళకు మరో జన్మ అంటారు. కానీ ఆమె లక్ష్యం ముందు ఆ బాధ దూది పింజలా ఎగిరిపోయింది. బిడ్డకు జన్మనిచ్చిన రెండు రోజులకే సివిల్ జడ్జి పరీక్షలకు హాజరయింది. ఇప్పుడు తన రాష్ట్రంలోనే తొలి గిరిజన మహిళా జడ్జిగా చరిత్ర సృష్టించింది. ముఖ్యమంత్రి ప్రశంసలు సైతం అందుకుంది. ఆమే 23 ఏండ్ల శ్రీపతి.

తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లాలోని జవధు కొండలలోని ప్రశాంతమైన ప్రకృతి అందాల మధ్య పుట్టి పెరిగారు శ్రీపతి. పులియూర్ ఆమె సొంతగ్రామం. తండ్రి కలియప్పన్. వీరికి ముగ్గురు పిల్లలు. శ్రీపతి వీరి పెద్ద కూతురు. పోడుభూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. తిరువణ్ణామలై గిరిజన గ్రామాల్లో చదువుకునేందుకు సరైన సదుపాయాలు లేవు. చదువుకునేందుకే కాదు అసలు ఎలాంటి సౌకర్యాలు లేని మారుమూల గ్రామం అది. ప్రపంచంతో సంబంధమే ఉండదు. ఇక చట్టాలు, హక్కుల గురించి ఎలా తెలుస్తుంది. వారికి సాయం చేసేదెవరు. వారి జీవితాలను బాగుచేసేదెవరు. ఇవన్నీ శ్రీపతిని ఆలోచింపజేశాయి.



పిల్లల చదువు కోసం...

వీళ్ల నివసించే గూడెం నుండి బస్సెక్కడానికి 15 కిలో మీటర్లు నడవాలి. తిండికి కష్టంగా ఉన్నా పిల్లల్ని చదివించాలనేది ఆ తండ్రి బలమైన కోరిక. అందుకే పిల్లల చదువు కోసం ఆ తండ్రి గ్రామానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న యలగిరి హిల్స్ (తిరుపట్టూరు జిల్లా)కు వలస వచ్చాడు. ఇక్కడా పోడు వ్యవసాయమే అయినా పిల్లలు ఇంటర్ వరకు చదువుకునేందుకు మిషనరీ స్కూల్ ఉంది. అందుకే ఎంత కష్టమైనా అక్కడే ఉండాలని భావించాడు. ఆ మిషనరీ స్కూల్లోనే శ్రీపతి తమిళ మీడియంలో ఇంటర్ వరకు చదువుకున్నారు. 'ఇప్పుడు నీ బిడ్డ చదివి ఏం చేయాలి' అంటూ బంధువులు, సన్నిహితులు ఎగతాళి చేస్తూ ఇబ్బంది పెట్టినా, వాళ్లు తమ బిడ్డను చదువు విషయంలో ప్రోత్సహించారు. ఇంటర్ అయ్యాక లా చదవాలని శ్రీపతి నిర్ణయించుకుంది. శ్రీపతికి లా చదువుతుండగానే పెండ్లి చేశారు.

సమాజానికి సమాధానం చెబుతూ...

భర్త వెంకటేశన్ అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆమె చదువుపై ఉన్న ఆసక్తితో పెండ్లి తర్వాత కుటుంబ బాధ్యతలూ చూస్తూనే ఎల్‌ఎల్‌బి పూర్తి చేశారు. కుటుంబ కట్టుబాట్లు భరిస్తూ, పెండ్లి తర్వాత చదువు అవసరమా అనే సమాజానికి సమాధానం చెబుతూ తన చదువును కొనసాగించారు. చదువు పూర్తయ్యాక సివిల్ జడ్జి పోస్ట్ కోసం టి.ఎస్.పి.ఎస్.సి పరీక్ష రాసే సమయానికి ఆమె నిండి గర్భిణి. అయినప్పటికీ బిడ్డకు జన్మనిచ్చి పరీక్షకు హాజరయ్యారు. ఇటీవలె పరీక్షా ఫలితాలు వచ్చి సివిల్ జడ్జిగా పోస్ట్ వచ్చింది. తాను వెళ్ళే మార్గంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ శ్రీపతి తన లక్ష్యంపైనే దృష్టిపెట్టారు. కాబట్టే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నారు.

ప్రసవమైన రెండో రోజే...

కొండ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకుని తరతరాలుగా బతుకుతున్న 'మలయలి' తెగలో ఆడపిల్లలు చదువుకోడం చాలా విశేషం. అలాంటిది లా చేయడం ఇంకా విశేషం. ఇక సివిల్ జడ్జి అంటే గొప్ప చరిత్రే. పైగా బిడ్డకు జన్మనిచ్చిన రెండు రోజులకే ఆమె పరీక్షకు హాజరై వార్తల్లో నిలిచారు. కాన్పు అయిన రెండో రోజే తన గ్రామం నుండి నాలుగు గంటలు ప్రయాణించి పరీక్ష రాసేందుకు బిడ్డతో సహా చెన్నై వెళ్ళారు. ఈ ప్రయాణంలో ఆమెకు భర్త వెంకటేశన్, తండ్రి కలియప్పన్ తోడుగా ఉన్నారు. అంతే కాదు ఆమెకు తల్లి నుండి కూడా పూర్తి మద్దతు లభించింది. తాను సాధించిన ఈ విజయానికి వారే మూల స్తంభాలని ఆమె చెబుతున్నారు.

అవకాశాలు దక్కాలి

'నిరుపేద కొండ గ్రామానికి చెందిన గిరిజన మహిళ ఇంత చిన్న వయసులో ఈ ఘనత సాధించడం చూసి నేను సంతోషిస్తున్నాను. ఆమెకు అభినందనలు. తనకు మద్దతుగా ఉన్న తల్లి, తండ్రి, భర్తకు కూడా ధన్యవాదాలు. సామాజిక న్యాయం అనే పదాన్ని కూడా ఉచ్చరించడానికే ధైర్యం చేయని కొందరికి తమిళనాడు చెప్పే సమాధానమే శ్రీపతి లాంటి వారి విజయం. తమిళ మీడియంలో చదువుకున్న వారికి ఉద్యోగాల్లో అవకాశం కల్పించే విధంగా ద్రవిడ మోడల్‌ను ప్రవేశ పెట్టడంతో ఈ రోజు శ్రీపతి ఈ విజయం సాధించారు. తనలా మారుమూల ప్రాంతాల వారికి అవకాశాలు దక్కాలి' అంటూ తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆమెకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



డాక్టర్లు ఒప్పుకోలేదు

జడ్జి కావాలన్నది నా కల. ఇంతలో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ పడింది. ఆ సమయంలో నేను గర్భవతిని. అయినా అప్లయ్ చేశాను. తీరా చూస్తే పరీక్ష తేదీ, నా ప్రసవం తేదీ ఒకే రోజు వచ్చాయి. దాంతో ఇక ఈ పరీక్ష నేను రాయలేనని ఆశ కోల్పోయాను. కానీ డెలివరీ డేటుకు ఒకరోజు ముందే నాకు పాప పుట్టింది. దాంతో మళ్లీ నాలో ఆశ చిగురించింది. అయితే డెలివరీ అయిన ఒక్క రోజుకే అంత దూరం ప్రయాణానికి డాక్టర్లు ఒప్పుకోలేదు. కానీ నేను ఈ పరీక్ష రాయాల్సిందే నని బతిమలాడుకున్నాను. దీంతో వారి ఆధ్వర్యంలోనే 200 కి.మీ ప్రయాణించాను. అంతదూరం వెళ్ళనైతే వెళ్ళాను కానీ బాగా నీరసంగా అనిపించింది. పరీక్ష రాయలేనేమో అని భయపడ్డాను. ఆ క్షణంలో నా గూడెం ప్రజలను గుర్తు చేసుకున్నాను. ఆ కష్టాలు గుర్తొచ్చి తిరిగి ధైర్యం నింపుకున్నాను. చివరకు నా శ్రమ ఫలించింది. సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఇంత కష్టపడి చదివించిన మా నాన్నకు, అన్నివిధాలుగా సపోర్ట్ చేసిన మా అమ్మకు, నా భర్తకు కృతజ్ఞతలు' అంటూ ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్‌ఎల్‌వీ-ఎఫ్ 14 ప్రయోగం విజయవంతం...

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయోగాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగించి ఘనవిజయం సాధించారు. తిరుపతి జిల్లా శ్రీహరి కోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్‌ఎల్‌వీ- ఎఫ్ 14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డీఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు. 2275 కిలోలు బరువు ఉన్న కనీసం 10 సంవత్సరాల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3 డీఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్నికాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యలోకి చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డీని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయినా శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్ శాట్ 3డీఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగించారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జీఎస్‌ఎల్‌వీ) సిరీస్‌లో ఇప్పటికే 15రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. 2000 కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోలుగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల జీఎస్‌ఎల్వీ ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞానంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి.

ఇకపై పాఠశాలల్లో వాటర్ బ్రేక్..

తిరువనంతపురం: రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో కేరళ ప్రభుత్వం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల్లో విద్యార్థులకు లంచ్ బ్రేక్ ఇచ్చినట్టుగా వాటర్ బ్రేక్ ఇవ్వనుంది. వేసవిలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా, తగినంత నీరు తాగేలా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలల్లో "వాటర్-బెల్" విధానాన్ని అమలుచేయాలని యోచిస్తోంది. 2019లో దేశంలో మొదటిసారి ఈ విధానాన్ని కేరళలోని కొన్ని పాఠశాలల్లో ప్రారంభించామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిత్వ కార్యాలయం తెలిపింది. అనంతరం ఈ విధానాన్ని కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు సైతం అమలుచేశాయని పేర్కొంది. దీనిని పరిగణనలోకి తీసుకొని ఈ నెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో అమలుచేయనున్నట్టు తెలిపింది.

ఇందులోభాగంగా పాఠశాలల్లో ఉదయం 10.30, మధ్యాహ్నం 2.30 గంటలకు ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు నీరు తాగడానికి విరామం ఇవ్వనున్నారని తెలిపారు. ఇది పిల్లల్లో డీహైడ్రేషన్, ఇతర అనారోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుందని వివరించారు. ఇదిలాఉండగా, కేరళ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిర్వహణ అథారిటీ (కేఎస్‌డీఎంఏ) కన్నూరు, కొట్టాయం, కొయ్‌కోడ్, అలప్పుళ జిల్లాల్లో సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతలను సూచిస్తూ హెచ్చరిక జారీ చేసింది. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు సూచించింది.

కేంద్ర మంత్రికి నిరసన సెగ

బెంగళూరు: కేంద్ర మంత్రి, కర్నాటక బీజేపీ ఎంపీ శోభా కరంద్లాజే స్థానిక మత్స్యకారుల నుంచి నిరసన సెగ ఎదుర్కొన్నారు. తమ కోసం ఆమె ఏం చేశారంటూ వారు నిలదీశారు. గురువారం ఉడిపిలో జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శోభాతో మత్స్యకారుల సంఘం నాయకుడు కిషోర్ సువర్ణ, మరి కొందరు మాట్లాడారు. మాల్పే నుంచి ఉడిపి వరకు హైవే నిర్మాణంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పదేండ్లుగా మీకు ఓటేస్తూనే ఉన్నాం.. మాకేం చేశారు. ఈ ప్రాంత ప్రజలను పిలిచి మీటింగ్ పెట్టారా? ఆ పనీ ఎందుకు చేయలేదు. మీరు మా ప్రజాప్రతినిధి కాదా? మీకు బాధ్యత లేదా? ఆ రహదారికి సంబంధించి ఎందుకు చర్యలు తీసుకోలేదు?' అని ఆమెను ప్రశ్నించారు. కాగా, ఈ అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఫోన్‌లో మాట్లాడానని శోభా అన్నారు. దీనిపైనా మత్స్యకార నేతల ఆమెను నిలదీశారు. 'కేంద్ర మంత్రి గడ్కరీ అబద్ధాలు చెబుతున్నారని రాత పూర్వకంగా ఇవ్వండి. మేం మిమ్మల్ని మళ్లీ అడగం' అని మరొకరు అన్నారు. గోతులమయంగా మారిన మూడున్నర కిలోమీటర్ల రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖలో భారీ అవినీతి

(మొదటిపేజి తరువాయి)

వ్యాప్తంగా ఒకే విధానాన్ని అవలంబిస్తున్నారు. ఏ ఆస్తికైనా స్టాంప్ డ్యూటీ కింద 5.5 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజు కింద 0.5 శాతం, ట్రాన్స్‌ఫర్ చార్జీల కింద 1.5 శాతం, మ్యూటేషన్ చార్జీల కింద 0.1 శాతం సుంకం విధిస్తారు. మొత్తంగా చూస్తే ప్రభుత్వం నిర్ణయించిన ఆస్తుల విలువలో 7.6 శాతం సుంకం వసూలు చేస్తారు. అయితే ఈ ఆస్తులను వెలకట్టడలో మాన్యువల్ విధానం అవలంబించడం వల్ల అనేక అవకతవకలు జరగుతున్నాయని 2013లో కార్డ్ సెంట్రల్ ఆర్కిటెక్చర్ (సీసీఏ) అనే డిజిటల్ విధానం తీసుకొచ్చారు. అందులో సైతం అనేక లోపాలుండటంతో ఆస్తులకు విలువ కట్టడంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయాన్ని కాగ్ తన నివేదికలో ఎత్తి చూపింది.

కాగ్ బయట పెట్టిన అవినీతి

మార్కెట్ విలువను తగ్గించి ఎడాపెడా రిజిస్ట్రేషన్లు చేశారని కాగ్ పరిశీలనలో వెల్లడైంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,456 దస్తావేజులను పరిశీలించగా 375 దస్తావేజుల్లో రూ.3.44 కోట్ల మేర తక్కువ లెక్కలు కట్టినట్టు తేల్చింది. ఒకే కంపెనీ తమ ఆస్తులను తనఖా పెట్టి ఒకటి కంటే ఎక్కువ ఆర్థిక సంస్థలనుంచి రుణాలు తీసుకుంది. తీసుకున్న రుణం రూ.673.46 కోట్లపై 0.5 శాతం కాకుండా ఒక్కొక్క దానిపై రూ.10,000 ఫీజును మాత్రమే వసూలు చేసినట్టు గుర్తించారు. దీని వల్ల మూడు కేసుల్లో రూ.3.36 కోట్లు తక్కువగా ఫీజు వసూలైనట్టు పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చేసిన తనిఖీల్లో 28 దస్తావేజుల్లో రూ.1.46 కోట్ల తక్కువ సుంకం విధించినట్టు గుర్తించారు. 19 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో లావాదేవీలు తప్పుగా వర్గీకరించడం వల్ల 37 రిజిస్ట్రేషన్లలో రూ.1.36 కోట్ల మేర స్టాంప్ డ్యూటీ తక్కువగా విధించారు. ఇలాంటి అనేక ఘటనలు చోటు చేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నారు.

తెలంగాణ ఆవిర్భావం నుంచి రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం

2015-16	రూ.3,786
2016-17	రూ.4,249
2017-18	రూ.5,177
2018-19	రూ.6,612
2019-20	రూ.7,061
2020-21	రూ.5,260
2021-22	రూ.12,364

ఎనిమిది రోజులు.. 45 గంటలు..

(మొదటిపేజి తరువాయి)

సభ్యులు వివిధ అంశాలపై ప్రసంగించారు. సభలో 45.32 గంటలపాటు కార్యకలాపాలు కొనసాగాయి. కేఆర్‌ఎమ్‌బీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించబోమంటూ ఒక తీర్మానం, కులగణనపై మరో తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. మూడు బిల్లులకు సభ ఓకే చెప్పింది. ఒక అంశంపై (సాగునీటి పారుదల రంగం) లఘు చర్చను చేపట్టారు. సభలో అధికార కాంగ్రెస్‌కు 64 మంది, ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు 39, బీజేపీకి 08, ఎంఐఎంకు 7, సీపీఐకి ఒక్కరేసి సభ్యులున్నట్టు స్పీకర్ ప్రకటించారు. గత డిసెంబరులో నిర్వహించిన సమావేశాలకు ప్రమాణ స్వీకారం చేయని కారణంగా రాలేకపోయిన మాజీ సీఎం కేసీఆర్, ప్రమాణ స్వీకారం చేసిన (ఈనెల ఒకటిన ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు) తర్వాత జరిగిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలకూ డుమ్మా కొట్టటం గమనార్హం. మరోవైపు కేఆర్‌ఎమ్‌బీ వ్యవహారంపై బీఆర్‌ఎస్ నల్లగొండలో సభలో నిర్వహించిన రోజే (ఈనెల 13)... ప్రభుత్వం కూడా మేడిగడ్డ పర్యటనను చేపట్టింది. అధికార కాంగ్రెస్‌తోపాటు ఎంఐఎం, బీజేపీ, సీపీఐ ఎమ్మెల్యేలు, పలువురు ఎమ్మెల్యేలు ఈ పర్యటనలో పాల్గొన్నారు. పోటాపోటీగా నిర్వహించిన ఈ రెండు కార్యక్రమాల్లో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ చేసిన రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

గోద్రెజ్ భూ దాహం

(మొదటిపేజి తరువాయి)


కనిపించడం లేదు. నాడు కేటాయించిన 113.15 ఎకరాల అసైన్డ్ భూమి పక్కనే ఉన్న 60 ఎకరాల పట్టా భూములు సైతం లాక్కోవాలని గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ప్రయత్నిస్తోందని ఆరోపణలున్నాయి. ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన దానికన్నా అదనంగా భూములు ఇవ్వాలని సంబంధిత రైతులపై ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వం సైతం ఆ భూమి కోసం నోటిఫికేషన్ విడుదల చేయడంతో సంబంధిత 30 మందికి పైగా రైతుల్లో ఆందోళన నెలకొంది.

హైకోర్టును ఆశ్రయించిన బాధితులు..

అప్పట్లో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరించారు. నూతన ప్రభుత్వం వచ్చాక డిసెంబర్ 28వ తేదీన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం 60 ఎకరాలు కేటాయించింది. వెంటనే రైతులు హైకోర్టులో రిటిపిటిషన్ దాఖలు చేశారు. తిరిగి జనవరి 9న సైతం మరోమారు పిటిషన్ ఇచ్చారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలు పండే సారవంతమైన భూములను ఉద్దేశపూర్వకంగా లాక్కునే యత్నానికి కంపెనీ దిగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు పంటలు పండే ఈ భూముల్లో నుంచే ఎన్నెస్పీ ఎడమ కాల్వ సైతం పోతుంది. దాంతో పాటు దెయ్యాల వాగు, బోర్లు, బావులు నీటి వనరులుగా ఉండటంతో పంటలు పుష్కలంగా పండుతున్నాయి. అశ్వారావుపేటలో 50 ఎకరాల్లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే ఇక్కడ 113.15 ఎకరాలు కేటాయించినా అది చాలదన్నట్టు 60 ఎకరాల భూములను కూడా లాక్కోవాలని కార్పొరేట్లు యత్నిస్తున్నారని రైతులు వాపోతున్నారు. దీనిపై బాధిత రైతులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తమ బాధను చెప్పుకొని, న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

సారవంతమైన భూములెలా ఇస్తాం..
- చల్లగుండ్ల రవి, బాధిత రైతు


ఏటా రెండు పంటలు పండే భూములు తీసుకుంటామంటే ఊరుకోం. అవసరానికి మించి భూములు కేటాయించమని గోద్రేజ్ కంపెనీ అడగటం, ప్రభుత్వాలు కూడా నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదు. అధికారికంగా కేటాయించిన భూమి కన్నా అదనంగా అడిగే హక్కు కంపెనీకి ఎలా ఉంటుంది.



113.15 ఎకరాలు మాత్రమే కేటాయించాం.. - తఫజల్ హుస్సేన్, కొణిజర్ల తహసీల్దార్

గత ప్రభుత్వం 113.15 ఎకరాల భూమిని గుబ్బగుర్తి రెవెన్యూలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి అధికారికంగా కేటాయించింది. అంతకుమించి కావాలని నోటిఫికేషన్ వెలువడటంతో రైతులు కోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయం, కోర్టు తీర్పు ప్రకారం ముందుకెళ్తాం.

అదనపు భూమిని ఇచ్చేదెక్కడిది?
- బొంతు రాంబాబు, తెలంగాణ రైతుసంఘం, ఖమ్మం జిల్లా కార్యదర్శి



అదనపు భూమిని కార్పొరేట్లు అడుగుతారు. ఇప్పటికే కేటాయించిన దానికన్నా మించి ఎక్కువ ఇచ్చారు. కేటాయించిన భూముల రైతులకు కూడా అరకొర పరిహారం ఇచ్చారు. అది చాలదన్నట్టు ఇప్పుడు 60 ఎకరాలు ఇవ్వాలని కంపెనీ అడుగుతోంది. వాళ్ల అడిగినంత ఇచ్చుకుంటూ పోదామా? కార్పొరేట్ల భూ దాహానికి ప్రభుత్వాలు వంతపాడటం సరికాదు.

రాహుల్ యాత్రకు బ్రేక్

వారణాసి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు శనివారం స్వల్ప అంతరాయం ఏర్పడింది. వారణాసిలో యాత్రను అర్థాంతరంగా ముగించుకొని ఆయన కేరళలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడ్‌కు వెళ్లారు. వాయనాడ్‌లో రాహుల్ ఉండాల్సిన అవసరం ఉన్నందున యాత్రకు తాత్కాలిక విరామం ఇచ్చామని, ఆదివారం ప్రయాగ్‌రాజ్‌లో యాత్ర సాయంత్రం మూడు గంటలకు తిరిగి ప్రారంభమవుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ తెలిపారు.

అంతకుముందు రాహుల్ యాత్ర వారణాసిలో ప్రవేశించింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర నేతలతో కలిసి ఆయన కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. వాయనాడ్‌లో శుక్రవారం ఉదయం ఏనుగు జరిపిన దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం కోజికోడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. చనిపోయిన వ్యక్తి పాల్ పర్యాటక శాఖలో గైడ్‌గా పనిచేస్తున్నాడు. గత వారం కూడా ఓ ఏనుగు జరిపిన దాడిలో అజి అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వరుస ఘటనల నేపథ్యంలో వాయనాడ్‌లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గత 17 రోజుల్లో వన్యప్రాణుల దాడుల్లో ముగ్గురు చనిపోయారు. ఈ నేపథ్యంలో శనివారం వాయనాడ్ జిల్లాలో హర్తాళ్ నిర్వహించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని ప్రజలు డిమాండ్ చేశారు. దుకాణాలు, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. రోడ్లపై వాహనాలేవీ నడవలేదు. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, బీజేపీ ఈ హర్తాళ్‌కు పిలుపునిచ్చాయి. పల్పల్లీలో ఆందోళన హింసకు దారితీసింది. నిరసనకారులు అటవీ శాఖ వాహనాన్ని ధ్వంసం చేశారు.

సాహితీవేత్త గుల్జార్‌కు జ్ఞానపీఠ్ అవార్డు

(మొదటిపేజి తరువాయి)

చేసిన కృషికి గాను 2002లో సాహిత్య అకాడమీ అవార్డు, 2013లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, 2004లో పద్మభూషణ్ సహా కనీసం 5 జాతీయ చలనచిత్ర అవార్డులు అందుకున్నారు. గుల్జార్ ప్రసిద్ధ రచనలు చాంద్ పుఖ్‌రాజ్ కా, రాత్ పష్మినే కి , పంచ్ పాంచ్ పచత్తర్. గుల్జార్ అసలు పేరు సంపూర్ణ సింగ్ కల్రా. అతను అవిభక్త భారతదేశంలోని జీలం జిల్లాలోని దేనా గ్రామంలో 1934 ఆగస్టు 18న జన్మించారు. తండ్రి పేరు మఖన్ సింగ్. చిరు వ్యాపారి. తల్లి మరణానంతరం ఎక్కువ సమయం తండ్రితోనే జీవించాడు. అయితే చదువుపై పెద్దగా ఆసక్తి లేకపోవడంతో 12వ తరగతి పరీక్షలో కూడా ఫెయిల్ అయ్యాడు. అయితే సాహిత్యం పట్ల ఆసక్తి మాత్రం ఎక్కువగా ఉండేది. రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ చంద్ అతని అభిమాన సాహితీవేత్తలు.

22 భాషల్లో పరిజ్ఞానం, 100 కంటే ఎక్కువ పుస్తకాలు

అయోధ్యలో రామయ్య జన్మించాడు అని ప్రధాన సాక్ష్యం చెప్పిన జగద్గురు రామభద్రాచార్యులు పుట్టిన 2 నెలలకే కంటి చూపు కోల్పోయారు. సంస్కృత భాషా పండితుడు. జగద్గురు రామభద్రాచార్యులు అనేక భాషలలో జ్ఞాని, 100 కి పైగా పుస్తకాలు రచించారు.

తమిళనాడులో ఘోరం

పోలీసులు, ఫైర్ విభాగం ప్రమాద స్థలానికి చేరుకున్నది. గాయాలపాలైనవారిని దగ్గరలోని ఆస్పత్రిలో చేర్పించారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారనీ, తీవ్ర గాయాలపాలైన ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుగుతున్నదని చెప్పారు.

తమిళనాడులోని బాణాసంచా ఫ్యాక్టరీల్లో పేలుళ్ల స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గతంలోనూ పలు ఫ్యాక్టరీల్లో ఇలాంటి పేలుళ్లే జరిగి ప్రాణ, ధన నష్టానికి దారి తీశాయి. గతేడాది రాష్ట్రంలోని క్రిష్ణగిరిలో గల ఒక ఫ్యాక్టరీలో పేలుడు జరిగి 8 మంది చనిపోయారు. వీరిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. ఫ్యాక్టరీలో పేలుళ్లపై ఉన్నతాధికారులు దృష్టినిసారించాలనీ, ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

నవచిత్రం



వినాయక్ దేశాయ్, అపర్ణాదేవి

మార్చి 1న రాధామాధవం

గ్రామీణ ప్రేమ కథా చిత్రాలు ఈ మధ్య ఎక్కువగా రావడం లేదు. అచ్చమైన ప్రేమ కథను తెరపై చూసి చాలా కాలమే అవుతోంది. ప్రేమకు అర్థం చెప్పేలా ప్రస్తుతం 'రాధా మాధవం' అనే సినిమా రాబోతోంది.
వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో. హీరోయిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమ కథా చిత్రమిది. ఈ మూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. సతీష్ ఈ చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. చక్కని సందేశాత్మక చిత్రమని సినిమా మీద ప్రశంసలు కురిపించారు. మార్చి 1న ఈ మూవీ భారీ ఎత్తున విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ, 'మంచి కంటెంట్ ఉన్న మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. ఈ సినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.
మేక రామకృష్ణ, జయ ప్రకాష్, ప్రియ, నవీన్, రవి శివతేజ, సుమన్, రాచర్ల లాస్య, ధనుష్ ఆచార్య, రాచర్ల మహేష్, శ్రీకాంత్ పర్కాల, సతీష్ కొల్లిపల్లి, శ్రీను, అడెపు మణిదీప్, చిరంజీవి, కామనగరి జ్యోతి, సురభి శ్యామల తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రల్ని పోషిస్తున్నారు.


మెప్పించే సరికొత్త ప్రేమకథా చిత్రం

ఉదయ్ రాజ్ హీరోగా, భామ వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో యం.బంగార్రాజు నిర్మిస్తున్న టీనేజ్ లవ్‌స్టోరీ 'మధురం'. సరికొత్త ప్రేమ కథాంశంతో రూపు దిద్దుకొంటున్న ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకొని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.
దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ,'ఈ సినిమా 1990 నేపథ్యంలో జరిగే ఒక టీనేజ్ లవ్ స్టోరీ. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్ళకు కట్టిన్నట్లు చూపిస్తూ.. ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. యూత్‌ఫుల్ ఎంటర్టైన్మెంట్‌తో పాటు క్యూట్ లవ్‌స్టోరీతో సాగే ఈ చిత్రం యూత్‌కి బాగా కనెక్ట్ అవుతుంది. ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. మా నిర్మాత బంగార్రాజు అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువ అయినా క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని చాలా రిచ్‌గా నిర్మించారు' అని తెలిపారు. 'మా దర్శకుడు రాజేష్ చెప్పిన కథ అద్భుతంగా నచ్చింది.. కొత్తదనం ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు.. అలాగే మా సినిమా కూడా చాలా కొత్తగా, నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం మాకు ఉంది. మా సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను హీరో విశ్వక్ సేన్ రిలీజ్ చేశారు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సమ్మర్‌లోనే సినిమాని రిలీజ్ చేస్తాం' అని నిర్మాత యం. బంగార్రాజు అన్నారు.


ఉదయ్ రాజ్, భాను వైష్ణవి

ఒకే పాత్రతో నేటి భారతం

ఒకే పాత్రతో, సామాజిక సందేశంతో రూపొందిన చిత్రం 'నేటి భారతం'. భరత్ పారేపల్లి దర్శకత్వంలో డా.యర్రా శ్రీధర్ రాజు నటిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాంబేష్ మాట్లాడుతూ, "మేరా భారత్ మహాన్' సినిమా తర్వాత ప్రస్తుతం ఒకే పాత్రతో శ్రీధర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఈ చిత్రం ద్వారా చూపించారు' అని అన్నారు.
'కరోనా తర్వాత వచ్చిన ఆర్థిక, సామాజిక స్థితి గతులపై ఈ చిత్రం ఉంటుంది. ముఖ్యంగా పాలసీ మేకింగ్‌తో పాటు ఆ పాలసీల వెనకాల రాజకీయ నాయకులు స్వార్థాలు, వాటి అమలు తీరు ఇలా పలు సామాజిక అంశాలపై పై మా చిత్రం చేశాం. పెద్దాడమూర్తి ఈ చిత్రానికి అద్భుతమైన మాటలు, పాటలు అందించారు. ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో నటించాను. దీనికి తెరవెనుక హీరో దర్శకుడు భరత్ పారేపల్లి. ఈ చిత్రంలో ఏపీ రాజధాని అంశంతోపాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సున్నితమైన అంశాల గురించి కూడా చర్చించాం' అని నటుడు, నిర్మాత డా. యర్రా శ్రీధర్ రాజు చెప్పారు. దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడుతూ,' ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. శ్రీధర్ రాజు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఇది అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే సినిమా' అని అన్నారు.


యర్రా శ్రీధర్ రాజు

ఆటలు



పట్టు బిగిస్తున్న టీమిండియా

● జైస్వాల్ సెంచరీ ● ఇంగ్లండ్‌ను కట్టడి చేసిన సిరాజ్

రాజ్‌కోట్: మూడో టెస్టులో టీమిండియా పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 319పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో మూడోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. దీంతో భారతజట్టుకు ఇప్పటికే 322పరుగుల ఆధిక్యత లభించింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(104; 133 బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సర్లు) సెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్(65 బ్యాటింగ్) అర్ధ సెంచరీలతో రాణించారు. వైజాగ్ టెస్టులో డబుల్ సెంచరీతో చెలరేగిన యశస్వీ.. రాజ్‌కోట్‌లోనూ వీరంగం సృష్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో సిక్సర్లతో విరుచుకు పడిన యంగ్‌స్టర్ ఈ సిరీస్‌లో రెండో సెంచరీ కొట్టాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో బౌండరీతో శతకం పూర్తి చేసుకున్నాడు. 122 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో సుదీర్ఘ ఫార్మాట్‌లో మూడో శతకం ఖతాలో వేసుకున్నాడు. రోహిత్ శర్మ(30) ఔటయ్యాక కొంతసేపు నిదానంగా ఆడిన యశస్వీ ఆ తర్వాత వేగంగా ఆడాడు. అండర్సన్ బౌలింగ్‌లో వరుసగా 6, 4, 4 బాదిన యశస్వీ.. ఆతర్వాత హార్లేను ఉతికారేస్తూ రెండు సిక్సర్లు కొట్టాడు. దాంతో, స్కోర్ బోర్డు ఒక్కసారిగా పరుగులు పెట్టింది. ఆట కాసేపట్లో ముగుస్తుందనగా యశస్వీ రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత వచ్చిన రజత్ పాటిదార్(0) డకౌట్ కాగా.. నైట్ వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(3 నాటౌట్) జాగ్రత్తగా వికెట్ కాపాడుకున్నాడు. ఓవర్‌నైట్ స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 207పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌ను హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. కుల్దీప్, జడేజా కూడా స్పిన్‌లో చెలరేగడంతో ఇంగ్లండ్ 319 పరుగులకే ఆలౌటయ్యింది. ఓపెనర్ బెన్ డకెట్(153) ఔటయ్యాక.. కెప్టెన్ బెన్ స్టోక్స్(41) ఫర్వాలేదనిపించాడు. లంచ్ తర్వాత పేసర్ సిరాజ్, జడేజా విజృంభించడంతో 20 పరుగుల వ్యవధిలో ఇంగ్లండ్ నాలుగు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌కు నాలుగు, జడేజా, కుల్దీప్‌కు రెండేసి, అశ్విన్, బుమ్రాకు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు..
ఇండియా తొలి ఇన్నింగ్స్: 445ఆలౌట్
ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 319ఆలౌట్
ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (రిటైర్డ్ హర్ట్) 104, రోహిత్ శర్మ (ఎల్‌బి)రూట్ 19, శుభ్‌మన్ (బ్యాటింగ్) 68, రజత్ పటీధర్ (సి)రెహాన్ అహ్మద్ (బి)హార్టలీ 0, కుల్దీప్ (బ్యాటింగ్) 3, అదనం 5. (51ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 196పరుగులు.
వికెట్ల పతనం: 1/30, 2/191
బౌలింగ్: అండర్సన్ 6-1-32-0, రూట్ 14-2-48-1, హార్టలీ 15-2-42-1, మార్క్ వుడ్ 8-0-38-0, రెహాన్ అహ్మద్ 8-0-31-0

బ్లాక్‌హాక్స్‌కు పరాజయం

3-0తో చెన్నై బ్లిట్జ్ గెలుపు ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



చెన్నై: ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ పరాజయం చవిచూసింది. శనివారం చెన్నైలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో 16-14, 15-11, 15-7తో చెన్నై బ్లిట్జ్ చేతిలో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఓటమి పాలైంది. చెన్నై కొత్త ఆటగాడు సమీర్ సూపర్ స్మాష్‌లతో చెలరేగటంతో ఆ జట్టు పైచేయి సాధించింది. హైదరాబాద్ కెప్టెన్ రంజిత్ సింగ్ మెరిసినా.. వరుస సెట్లలోనే మ్యాచ్ చేజారింది. ఆఖరు సెట్లో సైతం హైదరాబాద్ ఊరట దక్కించుకోలేదు.

తెలంగాణ త్రోబాల్ సంఘం ఎన్నిక



హైదరాబాద్ : ది తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది. యూసుఫ్‌గూడలోని వల్లాల గ్రౌండ్స్‌లో జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో వి నవీన్ యాదవ్, కిరణ్ చారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. వెంకట కోమ కోశాధికారిగా ఎన్నికయ్యాడు. హైదరాబాద్ వేదికగా జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్స్ జరుగుతాయని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం వెల్లడించింది. ఏజీఎంలో అసోసియేషన్ సభ్యులు, పది జిల్లాల ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జ్యోతి యర్రాజి జాతీయ రికార్డు

ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

టెహ్రాన్: ఇక్కడ జరుగుతున్న ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజి 60మీ. హర్డిల్స్‌లో జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. శనివారం జరిగిన మహిళల 60మీ. హర్డిల్స్ ఫైనల్లో యర్రాజి 8.12సెకన్లలో గమ్యానికి చేరి ఈ రికార్డును నెలకొల్పింది. ఇంతకుముందు ఈ రికార్డు యర్రాజి(8.22సెకన్లు)గా ఉంది. ఫైనల్లో యర్రాజి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా.. అసుక తెరదా(జపాన్-8.21సెకన్లు), లూ-లి-యు(హాంకాంగ్) 8.26సెకన్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు. గత ఏడాది బ్యాంకాక్‌లో జరిగిన 24ఏళ్ల జ్యోతి 100మీ. హర్డిల్స్‌లో బంగారు పతకాన్ని చేజిక్కించుకోగా.. హాంగ్జౌ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లోనూ రజత పతకంతో మెరిసిన సంగతి తెలిసిందే.

ఎంఎస్‌పీపై పసలేని వాదనలు

•17 లక్షల కోట్ల భారమంటూ తప్పుడు ప్రచారం • వాస్తవ ఖర్చు 50 వేల కోట్లేనంటున్న నిపుణులు •అన్నదాతకు బడ్జెటరీ మద్దతు కూడా కరువు

న్యూఢిల్లీ : కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు చట్టపరమైన గ్యారంటీ ఇవ్వాలంటూ రైతులు భారత్ గ్రామీణ బంద్‌తోపాటు 'ఢిల్లీ ఛలో' కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పిస్తే ప్రభుత్వానికి ఆర్థికంగా భారం పడుతుందని సర్కారు వాదిస్తోంది. తనకు అనుకూలంగా ఉన్న మీడియాకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ ప్రజలను గందరగోళంలో పడేసే ప్రయత్నం చేస్తోంది. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, ఎంఎస్‌పీకి చట్టపరమైన గ్యారంటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతన్నలు గతంలో దేశ రాజధానిలో సంవత్సరం పాటు సుదీర్ఘ ఆందోళన సాగించిన విషయం తెలిసిందే. రైతుల నిరసనకు తలవంచిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దు చేసినప్పటికీ కనీస మద్దతు ధరల డిమాండ్‌ను మాత్రం అంగీకరించలేదు.



ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి తెస్తే...

రెండు రకాలుగా కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించవచ్చునని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. అందులో మొదటిది... పంట ఉత్పత్తులకు ఎంఎస్‌పీ చెల్లించాలని ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి తేవడం. ఈ పద్ధతిలో ఎంఎస్‌పీ కంటే తక్కువ ధరకు ఏ పంటనూ కొనుగోలు చేయకూడదు. మార్కెట్లలో జరిగే వేలంలో కూడా ఎంఎస్‌పీయే ప్రారంభ ధరగా ఉంటుంది. ప్రైవేటు కొనుగోలుదారులు ఎంఎస్‌పీ చెల్లించడానికి ఓ పద్ధతి ఉంది. చెరకు పంటకు సంబంధించి కేంద్రం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే చక్కెర మిల్లులు పెంపకందారులకు ధరను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి చట్టబద్ధత ఉంది. ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలు కేంద్రం సూచించిన ధర కంటే ఎక్కువ ధరనే నిర్ణయిస్తున్నాయి. సరఫరా చేసిన 14 రోజుల్లో సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. మరే ఇతర పంటలోనూ ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పీని ప్రైవేటు వ్యాపారులు చెల్లించాలన్న నిబంధన లేదు.

కోతల బడ్జెట్...

2022-23లో వ్యవసాయ సబ్సిడీకి అయిన వాస్తవ ఖర్చుతో పోలిస్తే 2024-25లో రూ.87,339 కోట్లు తక్కువ కేటాయించారు. ఆహార సబ్సిడీ కేటాయింపులో కూడా రూ.67,552 కోట్ల కోత పడింది. గ్రామీణాభివృద్ధి పథకాలు, ప్రధానమంత్రి కిసాన్ సంచాయి యోజన, సహకారం, ఆహార నిల్వ-గిడ్డంగులు, ప్లాంటేషన్, వరద నివారణ-డ్రైనేజీ, భూసంస్కరణలు, ఎరువుల సబ్సిడీ, ఆహార సబ్సిడీ, పాడి పరిశ్రమ అభివృద్ధి, నేల-నీటి పరిరక్షణ, నీటిపారుదల, పౌష్టికాహారం, గ్రామీణ రోడ్లు, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య రంగాలకు కూడా బడ్జెట్‌లో కోత విధించారు. రైతులు, గ్రామీణ ప్రాంతాలకు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రభుత్వం తన ద్రవ్య విధానంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తోంది. రైతుల సంక్షేమాన్ని, ఆర్థిక బాగోగులను ఫణంగా పెట్టి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది.

అడుగడుగునా వివక్షే

ఏదేమైనా రైతుల విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నది స్పష్టమవుతోంది. రైతులకు బడ్జెటరీ మద్దతు కూడా సరిగా ఉండడం లేదు. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాల కోసం బడ్జెటరీ కేటాయింపులు తగ్గిపోతున్నాయి. 2022-23లో వాస్తవ వ్యయంతో పోలిస్తే ఈ కేటాయింపులు 22.3శాతం తగ్గాయి. 2023-24 సవరించిన బడ్జెట్‌లో సైతం 6శాతం తగ్గాయి. మోడీ ప్రభుత్వం వరుసగా పదోసారి రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇటీవల ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) విమర్శించింది. రైతులు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న ఎంఎస్‌పీకి బడ్జెట్‌లో కేటాయింపులే లేవని గుర్తు చేసింది.



ప్రభుత్వమే కొనుగోలు చేస్తే...

ఇక రెండో మార్గం... రైతులు పండించిన పంట మొత్తాన్నీ ప్రభుత్వమే ఎంఎస్‌పీకి కొనుగోలు చేయడం. దీనివల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. 2019-20లో ఎఫ్‌సీఐ, భారత జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి ప్రభుత్వ సంస్థలు 77.34 మిలియన్ టన్నుల ధాన్యాన్ని, 38.99 మిలియన్ టన్నుల గోధుమలను సేకరించాయి. ధాన్యం సేకరణ కోసం రూ.140,834 కోట్లు, గోధుమల సేకరణ కోసం రూ.75,060 కోట్లు చెల్లించాయి. దీంతో పాటు రూ.28,202 కోట్లతో 105.23 పత్తి బేళ్లను కూడా కొనుగోలు చేశాయి. రూ.10,238 కోట్ల ఎంఎస్‌పీతో 2.1 మిలియన్ టన్నుల శనగలు, రూ.4,176 కోట్లతో 0.7 మిలియన్ టన్నుల బఠానీలు, రూ.3,614 కోట్లతో వేరుశనగ, రూ.3,540 కోట్లతో 0.8 మిలియన్ టన్నుల మినుములు, రూ.987 కోట్ల ఖర్చుతో 0.1 మిలియన్ టన్నుల పెసలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసింది.

వాస్తవానికి దూరంగా...

ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పిస్తే ప్రభుత్వ ఖజానాపై రూ.17 లక్షల కోట్ల భారం పడుతుందని మోడీ సర్కారు చెబుతోంది. అయితే ఈ వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదు. లక్షిత పథకం లేదా ధరల స్థిరీకరణ నిధిలో భాగంగా ఎంఎస్‌పీ చెల్లింపుల కోసం ప్రభుత్వంపై పడే భారం రూ.50 వేల కోట్లకు మించదని నిపుణులు స్పష్టం చేశారు. ఎంఎస్‌పీ వర్తించే 23 పంటల మొత్తం ఉత్పత్తి విలువ 2019-20లో రూ.10.78 లక్షల కోట్లు. పైగా ఈ ఉత్పత్తులన్నింటినీ మార్కెట్ చేయరు. వీటిలో కొంత భాగాన్ని రైతులు సొంత అవసరాల కోసం భద్రపరచుకుంటారు. తదుపరి పంట కోసం విత్తనాలుగా వినియోగి స్తారు. పశువుల దాణాకు కూడా ఉపయోగి స్తారు. ఇదంతా పోను మార్కెట్‌కు చేరే పంట విలువ రూ.8 లక్షల కోట్లు ఉంటుంది. ప్రభుత్వం ఇప్పటికే ధాన్యం, గోధుమలు, పత్తి, పప్పులు, చమురు గింజలను ఎంఎస్‌పీకి కొనుగోలు చేస్తోంది. చెర కును చక్కెర మిల్లులే కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వంపై పడే అదనపు భారమేమీ పెద్దగా ఉండదు.

మేడారం బస్‌స్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

● మహా జాతరకు ఆరు వేల ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ● మహిళా భక్తులకు ఉచిత ప్రయాణం

నవతెలంగాణ-ములుగు
మేడారం జాతర కోసం ప్రత్యేకంగా అరవై ఎకరాల స్థల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన బస్‌స్టాండు ప్రాంగణాన్ని మంత్రి అనసూయ సీతక్క.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆర్టీసీ ప్రత్యేకంగా ఆరువేల బస్సులు నడపడానికి సిద్ధంగా ఉంచిందన్నారు. జాతరకు వచ్చే ప్రయాణికుల రద్దీతో పాటు మహిళా సందర్శకుల కోసం ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత జాతరతో పోలిస్తే ఈ సారి ఎక్కువ మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అరవై ఎకరాల విస్తీర్ణంలో సువిశాల బస్‌స్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. ఈ 18 నుంచి 25 వరకు సందర్శకుల కోసం ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వరంగల్ ఆర్ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

'కులగణన ఆవశ్యకత'



పాకాల శంకర్‌గౌడ్
9848377734

భారతీయ సమాజంలో కులం అంతర్భాగం. కులం అనేది సమాజంలోని వ్యక్తులను వివిధ సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. కులవ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం. వ్యక్తిగత జీవనశైలి ద్వారా సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వచించబడుతుంది. భారత ప్రభుత్వం పార్లమెంటులో తెలిపిన వివరాల ప్రకారం దేశంలో 3వేల కులాలు, 25వేల ఉప కులాలున్నాయి.నిజానికి దేశంలో పనిచేస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు. నాటి వేదకాల సమాజంలో బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ,శూద్రులుగా నాలుగు వర్ణాలుగా విభ జించారు. ఆ వర్ణాల నుండే కులాలు ఏర్పడ్డాయని వాదన. క్రీ.పూ 1500లో ఆర్యులు భారతదేశానికి వచ్చారు సామాజిక చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో కులవ్యవస్థ ఆర్యుల రాకతో ప్రారంభమైంది.

భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి.సామాజిక-ఆర్థిక కులగణన-SECC మొట్టమొదట 1931లో నిర్వహించారు. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమాచారాన్ని సేకరించడం, లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది.1941 లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించి సమాచారం సేకరించింది కానీ రెండో ప్రపంచయుద్ధం వల్ల ఆ సమాచారాన్ని బయట పెట్టలేకపోయింది. 1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కులగణన సేకరణను నిలిపివేయాలనీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.1951 నుండి 2011 వరకు స్వతంత్ర భారతదేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారం సేకరించి ప్రచురించారు. దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్ కూడా 1931 కులగణన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసు చేసింది.

నేషనల్ శాంపిల్ సర్వే 2011 -12 లెక్కల ప్రకారం అగ్రకులాలతో పోల్చినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు చాలా వెనుకబడి ఉన్నారని తెలుస్తోంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016-17 ప్రకారం దేశంలో 28 శాతం ప్రజలు మల్టీ డైమెన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50శాతం, ఎస్సీలు 33 శాతం, ఓబీసీలు 27శాతం పేదరికంలో ఉన్నారు. 2017 -18 ప్రకారం విద్యారంగంలో ఎస్టీలు 3 శాతం, ఎస్సీలు 4శాతం, ఓబీసీలు ఆరు శాతం జనరల్ క్యాటగిరి 12 శాతం గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌లో జనరల్ కేటగిరీలో మూడు శాతం ఓబీసీలో ఒకశాతం మాత్రమే ఉన్నారు. ఉపాధి రంగం జనరల్ కేటగిరిలో 30శాతం, ఓబీసీలో 20శాతం, ఎస్టీలు 12 శాతం మాత్రమే స్థిర మైన ఉద్యోగాలు పొందుతున్నారు.రోజువారి కూలీలు ఎస్టీలు 29 శాతం, ఎస్సీలు 38శాతం, ఓబీసీలు 20 శాతం జనరల్ కేట గిరీలో 11శాతం మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7శాతం మంది జనరల్ కేటగిరి చెందినవారే ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64శాతం పైగా జనరల్ కేటగిరీ వారు ఉన్నారు.ఈ గణాంకాలన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలు అధికారికంగా వెల్లడించినవే వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తే అన్ని రంగాల్లో జనరల్ కేటగిరి వారితో పోల్చితే ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారని అర్థమవుతుంది.

భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్న, సమాజంలో గల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్న, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా వనరుల సమాన పంపిణీ, పథకాల రూపకల్పనకు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల వివరాలు సేకరించింది. దీనికి చట్టబద్ధత లేకపో వడంతో న్యాయస్థానంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై చట్టం చేసి సర్వే ప్రారంభించాలి. కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించింది అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడం హర్షనీయం. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాలకు పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం కొత్త ప్రభుత్వంపై ఉన్నదన్న సంగతి మరవకూడదు.

కులాల సమగ్ర సమాచారం అవసరం. 25 నవంబర్ 1949లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చివరి ఉపన్యాసంలో 'ప్రతి మనిషికి ఒక ఓటు ప్రతి ఓటుకు సమాన విలువ ఇవ్వడం ద్వారా రాజకీయ రంగంలో సమానత్వాన్ని సాధించాం.సాంఘిక ఆర్థిక రంగాల్లో సమానత్వం సాధించాలి, భవిష్యత్తు పాలకులు అందుకు కృషి చేయాలి' అని అన్నారు. సాంఘిక ఆర్థిక సమానత్వ కోసం కులగణన అవశ్యకం. భారత రాజ్యాంగం కూడా కుల గణనను నిర్వహించడాన్ని సమర్థిస్తోంది. ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలని ఆదేశించింది.

2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణనలో కులగణన తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బీజేపీ కులగణనను వ్యతిరేకిస్తోంది.2021లో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా గణాల్లో ఎస్సీ,ఎస్టీల గణన మాత్రమే చేస్తామని చేయమని స్పష్టం చేసింది. ఓబీసీల కులగణన చేయబోమని తేల్చిచెప్పింది. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తాము గెలిస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని, బీసీల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రకటించింది. 2011లో యూపీఏ హయంలో కుల గణన కోసం ప్రణాళికలు తయారు చేసే నిధులు కూడా కేటా యించింది. వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఐ(ఎం) లు కులగణన మద్దతుగా తీర్మానాలు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు జగన్ మోహన్‌రెడ్డి, రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించారు.

బీహార్ రాష్ట్రం జనవరి 2023లో మొట్ట మొదట కుల గణన చేసి ఫలితాలను ప్రకటించింది. రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వంతుల (63శాతం) మంది "వెనుకబడిన" వర్గాలకు చెందిన వారున్నారని సర్వేలో తేలింది. కులగణన వల్ల సమాజంలో కులవ్యవస్థ బలోపేతమవుతుందని, కులాల వారిగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తి గత హక్కులు హరించడమేనని, కులాలను నిర్వచించడం కష్టమని, ఇది సమాజంలో గందర గోళం, వివాదాలకు దారి తీసి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందనే వాదన కూడా ఉంది. కులగణనకు అనుకూలంగా, వ్యతిరేకంగా వాదనలు ఉన్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ డానికి, వనరుల సమాన పంపిణీని నిర్ధారిం చడానికి వెనుక బడిన కులాల జనాభా సమాచారం అవసరం. సమగ్ర కులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో, సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో సహాయ పడుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల వివరాలు సేకరించింది. దీనికి చట్టబద్ధత లేకపో వడంతో న్యాయ స్థానంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై చట్టం చేసి సర్వే ప్రారంభించాలి. కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించింది అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడం హర్షనీయం. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాలకు పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం కొత్త ప్రభుత్వంపై ఉన్నదన్న సంగతి మరవకూడదు.

అరకొర నిధులతో ఆశలు నెరవేరేనా!?



భాస్కర్ యలకుంటి
8919464488

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో కచ్చితంగా నెరవేర్చి తీరుతామని ఆర్భాటంగా ప్రకటించింది. ఇంకా కొన్ని రోజులే ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో వీటిని అమలు చేయడం కష్ట మేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే పట్టణ ప్రగతిని కాస్త పక్కన పెట్టి గ్రామీణ వికాసానికి కొంత ఊరట కలిగించినట్లు కనబడుతోంది. జాబ్ కేలండర్ ప్రకటన నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. పటిష్టమైన ఐటీ విధానం తెస్తామనడం వల్ల కొంతమేరకు మార్పులచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. వైద్యఆరోగ్య శాఖకు మొత్తం మీద తగ్గింపు ఉన్నప్పటికీ ఆరోగ్యశ్రీ పథకంలో కొంత పెరుగుదల ఊరట కలిగిస్తున్నది. ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం లేకుండా రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించడం కొంత చర్చనీయాంశంగా మారింది.

ఆరు గ్యారంటీలకు, గ్రామీణ వికాసానికి పెద్దపీట వేస్తూ బడ్జెట్ ప్రతిపాదన కనబడుతోంది. బడ్జెట్‌లో ఈ రెండింటి వాటా సుమారు మూడో వంతు ఉండడం గమనార్హం. ఆరు గ్యారంటీల అమలుకు కనీసం రూ.80 వేల కోట్లు అవసరం పడుతుండగా కేవలం రూ.53,196 కోట్లనే ప్రతిపాదించడం ఆలోచించాల్సిన అంశం. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2,500 చొప్పున ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రూ. 2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి ఏటా రూ.ఆరు కోట్లు, రూ.500కి గ్యాస్ సిలిండర్ అందించడానికి రూ. 2,923 కోట్ల సబ్సిడీ అవసరం పడుతుంది. కాగా ఆర్టీసీ జీరో టికెట్ కోసం నెలకు రూ.300 కోట్లు కేటాయింపు చేయడం కొంత ఊరట కలిగిస్తున్నది. కాగా రైతు భరోసా పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఎకరానికి ఏటా రూ.15వేల చొప్పున, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చుటకు కనీసం రూ.29 వేల కోట్లు కేటాయించవలసిన అవసరమైతే ఉన్నది.

ఇందిరమ్మ ఇండ్లను భారీ ఎత్తున చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకు కావలసిన నిధుల విషయంలో మాత్రం స్పష్టతనివ్వలేదు. ఏటా నియోజకవర్గానికి 3,500 ఇల్లు చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేటాయింపు మాత్రం కేవలం రూ. 7,740 కోట్లు ప్రతిపాదించింది. కానీ వాస్తవానికి రూ.15 వేల కోట్లు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి అవుతుందని ఒక అంచనా. విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు గాను యువ వికాసానికి రూ.10వేల కోట్లు అవసరం అవుతాయి. అలా చూస్తే గృహజ్యోతికి రూ.4,164కోట్లు, చేయూతకు రూ.21వేల కోట్లు అవసరం పడనున్నాయి. వీటన్నింటికీ సరిపడా నిధులను కేటా యించకపోవడం వల్ల పూర్తిస్థాయి అమలు ప్రశ్నార్థకమేనని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ వికాసానికి రూ.40,080 కోట్లు కేటాయించడం శుభ పరిణామం. గతంతో పోలిస్తే విద్యకు 1.05 శాతం అదనంగా కేటాయింపులు కొంత ఊరట కలిగిస్తున్నది. కానీ వైద్య ఆరోగ్యశాఖలో రూ.661కోట్లు తగ్గుదల కొంత నిరాశ కలిగిస్తున్నది. ఆరోగ్యశ్రీకి అయ్యే వ్యయాన్ని పెంచడం కొంత ఆశాజనక పరిణామం. పట్టణాల అభివృద్ధికి బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులే జరిగాయి. 129 మున్సిపాల్టీలు, 12 కార్పొరేషన్లలో అభివృద్ధి పనులు, జీత భత్యాలు, నిర్వహణ వ్యయాల కింద రూ.11,692 కోట్లు మాత్రమే కేటాయించడం నిరాశే. తాజా బడ్జెట్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తే సంక్షేమం వైపు కొంత మొగ్గు చూపినట్లు కనపడుతోంది. సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.45,149 కోట్లు కేటా యించడం దీనికి నిదర్శ నం. కాకపోతే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు కేటాయింపులు ప్రత్యేకంగా లేకపోవడం చూస్తే వాటికయ్యే వ్యయాన్ని సంక్షేమ శాఖల నిధుల నుంచే తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

బడ్జెట్‌ను సమగ్రంగా పరిశీలిస్తే పన్ను ఆదాయం గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా కనబడుతుంది. రెవెన్యూ రాబడులు రూ. 2 లక్షల పైచిలుకు, మూలధన రాబడులు రూ.68,585 కోట్లుగా పేర్కొనడం, ఆశల పల్లకిలో ఊరేగడమే. స్థూలంగా రెవెన్యూ రాబడులను రాబట్టడానికి పన్ను వడ్డింపు భారీగా ఉండడం ఖాయమని అంచనాకు రావచ్చు. గతేడాదితో పోలిస్తే మూలధన వ్యయం తగ్గడం కొంత వాస్తవ రూపాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు. రాష్ట్ర వృద్ధిరేటు 14.7శాతంనుంచి 11.3 శాతానికి క్షీణించింది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా తగ్గింది. గతంతో పోలిస్తే ద్రవ్యలోటు అంచనాకు మించి పెంచబడింది. జీఎస్డీపీలో 3.5శాతం చూపెట్టడంతో ఈ మేరకు ద్రవ్యలోటు కనబడుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనే పన్నుల్లో వాటాను పెంచడం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను తగ్గించినట్టు సమాచారం. గత బడ్జెట్లో ప్రతిపాదించిన రుణాల కంటే ఏకంగా 50శాతం ఎక్కువగా ఈసారి అప్పుల పద్దు చూపడం, రుణ సమీకరణ మొత్తం బడ్జెట్లో 25శాతం కావడం గమనార్హం.



బడ్జెట్‌ను సమగ్రంగా పరిశీలిస్తే పన్ను ఆదాయం గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా కనబడుతుంది. రెవెన్యూ రాబడులు రూ. 2 లక్షల పైచిలుకు, మూలధన రాబడులు రూ.68,585 కోట్లుగా పేర్కొనడం, ఆశల పల్లకిలో ఊరేగడమే. స్థూలంగా రెవెన్యూ రాబడులను రాబట్టడానికి పన్ను వడ్డింపు భారీగా ఉండడం ఖాయమని అంచనాకు రావచ్చు. గతేడాదితో పోలిస్తే మూలధన వ్యయం తగ్గడం కొంత వాస్తవ రూపాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు. రాష్ట్ర వృద్ధిరేటు 14.7శాతంనుంచి 11.3శాతానికి క్షీణించింది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా తగ్గింది. గతంతో పోలిస్తే ద్రవ్యలోటు అంచనాకు మించి పెంచబడింది. జీఎస్డీపిలో 3.5శాతం చూపెట్టడంతో ఈ మేరకు ద్రవ్యలోటు కనబడు తుందని ఆర్థిక నిపుణుల అంచనా.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కొండంత ఆశలు రేకెత్తించి గోరంత అమలు కూడా లేని విధంగా మారిపోయిందని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తుండగా, ఇది వాస్తవానికి దగ్గరి బడ్జెట్ అని, సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని కాంగ్రెస్ చెబుతోంది. వాదోపవాదనలు ఎలా ఉన్నా కేటాయించిన బడ్జెట్ పేదల బతుకులు మార్చేలా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రేమికుల స్వేచ్ఛకు రక్షణేది..!?

ప్రేమంటే..నిస్వార్థంగా
హృదయాన్నైనా,
కానుకనైనా ఇవ్వడమే..
అనిర్వచనీయమైన,అనంతమైన
గొప్ప భావనైన ప్రేమను
ఆకర్షణల, వాంఛల స్థాయికి దిగజార్చారు..
ప్రేమకు ఉత్సవం చేస్తూనే..
నేను ప్రేమిస్తున్నా.. నన్ను ప్రేమించు!
కాదంటే?ప్రేమను హతమార్చే ఉన్మాదం..!
ప్రేమలన్నీ ఇలానే ఉన్నా(ఉంటా)యని కాదు?
ఆస్తిపాస్తులు,కులమతాలు
వయస్సు,ప్రాంతాలకు అతీతంగా
ఎన్నో ప్రేమ జంటలు
అన్యోన్యంగా సహజీవనం చేస్తున్నారు
స్వల్ప విఫల ప్రేమల సాకుతో
అసలు ప్రేమలను,స్వచ్ఛమైన ప్రేమికుల స్వేచ్ఛను
ధర్మం, ఆధిపత్యం పేరుతో
ఎప్పుడైనా ఎక్కడైనా అడ్డుకోరాదు!?..
నేటి యువతీ, యువత విశ్వజనీన



ప్రేమను పంచుకోండి..
ప్రేమ అమరం.. ప్రేమికులు అజరామరం..

- మేదాజీ (మేకిరి దామోదర్)

లక్ష్యం సరే... గెలవటం ఎలా ?

మనలో చాలామందికి చాలా కావాలని ఉంటుంది. ఉన్నత స్థానాలకి ఎదగాలని ఉంటుంది. కాని వాటిని చేరుకోడానికి ఒక లక్ష్యమంటూ ఉండదు. కొంత మందికి కోరిక, లక్ష్యం రెండూ ఉంటాయి, కానీ వాటిని సాధించటానికి కావాల్సిన ప్రణాళిక ఉండదు. మరి కొంతమందికి కోరిక, లక్ష్యం, ప్రణాళిక మూడూ ఉంటాయి, కాని వాటిని చేరుకోడానికి కావాల్సిన కృషి ఉండదు. తను సాధించాలన్న కోరిక, లక్ష్యం, ప్రణాళిక, ఆచరణ ఉంటేనే ఎవరయినా వారు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు. సమాజంలో రోజు రోజుకి పోటీ పరీక్షల రాసే వారి సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో చేరాలంటే ఈ పోటి పరీక్షలలో విజయం అనివార్యం కావటంతో, నేడు అందరూ ఈ పరీక్షలకి సమాయత్తమవుతున్నారు. నడుస్తున్నది పోటీ పరీక్షల కాలం. ఈ పోటీ పరిక్షలలో విజేతగా నిలవాలంటే ముందుగా ఓ ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలి. ఆ ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవటంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలన్న దానిపై ముందుగా దృష్టి సారించాలి. అత్యుత్తమ ప్రణాళిక మీ చేతిలో ఉంటే, సగం లక్ష్యాన్ని మీరు సాధించినట్టే. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎన్నకున్న లక్ష్యాన్ని సాధించటానికి కావాల్సిన అంశాల్ని ఒకసారి తెలుసుకుందాం.



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

పోటి పరిక్షలంటే యుద్ధం కాదు, అవి జీవితాన్ని గెలవటానికి ఒక కొలమానమూ కాదు. ఇవి కేవలం ఒక ఉద్యోగానికి అరత పరీక్ష మాత్రమే అన్న సంగతి గుర్తుంచుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగం అందరికి ఒక కల కాబట్టి, ఆ కలని సాధించుకోడానికి పోటీ పరిక్షలు ఒక మార్గంగా భావించాలి. భయం, ఒత్తిడి రెండూ, విజయానికి శత్రువులు. ఇవి దరి చేరితే మనల్ని విజయం వరించటం కాస్త ఆలస్యం అవుతుంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వాళ్లకె కాదు, కొత్తగా ఏదయినా సాధించాలనే వాళ్ళకి కూడా భయం, ఒత్తిడి సహజం. పరీక్షలు దగ్గర పడే కొద్దీ ఈ భయం, ఒత్తిడి మరింత పెరుగుతాయి. చాలా మంది విద్యార్థులు పరిక్షలు సమీపిస్తున్న కాలంలో తీవ్రమయిన ఒత్తిడికి గురవుతారు. ఈ ఒత్తిడే వారి విజయావకాశాల్ని దెబ్బతీస్తునాయి. బాగా చదివిన వారు కూడా విజేతలుగా నిలవలేక పోవటానికి ఇదే కారణం. అందుకే పోటీ పరిక్షలలో విజయం సాధించాలి అనుకునే వారు, ముందుగా భయం నుండి, ఒత్తిడి నుండి బయట పడాలి. మొదటినుండి ప్రణాళికాబద్ధంగా చదివితే ఈ ఒత్తిడి నుండి దూరం కావొచ్చు. నిజానికి ఇది చెప్పినంత సులువు కాదు. కాని ఖచ్చితమయిన ప్రణాళిక, చిత్తశుద్ధి ఉంటె ఈ రెండు భూతాల్ని తరిమి కొట్టవచ్చు. వెయ్యి అడుగుల పయనమయిన ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది అన్న సామెత ప్రకారం పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రిపరేషన్ ప్రారంబించటమే లక్ష్య సాధనలో మొదటి అడుగు. ఆ ఒక్క అడుగుతోనే ఎవరికయినా వారి విజయ ప్రస్థానం ప్రారంభమవుతుంది.

ప్రణాళికతోనే విజయం సాధ్యం...

ఏ లక్ష్యాన్ని సాధించాలన్నా, దానికి ఖచ్చితమయిన ప్రణాళిక అవసరం. నిర్దేశించుకున్న ప్రణాళికతో కోరుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కటోర క్రమశిక్షణ కూడా అవసరం. పోటి పరిక్షలో విజేతలుగా నిలవాలనుకునే వారికి ప్రణాళికాబద్ధమయిన కృషి అత్యంత అవసరం. ప్రణాళిక రూపొందించుకోడానికి ముందుగా పరిక్షా ప్రకటన వెలువడిన నాటినుండి పరీక్ష నిర్వహించే తేది మధ్య ఉండే కాలాన్ని అంచనా వేసుకోవాలి. ఈ కాలానికి అనుగుణంగా పరీక్ష సబ్జెక్ట్స్ ప్రిపేర్ అవ్వటానికి ఒక ఖచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. దీనికోసం గతంలో వొచ్చిన ప్రశ్నాపత్రాల్ని పరిశీలించి ఏ ఏ సబ్జెక్ట్స్ లో ఎక్కువ మార్కులు వస్తున్నాయో, ఆ సబ్జెక్ట్స్ లిస్టు ఒకటి ప్రత్యేకంగా తయారు చేసుకోని, ఆ సబ్జెక్ట్స్ కి ఎక్కువ సమయం కేటాయించుకోవాలి. తక్కువ మార్కులు వొచ్చే సబ్జెక్ట్స్ ని ఆఖరి రోజుల్లో చదువుకోవటం ఎక్కువ ఫలితాల్ని ఇస్తుంది. ఇలా పక్క టైం టేబుల్ రూపొందించుకోవటం వల్ల సమయం ఆదా అవ్వటంతో పాటు, పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో సహజంగా ఎదురయ్యే ఒత్తిడి నుండి బయటపడే అవకాశం ఉంటుంది. మంచి ప్రణాళికలు (టైం టేబుల్) రూపొందిచుకోవటంతో సరిపోదు, పూర్తి చిత్తశుద్ధి, ఆయా సబ్జెక్ట్స్ ల పఠనం పూర్తి చేసే వరకు విశ్రమించని నైజం, మొక్కవోని దీక్ష కావాలి. అప్పుడే కోరుకున్న లక్ష్యాల్ని అందుకోగలుగుతాము.

ఇలా చదవండి...

పరీక్షలలో ఏ ఏ సబ్జెక్ట్స్ నుండి ప్రశ్నలు వస్తాయో, పరీక్షలలో ఏం జరుగుతుందోననే ఆలోచనలతోనే సహజంగా భయాందోళన మొదలవుతుంది. ఇది మన పఠనాసక్తిని దెబ్బ కావల్సింత మేరా దెబ్బ తీస్తుంది. దీనితో ఒక్కొక్కసారి మొదటికే మోసం రావొచ్చు. కాబట్టి, అలా మనలో ఆందోళన కలిగించే అంశాల మీద నుంచి దృష్టి సారించకుండా, ప్రస్తుతం ఎలా చదవాలన్న దానిపై శ్రద్ధ పెడితే మంచిది. ముందుగా మీకు ఆసక్తిని కలిగించే అంశాలతో మీ ప్రిపరేషన్ ప్రారంభిచండి. అది మీకు కావాల్సిన స్థైర్యాన్ని, ధైర్యాన్ని అందిస్తుంది. ప్రిపరేషన్ వేగం పుంజుకున్న ప్పుడు మీకు కఠినంగా అనిపించినా సబ్జెక్ట్స్ పై దృష్టి సారించండి. ఇది మీ ప్రిపరేషన్ను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఆయా సబ్జెక్ట్‌ల మీద సలహాలు, సూచనలు తీసుకుంటూ, అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. క్రమంగా మీరు ఆ సబ్జెక్ట్స్ ని కూడా సమర్థవంతంగా అర్థం చేసుకోగలుగుతారు. ఇది మీలో కావలసినంత ఆత్మవిశ్వాసానికి కారణమవుతుంది .

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే గ్రూప్స్ ఉద్యోగాలలో విజయం సాధించాలంటే, పోటీని తట్టుకొని ఉద్యోగం సంపాదించాలంటే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాల్సిందే. పోటీపరిక్షలకి హాజరయ్యే వారంతా కొన్ని సబ్జెక్ట్స్ కామన్‌గా చదవాల్సి ఉంటుంది. జనరల్ నాలెడ్జ్‌తో పాటు ప్రాంతీయ భౌగోళిక, సామాజిక, సంస్కృతి, వారసత్వం, ఆర్థికం, కళలు, సాహిత్యం, పాలన విధానా లపై స్పష్టమయిన అవగాహన ఏర్పర్చుకోవాలి. దీంతోపాటు భారత రాజ్యాంగం, భారత భౌగోళిక అంశాలు, భారత ఆర్థిక వ్యవస్థ, భారత జాతీయోద్యమం అంశాలపై కూడా పట్టు సాధించాలి. దైనందిన జీవితంలో సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ సమస్యలు, విపత్తు నిర్వహణ, అంతర్జాతీయ సంబంధాలు, సమకాలీన సంఘటన లపై కూడా విస్తృతంగా చదవాలి, ఈ అంశాలు ఒక్కోకసారి మన విజయాన్ని ప్రభావితం చేస్తాయి కాబట్టి వీటిపైనా కూడా పూర్తి పట్టు కలిగి ఉండాలి. విజయం సాధించాలంటే రోజుకు కనీసం 8 గంటలు చదవాల్సిన అవసరం ఉంది. కరెంట్ ఎఫైర్స్‌కి సంబంధించి గత సంవత్సర కాలంలో జరిగిన సంఘటనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

సొంత నోట్సు.. కొంత మేలు ...

పోటీ పరిక్షలలో ప్రశ్నలు ప్రధానంగా అభ్యర్థికి ఆయా సబ్జెక్ట్స్ పై ఉండే అవగాహనా సామర్థ్యాన్ని నిర్ధారించేలానే ఉంటాయి. అందుకే ఏ పోటీ పరీక్షలోనైనా ప్రశ్నని అర్థం చేసుకోవటం ముఖ్యం, దానికి అనుగుణంగా సరైన సమాధానాన్ని అతి తక్కువ సమయంలో గుర్తించగలిగే సామర్థ్యం కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం. దీని కోసం నాణ్యమయిన ప్రామాణిక పుస్తకాలని ఎంచుకోవటం, వాటిని సమగ్రంగా చదవటం అవసరం. ముఖ్యంగా గ్రూప్ పరిక్షలలో వివిధ రకాలయిన సబ్జెక్ట్స్ సిలబస్ లో ఉంటాయి. ఈ సబ్జెక్ట్స్ కి సంభందించిన మౌళిక అంశాలు అర్థం కావాలంటే ఎన్సీయార్టీ, ఎస్సీయార్టీ ప్రచురించిన పుస్తకాలని చదవాల్సి ఉంటుంది. ప్రత్యేకంగా ఈ సంస్థలు వివిధ సబ్జెక్ట్స్ పై రూపొందించిన 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న పుస్తకాలు చదివితే ఆయా సబ్జెక్ట్స్ కి సంబంధించిన ప్రామాణిక అంశాల మీద పట్టు సాధించే అవకాశం ఉంటుంది. దీనితోపాటు తెలుగు అకాడమీ ప్రచురించిన పుస్తకాలు చదవటం వల్ల కూడా అభ్యర్థుల అవగాహన మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఈ పుస్తకాల్ని నేరుగా చదవటంతో పాటు, వాటి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సొంతంగా నోట్స్‌ని తయారు చేసుకుంటే అది మరింత ఉపయుక్తంగా ఉంటుంది. ఇక్కడ గమనించాల్సిన మరొక ప్రధాన అంశం ఏమిటంటే, సమయం తక్కువగా ఉంటె గుర్తుంచు కోవాల్సిన అంశాల ఆధారంగా సంక్షిప్తంగా నోట్స్‌ని తయారు చేసుకోవాలి. మార్కెట్‌లో దొరికే నాసిరకం స్టడీ మెటీరియల్‌తో జాగ్రత్తగా ఉండండి, వివిధ రకాలయిన స్టడీ మెటీరియల్‌ని చదవటం వల్ల అనవసరమయిన గందరగోళానికి గురయ్యే అవ కాశం ఉంది. దీనిని అధిగమించాలంటే ప్రామాణికమయిన



పుస్తకాలనే ఎంపిక చేసుకుని చదవాల్సి ఉంటుంది. వీలయినంత వరకు సోషల్ మీడియా ద్వారా వ్యాపించే ప్రతికూల నెగెటివ్ ప్రచారాలకు దూరంగా ఉండాలి. ప్రశాంతమైన మనసుతో, ఎలాంటి ఆందోళనకూ గురి అవ్వ కుండా పరీక్షకు సన్నద్ధమైతేనె అనుకున్న లక్ష్యాన్ని సాధించటం సాధ్యమవుతుంది.

పునశ్చరణతో ఫలితమేక్కువ..

చదువుతో పాటు, చదివినదాన్ని ఎప్పటికప్పుడు పునశ్చరణ చేసుకోవటం కూడా చాలా అవసరం. పదే పదే ఒకే దారిలో నడిస్తే, అది ఒక సునాయాస ప్రయాణానికి దోహదపడే దారిగా అవతరిస్తుందన్నది వాస్తవం. దీన్ని పునశ్చరణకు సరిగ్గా అన్వయించుకోవచ్చు, చదివిన అంశాలని అదే పనిగా పునశ్చరణ చేసుకోవటం వల్ల మెరుగయిన విజయావకాశాలు పొందే అవకాశం ఉంది. మానవ మస్తిష్కం ఏది చదివినా, దానిలో 70 నుండి 80 శాతం 24 గంటలలోపు మరిచిపోతుందని హెర్మన్ ఎబింగస్ అనే జర్మన్ సైకాలజిస్ట్ తన పరిశోధన ద్వారా తేల్చి చెప్పాడు. 1885 హెర్మన్ ప్రతిపాదించిన ఈ దృగ్విషయాన్నే 'స్పేసింగ్ ఎఫెక్ట్' అంటారు. అయితే పునశ్చరణ ద్వారా దీనిని అధిగమించవచ్చు. చదివిన వాటిన పదే పదే వల్లే వేసుకోవటం ద్వారా మరిచిపోయే ప్రమాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొవచ్చు. ఆరోజు మనం విన్న, చదివిన లేదా చూసిన విషయాలకు సంబంధించిన జ్ఞాపకాలన్నిటినీ మెదడు రాత్రి నిద్రపోయే సమయంలో క్రమబద్ధీకరించుకుంటుంది. ఆ సమయంలో అంతగా ఉపయోగం లేదని అనుకునే విషయాలను అది వదిలించుకుంటుంది. అందుకే నిద్ర పోయేలోగా ఆ రోజు చదివిన విషయా లను ఒకసారి మననం చేసుకుని పడు కోమని మన పెద్దలు చెప్పేవారు. వ్యక్తి త్వ వికాస నిపుణులు కూడా దీనినే నిర్ధారిస్తారు. రాత్రయ్యే సరికి మెదడు ఎలాగూ అలసిపోయి ఉంటుంది. కొత్త విషయాలు నేర్చు కునేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండదు. దీన్నే 'డెసిషన్ ఫెటిగ్' అంటారు. ఈ దశలో యాంత్రికంగా సాగే పునశ్చరణ వల్ల ఉపయోగం ఉంటుంది. ఇక రెండో పునశ్చరణ మర్నాడు, ఆ తర్వాత మూడు రోజుల తర్వాత, ఆపై వారానికి, ఇలా శాశ్వతంగా గుర్తుండిపోయే వరకు పునశ్చరణ సాగాల్సిందే. ప్రపంచంలో ఎంతటి మేధావి అయినా, ఎంతటి ప్రతిభావంతుడయినా పునశ్చరణ (రివిజన్) విషయంలో బద్ధకిస్తే విజయం కూడా మనల్ని మరిచిపోతుందని గుర్తు పెట్టుకోవాలి.

ఆరోగ్యం జాగ్రత్త ...

పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి శిక్షణతో పాటు, ఆరోగ్య పరిరక్షణ అనేది కూడా కీలకం. ఆరోగ్యవంతులు మాత్రమే తమ శక్తిసామర్ధ్యాలని తగిన రీతిలో వినియోగిస్తారు. అందుకే చదువుతోపాటు ఆరోగ్యంపైన కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే మెదడును, ఆలోచనల్ని ఆరోగ్యకరంగా ఉంచడంలో సహాయపడుతుంది. మితమైన ఆహారం తీసుకోవటంతో పాటు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. దీనితో పాటు రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా అవసరం. జిమ్‌లు, ఫిట్‌నెస్ సెంటర్‌లకు వెళ్ళాల్సిన అవసరం లేదు. ప్రతిరోజు అరగంటలో సగ భాగం నడకకి కేటాయించాలి. నడక శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యాన్ని వృద్ధి చేయటంలో ఎంతో విలువయిన పాత్రని పోషిస్తుంది. మిగిలిన సగభాగం యోగా, ఆసనాలు వేయటం ద్వారా మరింత మెరుగయిన ఫలితాలని పొందవొచ్చు. ఇది పరిక్షల సమయంలో మిమల్ని ఒత్తిడి నుండి దూరం చేస్తుంది.

నిద్ర కూడా మానవుని ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభా వాన్ని చూపిస్తుంది. చాల మంది ఎక్కువ సమయం చదువుతూ, నిద్రకి తక్కువ సమయం కేటాయిస్తారు. దీని వల్ల లాభాల కన్న, అనర్థాలే ఎక్కువ. మంచి నిద్ర మెదడు, శరీరానికి కావలసినంత మేలు చేస్తుంది. అందువల్ల పరీక్షలకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు రోజుకి కనీసం 6 నుండి 8 గంటలు నిద్ర పోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర తక్కువైతే, కొన్నిసార్లు ఏం చదివినా గుర్తుండదు. అలాగే నిద్ర ఎక్కువైనా పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఎడతేరిపి లేకుండా చదవటం కూడా అంత ప్రయోజనకారి కాదు. గ్యాప్ లేకుండా చదివితే, చదివింది మెదడుకు ఎక్కదు అని పరిశోధకులు చెబుతారు. మానవులు శ్రద్ధగా ఒక గంట మాత్రమే చదవగలరు. మిగిలిన సమయమంతా చదివినట్టు అనిపించినా, అది గుర్తుండే అవకాశాలు తక్కువ. అందువల్ల రెండు గంటలకొకసారి విరామం తీసుకుంటూ చదవాలి. అప్పుడే చదువుతున్న అంశాలపై మనసు లగ్నం చేయడానికి అవకాశం కలుగుతుంది.

ఇతరులతో పోల్చుకోవద్దు...

ఈ భూమ్మీద పుట్టిన ఏ జీవికి ఇంకొక జీవితో పోలిక ఉండదు. ఒకే జాతి జీవుల మధ్య కూడా ఏదో ఒక అంతరం ఉంటుంది. మనుషుల్లో కూడా అంతే, ఏ ఒక్కరిలోను ఐక్యూ లెవెల్స్, గ్రహణ శక్తీ, ఆలోచన సరళి, అవగాహనా సామర్థ్యం ఒకేలా ఉండవు. కొంత మంది ఒక అంశాన్ని ఒకసారి చదివితే అర్థం చేసుకోగలుగుతారు, మరి కొంతమంది ఒకటికి రెండు సార్లు చదివితేనే అర్థం చేసుకోగలుగుతారు. దీనిని అనేక భాహ్య, అంతర్గత కారణాలు ప్రభావితం చేస్తాయి. అందుకే ఏ ఒక్కరు ఇతరులతో పోల్చుకుని తమ శక్తీ, సామర్థ్యాల్ని అంచనా వేసుకోకూడదు. మిమ్మల్ని మీరు తెలుసుకోవటం వల్ల మాత్రమే మీరు ఎక్కువ లబ్ది పొందుతారు. చదవటం ప్రారంబించిన తర్వాత, ప్రతిరోజు మిమ్మ ల్ని మీతో పోల్చుకోవటం ప్రారంభించండి. మొద ట్లో ఉన్న మీకు, కొంత శిక్షణ అనంతరం మీకు ఉన్న పోలికని అంచనా వేసుకోవటం వల్ల, మీరు ఏ మేరకు పురోగతి సాధించారో అర్థమవుతుంది. ఎప్పటికప్పుడు మీరు సాధించిన పురోగతిని అంచనా వేసుకోవటం, మీకు తిరుగులేని ఉత్సాహాన్ని అందిస్తుంది. ప్రిపరేషన్ని మరింత వేగవం తంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ పోలిక ఒక చోదకశక్తిగా పనిచేస్తుంది. ఆ చోదక శక్తే మిమ్మల్ని విజేతలుగా నిలబెట్టే సంజీవనిలా పనిచేస్తుంది.

ఆఖరిగా ఒక మాట...

నడుస్తున్న పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం ప్రతి ఒక్కరికి సవాలుగానే మారింది. అందునా ఉపాధి అవకాశాలు మృగ్యమైపోతున్న కాలంలో ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నించడమంటే కత్తి మీద సామే అని చెప్పాలి. నిరంతర శ్రమ, ఎంచుకున్న లక్ష్యంపై అకుంటిత దీక్ష, ప్రణాళికా బద్ధమయిన అభ్యాసనం ఉంటె పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవటం అసాధ్యమేమీ కాదు. దానికి ముందుగా, మిమల్ని మీరు అంచనా వేసుకోవాలి. మీ బలాలు, బలహీనతలపై స్పష్ట మయిన అవగాహన కలిగి ఉండాలి. మీ బలహీనతలను పక్కన పెట్టి, మీ బలాలను మరింత బలోపేతం చేసుకోడానికి కృషి చెయ్యాలి. ఎన్ని అవరోధాలు ఎదురైనా చేరుకోవాల్సిన లక్ష్యాన్ని విడిచి పెట్టకూడదు. అప్పుడే మీరు కోరుకున్న విజయ తీరాల్లో విహరిస్తారు.

'తల బద్దలైనా సరే అల ఢీకొడుతుంది/ అడ్డు నిలిచిన పర్వతమూలాన్ని, ఈకలూడిపోయినా సరే/ విహాయసానికి ఎదురీదుతుంది పిడికెడు పక్షి, కడుపు చిట్లిపోతున్నా/ పచ్చని మొలకను ప్రసవిస్తుంది విత్తు. ఆశలు విరిగినప్పుడల్లా వ్యక్తిత్వం విరిగిపోరాదు' అంటారు జ్ఞానపీట్ అవార్డు గ్రహీత, విఖ్యాత రచయిత డా. సి. నారాయణరెడ్డి తన "మట్టి మనిషీ ఆకాశం" అనే పుస్తకంలో. తన తల పగిలిపోద్దని తెలిసి కూడా, తన దారికి అడ్డుగా నిలిచినా పర్వతాన్ని అల తన తలతో అదే పనిగా ఢీ కొడుతూనే ఉంటుంది. ఏదో ఒక రోజు ఆ పర్వతాన్ని తను గెలుస్తానన్న నమ్మకమే, ఆ అల సాగించే అలుపెరుగక పోరాటంలో దాగి ఉన్నఅంతరార్థం. అలాగే తన తనువు రెండుగా చీలిపోతున్నా, ఒక కొత్త మొలకకి ప్రాణం పోస్తుంది విత్తనం. సరిగ్గా ఇలాగే "విత్తనం చనిపోతూ.. పంటని వాగ్దానం చేస్తుంది" అంటారు శివసాగర్. అంటే ఒక ఓటమి, మరిన్ని విజయాలకి ప్రేరణగా నిలుస్తుంది అన్నదే ఈ కవిత పంక్తుల నుండి మనం తెలుసుకోవాల్సిన సందేశం. మొత్తానికి మొత్తంగా ప్రతీకూల సమయాల్లో కూడా ఒక సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నదే ఈ కవితల్లోని అంత్యసారం. మనం కూడా ఎంచుకున్న పోరాటంలో ఎన్ని ఓటములు ఎదురయిన గెలుపు గమ్యం పైపు పయనం ఆపకూడదు. 'ఎన్నడు ఒప్పుకోద్దురా ఓటమి... ఎన్నడు ఒదులుకోవోద్దురా ఓరిమి.. నిరంతరం ప్రయత్నము న్నదా.. నిరాశాకే నిరాశ పుట్టదా..' అంటారు ప్రఖ్యాత సినీగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి. ఓటమితో కుంగిపోకూ డదు, గెలిచే వరకు ప్రయత్నాల్ని ఆపకూడదు. అవరోధాలు ఎన్ని ఎదురైనా గమ్యంపైపు పయనం ఆపని వాడే విజేతగా నిలు స్తాడు. అలాంటి వారికే కాలం సలాం చేస్తుంది. అలా కాలం సలాం చేసే విజేతలుగా మీరంతా నిలవాలని కోరుకుంటూ.. భవితను నిర్మించుకునే యుద్ధానికి సిద్ధమవుతున్న వారందరికీ ఆల్ ది బెస్ట్, శుభాకంక్షలు.